# వెలమ వైజయంతి

సంపుటి - 29 | సంచిక-5 | సెప్టెంబర్, అక్టోబర్ - 2019 | వెల రూ.5/-



ఐవా ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు



సిడ్నీలో వెలమ అసోసియేషన్ ఆఫ్ ఆస్ట్రేలియా వారి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

Celebrating

**26 YEARS OF EDUCATION EXCELLENCE**

26 YEARS OF EXCELLENCE

KIMS Group of Institutions
extends warm wishes to
all the members of
**AKHILA BHARATHA VELAMA SANGHAM**

# KIMS GROUP OF INSTITUTIONS

(SPONSORED BY SWETHA & SRIRAMA EDUCATIONAL SOCIETIES)

ESTD.1993

KARIMNAGAR

## KIMS P.G COLLEGE

## KIMS DEGREE & P.G COLLEGE

## SAHAJA INSTITUTE OF TECHNOLOGY & SCIENCES FOR WOMEN

## KIMS COLLEGE OF HOTEL MANAGEMENT

## KIMS COLLEGE OF LAW

## ROUSSEAU GROUP OF INSTITUTIONS

www.kimscolleges.com



**Dr. PERIYALA RAVINDER RAO**
CHAIRMAN
KIMS GROUP OF INSTITUTIONS



**PERIYALA SAKETH RAMA RAO**
MS (USA), MBA (UK)
VICE CHAIRMAN, KIMS GROUP OF INSTITUTIONS

సంపుటి : 29 సంచిక : 5 సెప్టెంబర్ - అక్టోబర్ 2019

Email: allindiavelamaassociation@yahoo.in / allindiavelamaassociation@gmail.com
Website : www.aiva.org.in


## సంపాదక మండలి

శ్రీ పూస్కూరు శ్రీకాంత్ రావు: ప్రధాన కార్యదర్శి 9581781234
శ్రీ బల్మూరి జగన్మోహన్ రావు : కన్వీనర్ 9989556804
శ్రీ గుడిబండ ప్రవీణ్ రావు : సభ్యులు 9393664558
శ్రీ అర్రాడి దివాకర్ రావు : సభ్యులు 9391372407
శ్రీ చెన్నమనేని కళ్యాణ్ : సభ్యులు 9290077444
శ్రీ బోయినపల్లి ఆనంద్ రావు : సభ్యులు 9440927917

## కార్యాచరణ కమిటీ

శ్రీ తానిపర్తి భానుప్రసాద్ రావు, MLC : అధ్యక్షులు
శ్రీమతి జువ్వాడి ఇందిరా రావు : ఉపాధ్యక్షులు
శ్రీ రంగినేని శ్రీనివాస్ రావు : ఉపాధ్యక్షులు
శ్రీ గోన రవీందర్ రావు : ఉపాధ్యక్షులు
శ్రీ పూస్కూరు శ్రీకాంత్ రావు : ప్రధాన కార్యదర్శి
శ్రీ తన్నీరు బాపు రావు : కోశాధికారి
శ్రీ మెట్‌పల్లి కిరణ్ కుమార్ : కార్యనిర్వాహక కార్యదర్శి
శ్రీ నీలగిరి వెంకటేశ్వర్ రావు : కార్యనిర్వాహక కార్యదర్శి
శ్రీమతి పుల్లూరు పద్మ : కార్యనిర్వాహక కార్యదర్శి
శ్రీ చల్మెడ లక్ష్మినర్సింహా రావు : మాజీ అధ్యక్షులు

## కార్యవర్గ సభ్యులు

1. శ్రీ రామడుగు సీతారామా రావు
2. శ్రీ వడ్డేపల్లి కొండల్ రావు
3. శ్రీ సురభి రవీందర్ రావు
4. శ్రీ మణికొండ కేశవ రావు
5. శ్రీ జువ్వాడి అశోక్ కుమార్
6. శ్రీ చెన్నమనేని రామ్మోహన్ రావు
7. శ్రీ సురభి చలపతి రావు
8. శ్రీమతి పానుగోటి జ్యోతి
9. శ్రీమతి కోట్ల వీణ
10. శ్రీ పీచర రామ్మోహన్ రావు
11. శ్రీ గన్నమనేని క్రిష్ణప్రవీణ్ రావు
12. శ్రీ బల్మూరి ఆనంద్ రావు
13. శ్రీ బల్మూరి జగన్‌మోహన్ రావు
14. శ్రీ చీటి అశోక్ రావు
15. శ్రీ కొత్త భూపతి రావు
16. శ్రీ అయిలేని నర్సింహా రావు
17. శ్రీమతి గోన శ్రీలత
18. శ్రీ పుల్లయ్యగారి జలపతి రావు



## ఈ పత్రికలో వ్యాపార ప్రకటనల రేట్లు :

వెనుక కవర్ : రూ. 9,450/-; 2,3 లోపలి కవర్లు : రూ. 7,350/-; లోపలి పేజి సాదా : రూ. 2,100/-; అరపేజి : రూ. 1,050/-; పావు పేజి : రూ. 525/-; కలర్‌లో పెళ్ళి ఫోటోలు: పేజికి రూ. 4,200/- జిఎస్‌టి 5%తో కలుపుకొని.. (కనీసం నాలుగు కలర్ పేజీలకు ప్రకటనలు లభిస్తే తప్ప కలర్ ప్రింటింగ్ సాధ్యం కాదు)

*D.T.P & Designing:- Upakar 8106130524*


## ముఖచిత్రం : బతుకమ్మ సంబరాలు

**సంచిక - 5 / సెప్టెంబర్ - అక్టోబర్ 2019**


అధ్యక్షులవారి అభిలాష .......... 4
కార్యదర్శిగారి ఆకాంక్ష .......... 5
వైజయంతీయం .......... 6
గణపతి పూజామహోత్సవం .......... 7
ఐవా ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు .......... 8
ఐవా ఆధ్వర్యంలో శమీపూజ .......... 10
సిడ్నీలో ఘనంగా బతుకమ్మ సంబరాలు .......... 11
ప్రాజెక్ట్ హ్యాపీ లైఫ్ .......... 15
స్వచ్ఛ్ జెవిఆర్ .......... 17
చీటి అయోధ్య రామారావు స్మృతిపథంలో .......... 19
సాహిత్యం - సౌరభం .......... 20
జీవన గమనంలో .......... 21
నాన్నకు ప్రేమతో .......... 22
ఎర్రబెల్లి విజయ్ కుమార్ ఎన్నిక .......... 23
పిల్లల ట్రాఫిక్ అవేర్‌నెస్ పార్క్ .......... 24
శ్రీ తన్నీరు శ్రీరంగారావు నియామకం .......... 30
వార్తలు - విశేషాలు .......... 33
టిటిడిలో మనవారు .......... 36
చెలికాని అన్నారావు జయంతి వేడుకలు .......... 38
ఆదర్శ వనిత .......... 43
సహకారానికి అండ శ్రీ కొండూరు రవీందర్ రావు .......... 45
విద్యావ్యాప్తి .......... 57
పుస్తక సమీక్ష .......... 60
ఆణిముత్యాలు .......... 62
ఆరోగ్య విజ్ఞానం .......... 64
వివాహ వేదిక .......... 66



### ముద్రణ మరియు ప్రచురణ కర్త

అఖిల భారత వెలమ సంఘం, రిజిస్టర్డ్ నెం. 367/74, హిమాయత్‌నగర్, హైదరాబాద్-500 029 వారి కొరకు మరియు వారి తరపున ప్రధాన కార్యదర్శి ఈ 'వెలమ వైజయంతి' సంచికను ముద్రించారు మరియు ప్రచురించారు.

ముద్రించిన వారు : **సూర్యా గ్రాఫిక్స్**, హైదరాబాద్.
ఫోన్ : 9849022838, 040-2760 3339
e-mail : jk.suryagraphics@gmail.com



### చిరునామా:
**'వెలమ వైజయంతి'**
అఖిల భారత వెలమ సంఘం,
3-6-432, హిమాయత్‌నగర్,
హైదరాబాద్-500 029. ఫోన్: 2763 7694.



## అధ్యక్షులవారి అభిలాష

**వెలమ బంధుమిత్రులు, శ్రేయోభిలాషులందరికీ సద్దుల బతుకమ్మ, విజయ దశమి శుభాకాంక్షలు...**

తెలంగాణ సాంస్కృతిక పునరుజ్జీవనానికి ప్రతీక అయిన సద్దుల బతుకమ్మ సంబురాలను 'ఐవా' ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకోవడం పట్ల ఆనందంగా ఉంది. ఈ వేడుకల్లో పాల్గొన్న వెలమ మహిళలందరికీ నా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేసుకొంటున్నాను. విజయదశమి వేడుకలను ప్రతి ఏటా శాస్త్రోక్తంగా నిర్వహిస్తూ చెడు పై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకొంటున్న ఈ వేడకలలో పాల్గొన్న వెలమ బంధువులందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనాలు.

సంఘపరమైన పురోగతిని ప్రతి కార్యవర్గ సమావేశంలో సమీక్షిస్తు ముందడుగు వేస్తున్నాము. ప్రసిద్ధ పుణ్య క్షేత్రాలైన షిరిడి, తిరుమల తిరుపతి దేవస్థానాల పరిధిలో వెలమ చౌల్ట్రీల నిర్మాణానికి అవసరమైన స్థలాల సేకరణ కార్యక్రమాన్ని ముమ్మరం చేశాం. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, మహారాష్ట్ర ప్రభుత్వాలు 'ఐవా' ప్రతిపాదనలకు సానుకూలంగా స్పందించాయని తెలియజేయడానికి సంతోషిస్తున్నాము.

విద్యాదాన నిధి విషయంలోను, అడాప్ట్ ది స్టూడెంట్ కార్యక్రమం విషయంలోను ప్రవాస భారతీయ వెలమ బంధువులు 'వా', 'వానా', 'వారధి' లాంటి సంస్థలు అందిస్తున్న సహకారం చూపిస్తున్న మమకారం మరువలేనిది, మరుపురానిది. వారి సహకారానికి ఐవా కార్యవర్గం పక్షాన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

'ఐవా' చేపట్టిన ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల సత్వర పూర్తికి దాతల సంపూర్ణ సహకారాన్ని అర్థిస్తున్నాను. దాతల సహకారంతోనే సంఘపరంగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను త్వరితగతిన పూర్తి చేయగలమన్న సంపూర్ణ విశ్వాసంతో ముందడుగు వేస్తున్నాము. సంఘ పురోభివృద్ధిలో సహకరిస్తున్న వెలమ బంధుమిత్రులు, శ్రేయోభి లాషులు, దాతలందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు.

పెద్దలు, మార్గ దర్శకులు, ప్రైవేటు విద్యారంగంలో కలికితురాయిలాంటి మహోన్నత వ్యక్తి స్వర్గీయ అయోధ్య రామారావు మృతి నాకెంతో ఆవేదనను మిగిల్చింది. వారి కుటుంబ సభ్యులందరికీ నా ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలియజేస్తున్నాను.

మీ తానిపర్తి భానుప్రసాద్ రావు
అధ్యక్షులు, అఖిల భారత వెలమ సంఘం



## ప్రియమైన వెలమ బంధుమిత్రులు, శ్రేయోభిలాషులందరికీ విజయదశమి శుభాకాంక్షలతో ...

చెడు పై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకొన్న సద్దుల బతుకమ్మ సంబురాలు, విజయదశమి వేడుకలను ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలలో ఉన్న వెలమ బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు నూతనోత్తేజంతో నిర్వహించిన కార్యక్రమాలు పద్మనాయక వెలమ జాతి కీర్తి, ప్రతిష్ఠలను ఇనుమడింపజేశాయనటంలో సందేహం లేదు. భారతీయ సంస్కృతీ సంప్రదాయాలను ఇనుమడింపజేస్తూ, విశ్వవ్యాప్తంగా మనవారు నిర్వహించిన వేడుకలను అఖిల భారత వెలమ సంఘం సాదరంగా స్వాగతించి, అభినందించింది. ఈ వేడుకలలో పాల్గొన్న వారందరికీ నా హృదయపూర్వక శుభాభినందనలు.

సంఘపరంగా మేము చేస్తున్న కృషి మీకు తెలియంది కాదు. దాతల సహకారం, ఔధార్యం వల్లే ఏ కార్య క్రమమైనా విజయవంతం కాగలదన్నది మా విశ్వాసం. మేము ప్రతిపాదించిన అన్ని కార్యక్రమాలకు ప్రవాస భారతీయ వెలమ బంధువుల నుండి సంపూర్ణ సహకారం అందుతుందనటంలో ఏ మాత్రం సందేహం లేదు.

'వా', 'వానా' సహకారం సంఘ పురోభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని భావిస్తున్నాను. అడాప్ట్ ది స్టూడెంట్ కార్యక్రమానికి ప్రవాస భారతీయ వెలమ బంధువులు అందిస్తున్న సహకారం, చూపిస్తున్న మమకారం మరువలేనిది, మరుపురానిది. 'ఐవా' కార్యక్రమాల పురోగతి విషయంలో సంఘపరంగా తీసుకోవాల్సిన చర్యలన్నీ కార్యవర్గ సంపూర్ణ సహకారంతో తీసుకొంటున్నాము. సంఘ ఆర్థిక పరిపుష్టికి అవసరమైన నిధుల సేకరణ విషయంలో ప్రవాస భారతీయుల సంపూర్ణ సహకారం లభిస్తుందని తెలియజేయడానికి సంతోషిస్తున్నాను. విద్యాదాన నిధికి, అడాప్ట్ ది స్టూడెంట్ కార్యక్రమానికి దాతల సంపూర్ణ సహకారం ఎంతైనా అవసరం. వారికి ఐవా కార్యవర్గం పక్షాన సాదర స్వాగతం పలుకుతున్నాము.

పావన గోదావరి నదీ తీరాన వెలసిన సద్గురు శ్రీ షిరిడి సాయినాథుని సన్నిధానంలో వెలమ చౌల్ట్రీ నిర్మాణానికి మహారాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించడమే కాకుండా స్థల కేటాయింపుకు రహత ఆర్డీవో ఆదేశాలు కూడా జారీ చేసిన విషయాన్ని మరో మారు గుర్తు చేస్తున్నాను. ఈ స్థలం కెటాయింపు జరుగగానే దాతల సహా కారంతో వెలమ చౌల్ట్రీ పనులను ప్రారంభించేందుకు ఐవా కార్యవర్గం సంసిద్ధంగా ఉంది.

ఏడుకొండలగిరి, వెంకటగిరి, కలియుగ దైవమైన శ్రీ తిరుమల వెంకటేశ్వర స్వామి సన్నిధానమైన తిరుపతిలో కూడా వెలమ చౌల్ట్రీ నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని సేకరించే కార్యక్రమం ముమ్మరంగా సాగుతుంది. ఈ విషయంలో శాసనమండలి సభ్యులు, ప్రభుత్వ విప్, ఐవా అధ్యక్షులు శ్రీ తానపర్తి భానుప్రసాద్ రావు ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు. ఈ విషయంలో త్వరిత పురోగతి సాధించగలమన్న విశ్వాసంతో ఐవా కార్య వర్గం ముందడుగు వేస్తున్నది.

మాకు మార్గదర్శకులు, గురుతుల్యులు, పెద్దలు శ్రీ అయోధ్య రామారావు వియోగం నాకు వ్యక్తిగతంగా ఎంతో ఆవేదనను మిగిల్చింది. వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నాను.

హకీంపేటలోని టిఆర్ఆర్ కల్చరల్ సెంటర్ క్లబ్‌లో నూతన సభ్యులందరికీ సాదర స్వాగతం పలుకుతున్నాను. ఐవా చేపట్టే ప్రతి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సంపూర్ణ సహకారం అందిస్తున్న దాతలందరికీ, ముఖ్యంగా ప్రవాస భారతీయ వెలమ బంధువులం దరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

సదా సంఘసేవలో... మీ

శ్రీకాంత్ రావు పూస్కూరు

**పూస్కూరు శ్రీకాంత్ రావు**
ప్రధాన కార్యదర్శి

# 'చెలికాని' స్మృతిపథంలో ...



వెలమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు, తిరుమల తిరుపతి దేవస్థానం ప్రథమ కార్యనిర్వాహణాధికారి స్వర్గీయ చెలికాని అన్నారావు 112వ జయంతిని తిరుపతి వెలమ సంఘం సభ్యులు, వారి అభిమానులు సెప్టెంబర్ 8న ఘనంగా జరుపుకోవడం అభినందనీయం. స్వర్గీయ చెలికాని అన్నారావు 1933లో టి.టి.డిలో చేరి 1964లో పదవీ విరమణ చేశారు. వీరి ముందుచూపు, ప్రణాళిక బద్ధమైన వ్యూహంతో తిరుమల తిరుపతి శరవేగంగా అభివృద్ధి చెందింది. సామాన్య భక్తులకు శ్రీవారి శీఘ్రదర్శనం కల్పించే విషయంలో వారు తీసుకున్న నిర్ణయాలు, చూపిన చొరవ ప్రశంసనీయం. ముఖ్యంగా వీరి హయాంలోనే హరిజనులకు దేవాలయ ప్రవేశం కల్పించడం వెలమ సామాజిక వర్గ మానవతాదృక్పథాన్ని ప్రతిబింబించిందనడంలో అతిశయోక్తి లేదు. తిరుపతి పట్టణాభివృద్ధిలో స్వర్గీయ అన్నారావు కృషి, పట్టుదల ప్రశంసనీయం. నాస్తిక వాదానికి కట్టుబడిన భారత తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూను తిరుమల దర్శనానికి ఆహ్వానించిన వ్యక్తి. పట్టుదల, దృఢదీక్షకు ప్రతిరూపమైన స్వర్గీయ చెలికాని అన్నారావు వెలమ సామాజిక వర్గ మణిపూస. ఇలాంటి మహోన్నత వ్యక్తి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను తిరుపతి వెలమ సంఘం ప్రతి ఏటా ఘనంగా నిర్వహించడం అభినందనీయం. భావి తరాలకు మార్గదర్శకులుగా, సంఘ వ్యవస్థాపక అధ్యక్షులుగా వీరందించిన సేవలను స్మరించుకుంటూ వారు చూపిన బాటలో పయనిద్దామని కోరుకుంటున్నాను. స్వర్గీయ చెలికాని అన్నారావు 112వ జయంతి సందర్భంగా అఖిల భారత వెలమ సంఘం, వెలమ వైజయంతి వారికి ఘన నివాళులు అర్పిస్తుంది.

పత్రికాభివందనాలతో...
మీ
శ్రీకాంత్ రావు పూస్కూరు

**మీ చిరునామా మారితే ఈ క్రింది విధంగా కార్యాలయానికి మీ మారిన చిరునామా తెలుపగలరు.**

| | |
|---|---|
| ఎల్.ఎమ్. నెంబర్ | : |
| 1) పేరు | : |
| 2) తండ్రి పేరు | : |
| 3) ఇంటి. నెంబరు | : |
| 4) వీధి | : |
| 5) పట్టణము/గ్రామం | : |
| 6) మండలం | : |
| 7) జిల్లా / పిన్ కోడ్ | : |
| 8) ఫోన్ నెంబరు | : |

**చిరునామా:**
**'వెలమ వైజయంతి'**
అఖిల భారత వెలమ సంఘం,
3-6-432, హిమాయత్‌నగర్,
హైదరాబాద్-500 029. ఫోన్: 2763 7694.

పూస్కూరు శ్రీకాంత్ రావు
ప్రధాన కార్యదర్శి
ఫోన్: 9581781234

# 'ఐవా' ఆధ్వర్యంలో... వినాయక చవితి మహోత్సవం



వినాయక నీ మూర్తికే నా మొదటి ప్రణామం, నీవు కొలువుండే మా మనసులే నిరతము ఆనందధామం. దేవగణాలలో ప్రథమ గణం వినాయకుడు. ఈ మూర్తిని పూజించిన తర్వాత దేవతా గణాలను ఆరాధించడం సంప్రదాయం. ప్రతి ఏటా బాద్రపద శుద్ధ చవితి నుండి 9 రోజుల పాటు పూజలందుకొనే గణనాథుడు లోక కళ్యాణం కోసం, తన ఆశీర్వాదాన్ని అందిస్తాడు. నవరాత్రుల తర్వాత మేళతాళాలు, భాజా భజంత్రీల నడుమ గణనాథునికి వీడ్కోలు పల్కి నీటిలో నిమజ్జనం చేయడం భారతీయ సంప్రదాయం. జెవిఆర్ బాలుర, జెబి బాలికల వసతి గృహాల విద్యార్థినీ, విద్యార్థులు ప్రతి ఏటా గణపతి నవరాత్రాలను అత్యంత భక్తి ప్రపత్తులతో నిర్వహిస్తు, అంగరంగ వైభవంగా నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

## అఖిల భారత వెలమ సంఘం ఆధ్వర్యంలో...

# గణపతి పూజా మహోత్సవం

బాద్రపద శుద్ధ చవితి సెప్టెంబర్ 2 సోమవారం రోజున 'ఐవా' ప్రాంగణంలో ప్రతిష్ఠించిన గణనాథునికి శ్రీ చంద్రశేఖర శాస్త్రి శాస్త్రోక్తంగా పూజాదికాలు నిర్వహించారు. శాసన మండలి సభ్యులు 'ఐవా' అధ్యక్షులు శ్రీ తానిపర్తి భానుప్రసాద రావు, ప్రధాన కార్యదర్శి శ్రీ పూస్కూరు శ్రీకాంత్ రావు, కోశాధికారి శ్రీ తన్నీరు బాపురావు, కార్యనిర్వాహక కార్యదర్శులు శ్రీ నీలగిరి వెంకటేశ్వర్ రావు, శ్రీమతి పూల్లూరు పద్మ, కార్యవర్గ సభ్యులు శ్రీ ఐలేని నర్సింహా రావు, శ్రీ పీచర రామ్మోహన్ రావులతో పాటు జెవిఆర్ బాలుర వసతి గృహ విద్యార్థి నాయకులు అజయ్, దిలీప్, శ్రీహర్ష, సాయికృష్ణ, ఎన్. స్నేహల్‌లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని కన్నుల పండుగగా నిర్వహించడానికి జెవిఆర్ బాలుర వసతి గృహ వార్డెన్ శ్రీ పొన్నమనేని జగన్ మోహన్ రావు అన్ని ఏర్పాట్లు చేశారు. ఏడు రోజులపాటు పూజలందుకొన్న గణనాథున్ని జెవిఆర్ బాలుర వసతి గృహ విద్యార్థులు భాజాభజంత్రిలు, మేళతాళాలతో అంగరంగ వైభవంగా హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనం చేశారు. •






# ఐవా ఆధ్వర్యంలో... బతుకమ్మ సంబరాలు

ఈ పండుగ సామూహిక జీవనానికి చిహ్నం. బతుకమ్మ సంబరాలతో తెలంగాణ పుడమి తల్లి పులకించిపోయింది. బతుకమ్మ పాటలలో మహిళలు తమ కష్టసుఖాలు, ప్రేమ, స్నేహం, బంధుత్వం, ఆప్యాయతలు, భయం, భక్తి, చరిత్ర పురాణాలను మేళవింపజేస్తారు. ప్రకృతిలో ఉండే ప్రతి పువ్వుతో బతుకమ్మకు బంధం, అనుబంధం ఉంది.

**– జువ్వాడి ఇందిరా రావు**
ఉపాధ్యక్షురాలు, 'ఐవా'

ప్రకృతిలో ఉండే ప్రతి పువ్వును బతుకమ్మ పేర్చడంలో వాడుతారు. ఈ పుష్పాలన్నింటికి ఆయుర్వేద గుణాలుంటాయి. బతుకమ్మలను నదులలో, చెరువు కుంటలలో నిమజ్జనం చేయడం ద్వారా ఆ నీటికి ఔషధ గుణాలు సంక్రమిస్తాయి. ఈ తొమ్మిది రోజులు మహిళలంతా వాయినాలు ఇచ్చిపుచ్చుకుంటూ తమ సమైక్యతను చాటుకుంటారు.

**– పుల్లూరు పద్మ**
కార్యనిర్వాహక కార్యదర్శి

తెలంగాణ సాంస్కృతిక పునరుజ్జీవానికి ప్రతీక అయిన బతుకమ్మ సంబరాలను ఐవా ప్రాంగణంలో 2వ తేది శనివారం రోజున సాయంత్రం 4 గంటలకు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఐవా ఉపాధ్యక్షురాలు శ్రీమతి జువ్వాడి ఇందిరా రావు నేతృత్వంలో ఘనమైన ఏర్పాట్లు చేశారు.

అచ్చ తెలంగాణ ఆడపడుచుల పండుగ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ వేడుకలను అధికార పర్వదినంగా ప్రకటించిన నాటి నుండి 6వ సారి జరుపుకున్న సంబరాలతో తెలంగాణ పుడమి తల్లి పులకరించిపోయింది. బతుకమ్మ పండుగ మనిషికి ప్రకృతితో ఉన్న సంబంధానికి ప్రతీకగా జరుపుకోవడం ఆనవాయితి. ప్రతి మనిషి జీవితానికి ప్రకృతితో విడదీయరాని అనుబంధం ఉంటుంది. ప్రకృతి మనిషికి జీవంతో పాటు ఆహ్లాదాన్ని, ఆనందాన్ని ఇస్తుంది. అలాంటి పాశస్త్యం బతుకమ్మకు ఉంది.

తొమ్మిది రోజుల పాటు తొమ్మిది రూపాలలో బతుకమ్మను తయారు చేసి పాటలు పాడుతు, దాండియా నృత్యాలు చేస్తూ, భక్తి ప్రపత్తులతో ఈ వేడుకలను నిర్వహిస్తారు. మొదటి రోజు ఎంగిలి పూల బతుకమ్మ, రెండవ రోజు అటు



కుల బతుకమ్మ, మూడవ రోజు ముద్ద పప్పు బతుకమ్మ నాల్గవ రోజు నాన బియ్యం బతుకమ్మ, ఐదవ రోజు అట్ల బతుకమ్మ, ఆరవ రోజు అలిగిన బతుకమ్మ, ఏడవ రోజు వేపకాయల బతుకమ్మ, ఎనిమిదవ రోజు వెన్నముద్దల బతుకమ్మ, తొమ్మిదవ రోజు సద్దుల బతుకమ్మ సంబరాలను అంగరంగ వైభవంగా జరుపుకొంటారు.

ఐవా ప్రాంగణంలో జరిగిన సద్దుల బతుకమ్మ వేడుకలకు స్వచ్ఛందంగా తరలివచ్చిన మహిళలతో ప్రాంగణం కొత్త శోభను సంతరించుకుంది. సాయంత్రం నాలుగు గంటల నుండి రాత్రి 9 గంటల వరకు నూతనోత్తేజంతో మహిళలు ఈ వేడుకలలో పాల్గొని బతు కమ్మ పాటలతో హోరెత్తించారు. డి.జె. సౌండ్‌లో వినిపించిన బతుకమ్మ పాటలకు మహిళలు చప్పట్లు తోడు కావడంతో వేడుకలు కొనసాగాయి. చివర్లో మహిళలు సద్దుల బతుకమ్మను నిమజ్జనం చేసి వాయినాలు ఇచ్చిపుచ్చుకోవడంతో నిండైన పండుగ, పూల పండుగ సంబరాలు ముగిసాయి.

ఈ వేడుకలలో ఐవా ప్రధాన కార్యదర్శి శ్రీ పూస్కూరు శ్రీకాంత్ రావు, శ్రీ నీలగిరి వెంకటేశ్వర్ రావులు సకుటుంబంగా హాజరుగాకా కార్యవర్గ సభ్యులు శ్రీ బల్మూరి జగన్‌మోహన్ రావు, శ్రీ జువ్వాడి అశోక్ రావులతో పాటు అధిక సంఖ్యలో వెలమ మహిళా బంధువులు పాల్గొన్నారు.



ఐవా ఉపాధ్యక్షులు శ్రీమతి జువ్వాడి ఇందిరా రావు, మహిళా సబ్‌కమిటీ ఛైర్ పర్సన్ శ్రీమతి పడకంటి షర్మిల, కన్వీనర్ శ్రీమతి పొనుగోటి జ్యోతి, కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీమతి పుల్లూరు పద్మ, కార్యవర్గ సభ్యులు శ్రీమతి గోన శ్రీలత, శ్రీమతి కోట్ల వీణ, శ్రీమతి పూస్కూరు రజిత, శ్రీమతి మేఘమాల, శ్రీమతి స్వప్న, శ్రీమతి శాలిని, శ్రీమతి మునగాల అరుణ, శ్రీమతి అనిత, శ్రీమతి స్వాతి ప్రమోద్, శ్రీమతి పొనుగోటి భవాని, శ్రీమతి శ్వేత, శ్రీమతి సుమలత, శ్రీమతి ఉష, శ్రీమతి మమత, శ్రీమతి ప్రణీత, శ్రీమతి సౌమ్య, అనూష, శ్రీమతి రమ్య, శ్రీమతి శారద, శ్రీమతి మంగ, శ్రీమతి రేణుక, శ్రీమతి జె. శ్రీలత, శ్రీమతి సుజన, శ్యామ్, శ్రీమతి జె. పద్మ, శ్రీమతి టి. జ్యోత్స్న, జెబి వసతి గృహ విద్యార్థినులు తదితరులు ఈ వేడుకలలో ఆడిపాడారు. మహిళామణుల దాండియా ఈ బతుకమ్మ వేడుకలలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

వెలమ మహిళలందరికీ రాత్రి భోజన వసతిని ఏర్పాటు చేశారు. ●



## ఐవా ప్రాంగణంలో...

# వైభవంగా శమీపూజా మహోత్సవం

**చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకొనే విజయదశమి వేడుకలను ఆశ్వీయుజ శుద్ధ పాడ్యమి నుండి నవమి వరకు జరిగే తొమ్మిది రోజులను దేవీ నవరాత్రులుగా, పదవ రోజు విజయదశమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించే సాంప్రదాయంలో భాగంగా ఐవా ప్రాంగణంలో విజయదశమి పర్వదినం సందర్భంగా అక్టోబర్ 8న శ్రీ చంద్రశేఖర సిద్ధాంతి వేదమంత్రోచ్ఛారణల మధ్య శమీపూజ కార్యక్రమాన్ని 'ఐవా' ఉపాధ్యక్షులు శ్రీమతి జువ్వాడి ఇందిరా రావు నేతృత్వంలో నిర్వహించారు.**

ప్రతి ఏటా ఐవా ప్రాంగణంలో జరిగే శమీపూజ వెలమ బంధువుల ఐక్యతను చాటడమే కాకుండా వెలమ సామాజిక వర్గ సంఘటిత శక్తికి నిదర్శనంగా నిలుస్తుంది. హిమాయత్‌నగర్‌లోని ఐవా ప్రాంగణంలో అక్టోబర్ 8 మంగళవారం రోజు సాయంత్రం శ్రీ చంద్రశేఖర సిద్ధాంతి వేదమంత్రోచ్ఛారణ మధ్య శమీపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఐవా ఉపాధ్యక్షులు శ్రీమతి జువ్వాడి ఇందిరా రావు, కార్య నిర్వాహక కార్యదర్శి శ్రీమతి పుల్లూరి పద్మ, మాజీ కోశాధికారి శ్రీ జోగినిపల్లి చంద్రశేఖర్ రావు, మాజీ కార్యవర్గ సభ్యులు శ్రీ పొనుగోటి రత్నాకర్ రావు, వెలమ వైజయంతి సబ్ కమిటీ సభ్యులు శ్రీ అర్రాడి దివాకర్ రావు, మాజీ పరిపాలనాధికారి శ్రీ గోపాల్ రావులు పాల్గొన్నారు.

వీరందరికీ శ్రీ చంద్రశేఖర సిద్ధాంతి శమీపత్రాలను అందించి ఆశీర్వదించారు. అనంతరం ఒకరికొకరు శమీపత్రాలను అందిపుచ్చుకొని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. శ్రీమతి జువ్వాడి ఇందిరా రావు మాట్లాడుతూ ఇది ముఖ్యంగా శక్తి ఆరాధనకు ప్రాధాన్యమిచ్చే పండుగ. ఈ పర్వదినాన్ని నవరాత్రి, శరన్నవరాత్రి అని కూడా అంటారన్నారు. శరదృతువు ఆరంభంలో వచ్చే పండుగ కనుక ఈ పేరు వచ్చిందన్నారు. ఈ పండుగలో భాగంగా మొదటి మూడు రోజులు పార్వతి దేవికి, తర్వాత మూడు రోజులు లక్ష్మిదేవికి, ఆ తర్వాత మూడు రోజులు సరస్వతీ దేవికి పూజలు నిర్వహిస్తారన్నారు. ఆలయాలలో ఒక్కో రోజు ఒక్కో అలంకారంలో అమ్మవారిని పూజించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. దుర్గాదేవి మహిషాసురున్ని వధించిన సందర్భంగా పదవ రోజున విజయదశమి పర్వదినం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. •



## వెలమ అసోసియేషన్ ఆఫ్ ఆస్ట్రేలియా (VAA) ఆధ్వర్యంలో...

# సిడ్నీలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



వెలమ అసోసియేషన్ ఆఫ్ ఆస్ట్రేలియా ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను అంగరంగ వైభవంగా రోసరి కన్వెన్షన్ సెంటర్‌లో అక్టోబర్ 6న నిర్వహించారు. ఈ వేడుకలకు ఐవా ప్రధాన కార్యదర్శి శ్రీ పూస్కూరి శ్రీకాంత్ రావు, కోశాధికారి శ్రీ తన్నీరు బాపురావు, వెలమ వైజయంతి కన్వీనర్ శ్రీ బల్మూరి జగన్మోహన్ రావు హాజరయ్యారు. ఆదిమవాసులు వేలాది సంవత్సరాలుగా ఆస్ట్రేలియాలో నివసించారు. ఆ సమయంలో అత్యంత పురాతనత్వానికి సంబంధించిన అన్ని అంశాలు, మౌకిక చరిత్ర తరతరాలుగా ప్రసంగించడానికి వీలుగా రచించిన దృష్టాంతాలు, పద్యాలు, పురాణాలు పాటల రూపంలో ప్రపంచానికి అందించారు. 1606లో ప్రారంభమైన ఆస్ట్రేలియా లిఖిత చరిత్రకు సంబంధించిన ఒక గ్రేట్ సౌత్ ల్యాండ్ (టెర్రా ఆస్ట్రాలిస్) యొక్క సుదీర్ఘ సంస్థిత యూరేపియన్ సంప్రదాయం ఉండేది. అదే సమయంలో విలియమ్ జాన్స్ జాన్ నేతృత్వంలో బాంటమ్ నుండి చేపట్టిన సముద్రయాన అన్వేషణ సందర్భంగా డైఫ్కెన్ నౌక ఆస్ట్రేలియా ప్రధాన భూభాగాన్ని గుర్తించింది. ఆస్ట్రేలియాలో అతి పెద్ద, అత్యధిక జన సాంద్రత కలిగిన నగరం సిడ్నీ. ఇది న్యూ సౌత్‌వేల్స్ రాష్ట్ర రాజధానిగా అలరారుతుంది. ఇక్కడ ప్రపంచం నలుమూలలలో ఉన్న అనేక ప్రాంతాల వారు నివసిస్తున్నారు. ఈ వేడుకలను వెలమ అసోసియేషన్ ఆఫ్ ఆస్ట్రేలియా (సిడ్నీ) ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించిన నిర్వాహకులకు అభినందనలు...



**పూస్కూరి శ్రీకాంత్‌రావు,** ప్రధాన కార్యదర్శి, ఐవా
**తన్నీరు బాపురావు** కోశాధికారి, ఐవా



అక్టోబర్ 6, 2019 సిడ్నీలోని కార్లింగ్ ఫోర్డ్ రోసరి కమ్యూనిటి సెంటర్ ఎంతో సందడిగా ఉంది. వెలమ అసోసియేషన్ ఆఫ్ ఆస్ట్రేలియా వారి ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ సంబరాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. వెలమ అసోసియేషన్ ఆఫ్ ఆస్ట్రేలియా సిడ్నీ అధ్యక్షులు శ్రీ జె. నర్సింగ రావు, ప్రధాన కార్యదర్శి శ్రీ రమణా రావు, పిఆర్ఓ శ్రీ మాధవ రావులతో పాటు కార్యవర్గ సభ్యులందరు ఈ వేడుకలను భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు అనుగుణంగా నిర్వహించారు. ఈ సంబురాలలో అవని శిఖ, దిశ, వేదన చేసిన తెలంగాణ యాస, భాష, కట్టు, బొట్టు, జానపద పాటల సవ్వడి, ఆహుతులను ఎంతగానో అలరించాయి. వనజ, లావణ్య, శ్రీలత, సరిత, దివ్యతో పాటు మరికొంత మంది పేర్చిన బతుకమ్మలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి.

ఈ వేడుకల్లో దాండియా నృత్యాలు, కోలాటం కార్యక్రమాలతో స్టేడియం అంతా దద్ధరిల్లింది. గత రెండేళ్ళుగా సద్దుల బతుకమ్మ సంబరాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని శ్రీ జె నర్సింగ రావు తెలిపారు. తెలంగాణ సాంస్కృతిక పునరుజ్జీవానికి ప్రతీక అయిన సద్దుల బతుకమ్మ సంబరాలను సిడ్నీలో వెలమ బంధువులంతా నూతనోత్సాహంతో జరుపుకోవడమే కాకుండా నేటి యువత పరాయిగడ్డపై ఉన్నా పురిటిగడ్డపై మమకారాన్ని, భారతీయ మూలాలను మరువకపోవడం ఆనందంగా ఉందని 'ఐవా' ప్రధాన కార్యదర్శి శ్రీ పూస్కూరు శ్రీకాంత్ రావు, కోశాధికారి శ్రీ తన్నీరు బాపురావు, వెలమ వైజయంతి కన్వీనర్ శ్రీ బల్మూరి జగన్ మోహన్ రావులు తెలిపారు.

9 రోజుల పాటు సంప్రదాయబద్ధంగా సాగిన బతుకమ్మ సంబరాలు సద్దుల బతుకమ్మతో ముగిసాయి. సిడ్నీ





లోని వెలమ బంధుమిత్రులు, శ్రేయోభి లాషులు అత్యధిక సంఖ్యలో ఈ వేడుక లలో పాల్గొని తమ సంఘటిత శక్తిని ప్రపంచానికి చాటారు.

**సిడ్నీ సంబురాలు భేష్ : శ్రీ తన్నీరు బాపురావు**

భారతీయ సంస్కృతికి పండుగలు పట్టుకొమ్మలాంటివి. వ్యవసాయ సంస్కృతికి మూలాధారమైన భారతీయుల జీవన పయనంలో అలసి సొలసిన మనుషులకు ఆలంబనగా ఈ పర్వ దినాలు తోడ్పడుతాయి. ప్రస్తుత ప్రపంచీకరణ యుగంలో చదువులు, ఉద్యోగాలకై విదేశాలకు వెళ్ళిన యువత భారతీయ మూలాలను మరువకుండా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉంది. ఎక్కడ ఉన్నా, ఎలా ఉన్నా మేమంతా భారతీయులం అనే జాతీయతా భావానికి, ఐకమత్యానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదం చేస్తాయనడంలో సందేహం లేదు. భారతీయ పండుగల సారాంశం ఐకమత్యాన్ని పెంపొందించి ఎల్లప్పుడు మంచికై పోరాడటం, చెడును నిరసించడమే. సద్దుల బతుకమ్మ సంబురాలకు నన్ను ఆహ్వానించిన వెలమ అసోసియేషన్ ఆఫ్ ఆస్ట్రేలియా నిర్వాహకులందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

**సిడ్నీలో పూస్కూరి శ్రీకాంత్ రావు ప్రసంగం.**

తెలంగాణ సాంస్కృతిక పునరుజ్జీవానికి ప్రతీక అయిన సద్దుల బతుకమ్మ సంబురాలు, చెడు పై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకొనే విజయ దశమి పర్వదిన వేడుకలను సిడ్నీలో వెలమ అసోసియేషన్ ఆస్ట్రేలియా వారు కన్నుల పండుగగా నిర్వహించడం వెలమ జాతి ఐక్యతకు, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు అద్దం పడుతుందనడంలో అతిశయోక్తి లేదు.

యోగభూమి, కర్మభూమి, భారతావని గడ్డపై జన్మించిన ముద్దుబిడ్డలు భారతీయ మూలాలను మరువకుండా ఇలాంటి వేడుకలను నిర్వహిస్తు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార, వ్యవహారాలను ప్రతిబింబింపచేయడం గర్వకారణం. పౌరుషానికి, పరోపకారానికి, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు కట్టుబడ్డ పద్మనాయక వెలమ జాతి ఔన్నత్యాన్ని విశ్వవ్యాప్తం చేస్తున్న వెలమ బంధువులందరికీ శిరస్సువంచి నమస్క





రిస్తున్నాను. సద్దుల బతుకమ్మ అంటే సామూహిక జీవనానికి చిహ్నం. ప్రకృతిలో ఉండే ప్రతి పువ్వుతో బతుకమ్మకు బంధం, అనుబంధం ఉంది. బతుకమ్మలో పేర్చే ప్రతి పువ్వుకు ఆయుర్వేద గుణాలున్నాయి. ఈ బతుకమ్మలను నదులలో, చెరువు, కుంటల్లో నిమజ్జనం చేయడం ద్వారా ఆ జలాలు ఔషధ గుణాలను సంతరించుకొని మానవాళి మనుగడకు ఎంతగానో తోడ్పడుతున్నాయి. తొమ్మిది రోజులు నవరాత్రుల పేరిట జరిగే సంబురాలలో మహిళలంతా తమ సమైక్యతను చాటుకొనే మహత్తర అవకాశం లభిస్తుంది.

నవదుర్గల పేరిట జరిపే ఈ నవరాత్రి ఉత్సవాలలో దుర్గాదేవిని రోజుకొక్క అలంకరణతో పూజించడం భారతీయ సంప్రదాయం.

దుర్గాష్టమి, విజయ దశమి పర్వదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న నిర్వాహకులు శ్రీ నర్సింగ రావు, శ్రీ రామారావు, శ్రీ మాధవ రావు, శ్రీమతి ప్రమద, శ్రీ మధుకర్, శ్రీ వినయ్ గార్లకు నా హృదయ పూర్వక ధన్యవాదాలు.

ఈ మహత్తర కార్యక్రమంలో వెలమ బంధువులతో కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి విచ్చేసిన చలనచిత్ర సంగీత దర్శకులు శ్రీ బల్లెపెల్లి మోహన్, ఫోక్ సింగర్స్ శ్రీ కర్నే శివనాగులు, మామిడ్ల మౌనిక గార్లకు నా శుభాభినందనలు తెలియజేస్తున్నాను.

ప్రపంచవ్యాప్తంగా అమెరికా, న్యూజిలాండ్, ఇంగ్లాండ్ (యూ.కే) దేశాలలో భారతీయ మూలాలను మరువకుండా మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే పర్వదినాలను జరుపుకొంటున్న వెలమ బంధువులందరికీ నా హృదయపూర్వక శుభాభినందనలు. •

### మహబూబ్‌నగర్ వెలమ సంఘం ఆధ్వర్యంలో...

# సద్దుల బతుకమ్మ - విజయదశమి వేడుకలు





జిల్లా వెలమ సంఘం మహబూబ్‌నగర్ ఆధ్వర్యంలో సంఘ భవనం అప్పన్నపల్లి నందు పెద్దలు శ్రీ రఘుపతి రావు,శ్రీ అచ్యుత రావు, శ్రీ చీటి భూపతి రావు దంపతులు జమ్మిపూజలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెలమ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. సద్దుల బతుకమ్మ సంబురాలను కూడా అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు, వెలమ బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సద్దుల బతుకమ్మ సంబురాలు, విజయదశమి వేడుకలను విజయవంతం చేసిన బంధువులకు సంఘ అధ్యక్షులు శ్రీ పొనుగోటి సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి శ్రీ కొత్త శ్రీహరి రావు ధన్యవాదాలు తెలిపారు. •

### జలగం వెంగళ రావు బాలుర వసతి గృహ విద్యార్థులకు

# సాఫ్ట్ స్కిల్స్‌పై ప్రత్యేక కార్యక్రమం



విద్యార్థులకు సాఫ్ట్ స్కిల్స్ పై మార్గదర్శకత్వం ఇచ్చి క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో మంచి విజయాలు సాధించేలా చూడాలనే లక్ష్యంతో ప్రాజెక్ట్ హ్యాపీ లైఫ్‌లో భాగంగా సెప్టెంబర్ 8న జెవిఆర్‌బాలుర వసతి గృహ సబ్ కమిటీ ఆధ్వర్యంలో సాఫ్ట్ స్కిల్స్ మరియు పర్సనాలిటీ డెవలప్‌మెంట్ పై ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జెవిఆర్ బాలుర వసతి గృహ విద్యార్థులతోపాటు జూపల్లి బాలమ్మ బాలికల వసతి గృహ విద్యార్థినులు కూడా పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో సాఫ్ట్ స్కిల్స్, పర్సనాలిటీ డెవలన్‌మెంట్ ట్రైనర్ శ్రీ జి. సురేష్ కుమార్, జెవిఆర్ బాలుర వసతి గృహ సబ్ కమిటీ ఛైర్మెన్ డా॥ దేశినేని వెంకటేశ్వర్ రావు, కో ఆర్డినేటర్ శ్రీ నీలగిరి వెంకటేశ్వర్ రావు, కన్వీనర్ శ్రీ సురభి చలపతి రావు, జెబి బాలికల వసతి గృహ సబ్‌కమిటీ మెంబర్ శ్రీమతి తూముల స్వాతి, శ్రీనిధి ఇంజనీరింగ్ కాలేజ్ లెక్చరర్ శ్రీ ఉమామహేశ్వర్ రావు పాల్గొన్నారు.

విద్యార్థులు క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో మంచి విజయాలు సాధించాలంటే అందుకు తగిన లక్షణాలను మొదటి నుంచే పెంపొందించుకోవాలని అందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడుతాయని, ఆయా జాబ్ సెలెక్షన్స్ ప్రాసెస్‌తో సంబంధం కలిగిన వ్యక్తులు చెప్పే విషయాలను వినటం,వారితో చర్చించటం వలన మంచి జ్ఞానాన్ని పొందవచ్చని జెవిఆర్ వసతి గృహ సబ్ కమిటీ ఛైర్మెన్ డా॥ దేశినేని వెంకటేశ్వర్ రావు అన్నారు.

సాఫ్ట్ స్కిల్స్ మరియు పర్సనాలిటీ డెవలప్‌మెంట్ ట్రైనర్ శ్రీ జి. సురేష్ కుమార్ విద్యార్థులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు ప్రతిరోజు ప్రణాళికబద్ధంగా చదవటం అలవాటు చేసుకోవాలని, తమను తాము అనునిత్యం మెరుగు పరుచుకోవాలని సూచించారు. విద్యార్థి జీవితంలో సమయం ఎంతో విలువైనదని దాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నేడు విద్యార్థులు డిగ్రీ పట్టాలు పొందుతున్నప్పటికీ అవసరమైన జాబ్ స్కిల్స్ ఉండటం లేదని పలు సర్వేలలో తేలిందని, ఈ విషయంలో విద్యార్థులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు ఆయా డిగ్రీలు చదివేటప్పుడే సాఫ్ట్ స్కిల్స్, జాబ్ స్కిల్స్‌పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో విజయం సాధించటం లక్ష్యంగా పెట్టుకొని ప్రిపేరయితే మంచి ఫలితాలు ఉంటాయని అన్నారు. విద్యార్థులు ఆయా సబ్జెక్టులు నేర్చుకునేటప్పుడు థియరీతో పాటు అప్లికేషన్ ఓరియెంటెడ్ అంశాలపై ఎక్కువ శ్రద్ధ పెట్టాలని సూచించారు. క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌తో పాటు






ఆయా ఉద్యోగ పరీక్షలలో బేసిక్స్‌పై విద్యార్థులకు ఎంత పట్టు ఉందనేది పరీక్షించి చూస్తారని అందుచే బేసిక్స్‌పై ప్రత్యేక శ్రద్ధతో చదవాలన్నారు. నాలెడ్జ్‌తో పాటు అటిట్యూడ్ కూడా ప్రధానమని, అందుచే ఏ అంశాన్నయినా పలు కోణాల నుంచి విశ్లేషించి చూసే లక్షణాన్ని, సానుకూల వైఖరిని పెంచుకోవాలని సూచించారు. ఈ లక్షణాలను స్వంతం చేసుకుంటే వివిధ రంగాలలో మంచి ఉద్యోగాలకు ఢోకా ఉండదని అన్నారు.

ఈ సందర్భంగా జెవిఆర్ బాలుర వసతి గృహ సబ్ కమిటీ కో ఆర్డినేటర్ శ్రీ నీలగిరి వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ హాస్టల్ విద్యార్థులు ఆయా సబ్జెక్టు సంబంధమైన విషయాలపై నిపుణుల సలహాలు తీసుకోవాలని సూచించారు. గ్రూప్ డిస్కషన్స్ ఏర్పాటు చేసుకోవాలని దీని వలన కమ్యూనికేషన్ నైపుణ్యాలు పెరుగుతాయని, భవిష్యత్‌లో క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో మంచి విజయాలు సాధించటానికి బలమైన పునాది ఏర్పడుతుందని అన్నారు. నాయకత్వ లక్షణాలు పెంచుకోవటం, టీం బిల్డింగ్, ఆత్మవిశ్వాసం వంటి అంశాలు అతి ప్రధానమైనవని అన్నారు. ప్రాజెక్ట్ హ్యాపీ లైఫ్‌లో భాగంగా అఖిల భారత వెలమ సంఘం తరపున విద్యార్థులకు అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకొని మంచి విజయాలు సాధించి అటు తల్లిదండ్రులకు ఇటు వెలమ సామాజిక వర్గానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.


ఈ సందర్భంగా శ్రీ సురభి చలపతి రావు మాట్లాడుతూ విద్యార్థులుగా ఉన్నప్పుడు చొరవ తీసుకొనే లక్షణాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. నేడు మంచి నైపుణ్యాలు కలిగిన విద్యార్థులకు వివిధ రంగాలలో ఎన్నో అవకాశాలు ఉన్నాయని ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని అవసరమైన సాఫ్ట్ స్కిల్స్ పెంచుకొని క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో మంచి విజయాలు సాధించాలని సూచించారు.

చివరగా శ్రీ జి. సురేష్ కుమార్‌ను జెవిఆర్ వసతి గృహ ఛైర్మెన్ డా॥ డి. వెంకటేశ్వర్ రావు, కోఆర్డినేటర్ శ్రీ ఎన్. వెంకటేశ్వర్ రావు, కన్వీనర్ శ్రీ ఎస్. చలపతి రావు, జెబి వసతి గృహ సబ్ కమిటీ సభ్యులు శ్రీమతి టి. స్వాతి, శ్రీనిధి ఇంజనీరింగ్ కాలేజీ లెక్చరర్ శ్రీ ఉమామహేశ్వర్ రావు, వార్డెన్ శ్రీ పి. జగన్‌మోహన్ రావు మరియు విద్యార్థులు శాలువా మరియు మెమోంటోతో సత్కరించారు.



**పియర్** ఈ కాలంలో విరివిగా దొరికే పండ్లలో పియర్ ఒకటి. చూడ్డానికి ఆకుపచ్చ రంగులో ఉండే ఈ పండు మహిళలకెంతో మేలు చేస్తుంది. మెనోపాజ్ దాటిన వారు తీసుకోవడం వల్ల గర్భకోశ సమస్యలూ, గుండె జబ్బులూ అదుపులో ఉంటాయి. కళ్లూ, చర్మం వంటి అలర్జీలతో బాధపడే వారు ఈ పండ్లు తింటే మంచిది. దీనిలో అలర్జీని దూరం చేసే పోషకాలు లభ్యమవుతాయి. పియర్‌లో బీటా కెరొటిన్, సి, కె విటమిన్లూ, పీచు, పొటాషియం వంటి పోషకాలు ఉండడం వల్ల అన్ని వయసుల వారూ వీటిని తీసుకోవచ్చు. వయసు పైబడిన వారు తినడం వల్ల అరుగుదల బాగుంటుంది. మనసు బాగోలేనప్పుడు, పనిమీద ఏకాగ్రత కుదరనప్పుడూ ఒక పండు తిని చూడండి. కాసేపటికి ఒత్తిడి తగ్గి, ఉత్సాహం వస్తుంది. దీనిలో సెరటోనిన్ వంటి మేలు చేసే హార్మోన్లు ఉండటమే అందుకు కారణం.

– అంతర్జాలం నుండి...






### జలగం వెంగళ రావు బాలుర వసతి గృహ ఆవరణలో నిర్వహించిన...

# ప్లాస్టిక్ నియంత్రణ, పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం

మహాత్మ గాంధీ 150వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని 'స్వచ్ఛ జెవిఆర్ బాలుర వసతి గృహం' పేరుతో సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 2 వరకు వసతి గృహ విద్యార్థులు ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టారు.

ఈ సందర్భంగా సెప్టెంబర్ 22న జరిగిన కార్యక్రమంలో తెలంగాణ పర్యావరణ ప్రభావ మదింపు సాధికార సంస్థ చైర్మెన్ ప్రొఫెసర్ ఆనంద రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జెవిఆర్ వసతి గృహ సబ్ కమిటీ చైర్మెన్ డా॥ దేశినేని వెంకటేశ్వర్ రావు, కో ఆర్డినేటర్ శ్రీ నీలగిరి వెంకటేశ్వర్ రావు, కన్వీనర్ శ్రీ సురభి చలపతి రావు, సభ్యులు శ్రీ వాసుదేవ రావు విద్యార్థులతో కలిసి ఐవా ప్రాంగణం, జెవిఆర్ వసతి గృహ పరిసరాలు పరిశుభ్రం చేసి మొక్కలు నాటారు.

మహాత్మ గాంధీ 150వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ప్లాస్టిక్ నియంత్రణ మరియు పరిశుభ్రతపై దేశవ్యాప్తంగా ఉద్యమ స్థాయిలో కార్యక్రమాలు జరుగుతున్నాయని, ఈ విషయంలో తెలంగాణ రాష్ట్రంలో పలు కార్యక్రమాలకు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు శ్రీకారం చుట్టారని, ఇందుకు మనవంతుగా జెవిఆర్ బాలుర వసతి గృహంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టటం జరిగిందని, ఇందులో విద్యార్థులు చొరవ తీసుకోవటం ఎంతో అభినందనీయమని బాయ్స్ హాస్టల్ సబ్ కమిటీ చైర్మెన్ డా॥ దేశినేని వెంకటేశ్వర్ రావు అన్నారు.

ఈ సందర్భంగా ప్రొఫెసర్ శ్రీ ఆనంద రావు విద్యార్థులకు ప్లాస్టిక్ నియంత్రణ మరియు పరిశుభ్రత ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ అనేది భూ






ప్రపంచంలో మనుషులతో పాటు సమస్త జీవరాశి మనుగడకు ప్రమాదకరంగా మారిందని, ప్లాస్టిక్ నియంత్రణ పై శ్రద్ధ తీసుకోకపోతే అనేక అనర్థాలు తలెత్తుతాయని అన్నారు. ప్లాస్టిక్ భుమిలో కలిసి పోవడానికి కొన్ని వందల సంవత్సరాలు పడుతుందని గుర్తు చేశారు. ప్రత్యేకించి ఒకసారి వాడి పారవేసే ప్లాస్టిక్ భూమిని, నీటిని విపరీతంగా కలుషితం చేస్తున్నదని, సముద్రాలలో పలు జీవజాతులకు హాని చేస్తున్నదని అన్నారు. ఒకసారి వాడి పారవేసే ప్లాస్టిక్‌లో కొద్దిభాగం మాత్రమే రీసైక్లింగ్ చేయబడుతుందని అన్నారు.

ప్లాస్టిక్ నుంచి వెలువడే హానికారక రసాయనాలు ఆహారాన్ని, తాగునీటి వనరులను కలుషితం చేయటం వలన రకరకాల వ్యాధులు వస్తున్నాయని అన్నారు. ఇది శరీరంలో హార్మోన్ స్థాయిలను ప్రభావితం చేస్తున్నదని అన్నారు. ఈ సందర్భంగా జెవిఆర్ బాలుర వసతి గృహ ప్రాంగణంలో ఒకసారి వాడి పారవేసే ప్లాస్టిక్‌ను నియంత్రించే దిశగా విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.

విద్యార్థులందరూ తాము హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవటమే కాకుండా ఒకసారి వాడి పారవేసే ప్లాస్టిక్‌ను నియంత్రిస్తామని సంతకాలు చేసి ఈ కార్యక్రమానికి తమ సంఘీభావాన్ని తెలిపారు.

ప్రొఫెసర్ ఆనంద రావు తెలంగాణ పర్యావరణ ప్రభావ మదింపు సాధికార సంస్థ ఛైర్మెన్‌గా నియమితులు కావటం పట్ల ఐవా ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ నీలగిరి వంకటేశ్వర్ రావు, కార్యవర్గ సభ్యులు శ్రీ సురభి చలపతి రావు ఈ సందర్భంగా తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

చివరగా ప్రొఫెసర్ ఆనంద రావును జెవిఆర్ వసతి గృహ ఛైర్మెన్ డా॥ డి. వెంకటేశ్వర్ రావు, కోఆర్డినేటర్ శ్రీ ఎన్. వెంకటేశ్వర్ రావు, కన్వీనర్ శ్రీ ఎస్. చలపతి రావు, జెవిఆర్ వసతి గృహ సబ్ కమిటీ సభ్యులు శ్రీ వాసుదేవ రావు, వార్డెన్ శ్రీ పి. జగన్‌మోహన్ రావు మరియు విద్యార్థులు శాలువా మరియు మెమెంటోతో సత్కరించారు.



## ప్రతిష్టాత్మక వాణినికేతన్ విద్యాసంస్థల వ్యవస్థాపకులు ...

# చీటి అయోధ్య రామారావు అస్తమయం



**ప్రైవేటు విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టి ఆ రంగానికి ఆద్యునిగా, పేద, సాదలకు ఆరాధ్యునిగా నిలిచిన ఆరడుగుల ఆజానుబాహుడు, మితభాషి, సౌమ్యులు, శ్రీ వైష్ణవ సంప్రదాయాన్ని నరనరాన జీర్ణించుకొన్న బహుముఖ ప్రజ్ఞాశాలి స్వర్గీయ అయోధ్య రామారావు జీవితం తెరిచిన పుస్తకం లాంటిది. ఐదు దశాబ్దాల విద్యారంగ చరిత్రలో వాణినికేతన్ విద్యా సంస్థలను ప్రతిష్టాత్మక విద్యాసంస్థలుగా తీర్చిదిద్ధిన మహానుభావుడు. చీటి హన్మంత రావు, చీటి యశోద దంపతుల ఐదవ సంతానంగా జన్మించిన స్వర్గీయ అయోధ్య రామారావు వెదిర గ్రామంలో జన్మించారు. 80 ఏళ్ళు సామాజిక, ఆధ్యాత్మిక రంగాలలో తనదైన ముద్ర వేసుకొన్న చీటి అయోధ్య రామారావు మృతిపట్ల 'ఐవా' కార్యవర్గం, వెలమ వైజయంతి సంతాపాన్ని ప్రకటించి, ఆ మహానుభావునికి ఘన నివాళులర్పించింది.**

కరీంనగర్ గడ్డపై 1968లో వాణి నికేతన్ బాలవిహార్ పాఠశాల ఏర్పాటైంది. ప్రముఖ విద్యావేత్త శ్రీ చీటి అయోధ్య రామారావు ఏర్పాటు చేసిన ఈ పాఠశాలను 47 మంది విద్యార్థులతో ప్రారంభించారు. 1968లో ఏర్పాటైన వాణినికేతన్ విద్యాసంస్థ ఐదు దశాబ్ధాల కాలంలో శాఖోపశాఖలుగా విస్తరించి కె.జి. నుండి పి.జి. వరకు ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యనందించే విద్యా సంస్థలుగా ఎదిగాయి. నాటి రాష్ట్ర సచివాలయంలో అకౌంట్సు విభాగంలో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించిన శ్రీ చీటి అయోధ్య రామారావు ఉద్యోగం పట్ల విముఖతతో రాజీనామా చేసి కరీంనగర్ వచ్చేశారు. వారికి విద్యాసంస్థ ఏర్పాటు చేయాలన్న ఆలోచన రాగానే వాణినికేతన్ బాలవిహార్ పాఠశాలను ప్రారంభించారు. అప్పట్లో నామమాత్రపు ఫీజులతో నిరుపేద, మధ్య తరగతి ప్రజల పిల్లలకు నాణ్యమైన విద్యనందించాలనే తపనతో ఈ పాఠశాల ఏర్పాటు చేశారు. కాలచక్ర భ్రమణంలో ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలల ఏర్పాటుపై దృష్టి సారించారు.

వాణినికేతన్ విద్యాసంస్థల ఛైర్మెన్‌గా శ్రీ చీటి ఆయోధ్య రామారావు పాఠశాలలు, కళాశాలలు, డిగ్రీ, పి.జి. కళాశాలలతో పాటు వృత్తివిద్యనందించే బిఇడి, డిఇడి కళాశాలలను కూడా నిర్వహించారు.

గతంలో నిర్వహించిన స్వర్ణోత్సవాల ముగింపు కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర మాజీ గవర్నర్ ఇ.ఎస్.ఎల్ నరసింహన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వాణి నికేతన్ పూర్వ విద్యార్థులు, మంత్రి శ్రీ తన్నీరు హరీష్ రావు, మాజీ డిప్యూటి స్పీకర్ శ్రీమతి పద్మా దేవేందర్ రెడ్డి, కరీంనగర్ శాసన సభ్యులు శ్రీ గంగుల కమలాకర్‌లు స్వర్ణోత్సవ సంబరాల ఏర్పాట్లలో కీలకపాత్ర పోషించారు.

ఇంతటి మహోన్నత వ్యక్తిత్వం కలిగిన విద్యావేత్త శ్రీ చీటి అయోధ్య రామారావు సంస్మరణ సభలో ఐవా ప్రధాన కార్యదర్శి శ్రీ పూస్కూరు శ్రీకాంత్ రావు ప్రసంగిస్తూ వారితో గల మధుర స్మృతులను గుర్తుచేసుకున్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. •





# అమ్మ ఋణం

- దేవీప్రసాద్ జువ్వాడి
98499 96099

పెరిగి పెద్దయిన తర్వాత
నవమాసాలు మోసి
ప్రాణానికి ప్రతిరూపంగా జన్మనిచ్చిన
అమ్మ ఋణం తీర్చుకోవాలనుకున్నాను.

ఉత్కృష్టమైన మానవ జన్మ ఇచ్చిన
అమ్మకు అంబరాన పూసిన తారలు తేవాలనుకున్నాను
హరివిల్లుతో కట్టిన ఉయ్యాలలో ఊపాలనుకున్నాను
ఎన్నెన్నో చేయాలనుకున్నా, అన్నీ అమ్మే చేసేది

ఆలస్యంగా వచ్చినా, అర్థరాత్రి వచ్చినా
గుప్పెడు గుండెతో, ఆకాశమంత ప్రేమతో
నా కోసం ఎదురు చూస్తూ అన్నం తినిపించేది
ఎంత ఎత్తు ఎదిగినా చంటివాడిలా చూసేది

నా జీవితం అర్థవంతం కావాలని ఆరాటపడేది
నేనేదో చేస్తానని ఎదురు చూసేది కూడా కాదు
అమ్మకు అవసరం వస్తే.. అన్నీ నేనై సాకాలనుకున్నాను
కదలి కెరటంలా కాలం కరిగిపోతున్నది

అమ్మకు ఏమీ ఇవ్వలేకపోయాను
ఒకరోజు ఆకస్మాత్తుగా..

అమ్మ మృత్యు ద్వారం వద్ద ఉండగా
ఆమె చివరి నిమిషంలో కూడా
ఆశల పల్లకిలో తిప్పుతానని చెప్పాను

నా మాటలు ఇంకా నమ్మిందేమో..
ఆమె గొంతు పలుకకున్నా
ఆమె పెదవుల మీద సంజ్ఞలతో
ఆకాశం ఎత్తు ఎగిరింది నా మనసు

అదృష్టం బాగుండి ఆమె ఆయుష్షు పెరిగితే
అమ్మను సంతోషపెట్టాలనుకున్నాను
మళ్లీ మళ్లీ అమ్మ ఒడిలో తలపెట్టుకొని
హాయిగా నిద్రపోవాలనుకున్నాను

దేవుడు కూడా నన్ను నమ్మలేదేమో!
జరగవలసినదంతా జరిగిపోయింది

చివరకు నాలుగు కన్నీటి చుక్కలు
కాసిన్ని నల్లని నువ్వులు
మూడు అన్నం ముద్దలతో సరిపెట్టి
జన్మజన్మలకు ఋణగ్రస్తుడుగా మిగిలిపోయాను.

(ఈ కవిత మా 'అమ్మ' కోసం కాని నా అమ్మలాంటి అందరి అమ్మలకు అంకితం.)

# చులకన చేసి మాట్లాడితే...



రేమద్దుల దివాకర్‌రావు
ఫోన్: 9391372407

ఈ విశ్వంలో మానవుడు ఎంతో సాధించాడు. ఊహ కందని అన్ని కూడా ఛేధించి సాధించగలుగుతున్నాడు. కానీ అసూయను మాత్రం విడనాడలేకపోతున్నాడు. అసూయ స్వార్థం, సంకుచిత తత్వం ఉంటే అది మనుషుల మధ్య దూరాన్ని పెంచగలవు. ముఖ్యంగా మనిషికి అహంకారం ఉండకూడదు. అహం ఎదుటువారిని చులకనగా చూస్తుంది. అది ఆవరించినవారు తమకు తాము గొప్పవారుగా భావించ డమే కాకుండా ఎదుటివారిలో హోదాను తక్కువ అంచనా వేసి అవహేళనగా మాట్లాడడం అలవాటు చేసుకుంటారు. అందుకే "పెద్దరికం అండగా ఉందని చిన్నవారిని చులకన చేసి మాట్లాడకు, సూది చేసే పని కత్తి చేయలేదు" అన్నాడు హిందీ కవి రహీమ్. ఈ సృష్టిలో ప్రతి వస్తువూ ప్రయోజనకర మైనదే, సమయం, సందర్భాలను బట్టి దాని విలువ వెలుగు లోకి వస్తుంది.

అదేవిధంగా ఎదుటివారిని తక్కువ అంచనా వేయడం తగదు. వారితో మాట్లాడితేగాని వారిలోని నైపుణ్యం తెలు స్తుంది. మనకు తెలిసినంత ఎదుటివారికి తెలియదనుకోవడం, తనకు తెలిసిందే సరైనదని వాధించడం వలన మనిషిలో అహం చోటుచేసుకుంటుంది. సాధారణంగా సద్గురువులకు ఈర్ష్యా, ద్వేషాలు అరుదు. ఎదుటివారి లోపాలను అదేపనిగా ఎత్తిచూపడం చేయలేరు.

ఎదుటివారి దుర్గుణాలను వెదకడమే కాకుండా, అప్పు డప్పుడు వారి సద్గుణాలను కూడా ప్రశంసించాలి. చాటు మాటున ఇతరుల గురించి విమర్శించడం,చులకనగా మాట్లా డడం, వారి పొరపాట్లను గుర్తు చేస్తూ నవ్వుకోవడం జరుగు తుంటుంది.ఫలితంగా ఎంత విజ్ఞానులుగా పేరొందినా, ఒక్కో సారి వారి అజ్ఞానం బయటపడుతుంది.

ఒకానొక గ్రామంలో ఊరికి సంబంధించిన ఉత్సవాలు జరుగుతున్నవి. ఈ సందర్భంగా కొందరు ప్రముఖులను, పండితులను తమ గ్రామానికి పిలిపించి మంచి సందేశం ఇప్పించాలని భావించారు గ్రామపెద్దలు. అందులో భాగంగా ఇద్దరు పండితులకు ఆ గ్రామంలోని ఒక రైతు ఇంట్లో ఆతిథ్యం ఏర్పాటు చేశారు. ఆ పండిత ఉద్దండులు రైతు రంగయ్య ఇంటికి వచ్చారు.

ఇంటి ముందుకు రాగానే "వీడి ఇల్లు చూస్తేనే తెలుస్తుంది మనకు మంచి మర్యాద దక్కదని" ఓ పండితుడనగా, "మర్యాద మాట ప్రక్కన పెట్టు, వాడు వడ్డించే వడ్డెన మనకెలా రుచిస్తుందా" అని నేను ఆలోచిస్తున్నానన్నాడు రెండవ పండి తుడు. ఆ పండితులు ఇంట్లోకి రాగానే తన ఇల్లు పావనమయ్యిందని అను కున్నాడు రంగయ్య.


ఇంటి ఆవరణలోని స్నానాల గది చూపించి స్నానమాచ రించమని కోరాడు రంగయ్య. మొదట ఒక పండితుడు వెళ్ళగా అక్కడున్నతను ఆ వెళ్ళినతన్ని ఉద్దేశించి "వీడో దున్న పోతు, వీడికేం తెలుసునని నాతో సమానంగా పిలిపించారు" అని రంగయ్యతో అన్నాడు. స్నానానంతరం అతడు రాగానే రెండవ పండితుడు వెళ్ళాడు. అతడు వెళ్లగానే "ఈ గాడిద ఎందుకొచ్చాడో నాకు తెలియదు. వాడికేం తెలుసునని పిలి పించారు" అని ఆ వెళ్ళినతన్ని ఉద్దేశించి రంగయ్యను అడి గాడు. రంగయ్య విన్నాడు కానీ ఏమీ అనలేదు.

తర్వాత రంగయ్య వారికి శుభ్రమైన పీటలు వేసి, కూర్చో బెట్టి అప్పుడే తరిమి పెట్టిన తాజా గడ్డిని ఇరువురికి వడ్డిం చాడు. అది చూసిన ఆ పండితులు "ఏంటిది" అని గద్దిం చారు. అప్పుడు రంగయ్య శాంతంగా అయ్యా మీరు సర్వం తెలిసిన పండితులు మీరు ఒకరినుద్దేశించి ఒకరు 'దున్న పోతు', 'గాడిద' అని అన్నారు. కాబట్టి అవి తినే ఆహారాన్నే బుజిస్తారేమోనని వడ్డించానన్నాడు వినయంగా చేతులు కటు ్టకొని. అంతేకాదయ్యా! మీరు వస్తున్నారని తెలిసి మీ కిష్టమైన పదార్థాలు తెలుసుకొని వండించి పెట్టాను. కానీ మీ మాటల్ని బట్టి అలా చేయాల్సివచ్చింది అన్నాడు చేతులు జోడించి.

అప్పుడా ఇరువురు పండితులు "రంగయ్యా నీవు సామాన్య మైన రైతువైనా మా అహాన్ని చంపేసే మాట చెప్పావు. నిజంగా నీవు మాకంటే తెలివైన వాడివి. మమ్ము క్షమించు" అన్నారు.

మనిషిని ఉన్నతులుగా తీర్చిదిద్దేది కేవలం జ్ఞానం మాత్రమే కాదు, ఎంత చదువు చదివినా దానికి కొంత సంస్కారం తోడైతేనే ఉన్నతుడి గుర్తింపు లభిస్తుంది.

"సర్వే జనాః సుఖినోఽ భవంతు"




# అనునిత్యం.. నాన్నకు ప్రేమతో...

*మన జీవితంలో చాలా మంది స్ఫూర్తి ప్రదాతలు ఉండవచ్చు. కానీ ఆ జాబితాలో తొలిపేరు మాత్రం నాన్నదే ఉంటుంది. పిల్లలకు మొదటి గురువు, స్నేహితుడు, మార్గదర్శి అన్నీ నాన్నే... నాన్న ప్రేమకు రూపం ఉండదు భావం తప్ప. అలాంటి నాన్నల గొప్పతనాన్ని గుర్తుంచుకొని సేవలు చేసే కొడుకు, కూతుళ్ళు తక్కువగా ఉంటారు. గెలిచినప్పుడు పది మందికి ఆనందంగా చెప్పుకొని ఓడినప్పుడు మన భుజం తట్టి గెలుస్తావులే అని దగ్గరకు తీసుకొనే నాన్నలను ఈ రోజుల్లో వృద్ధాప్యం రాగానే ఇంటినుంచి గెంటేస్తున్న కొడుకులు ఉన్నారు. అయితే ఈ రోజు తండ్రి కోసం శ్రీ చల్మెడ ఆనంద రావు కుమారులు నిర్వహిస్తున్న కార్యక్రమం చూస్తే కొడుకులంటే ఇలా ఉండాలని ఏ తండ్రైనా కోరుకుంటాడు.*

పాత కరీంనగర్ జిల్లా ప్రస్తుత రాజన్న సిరిసిల్లా జిల్లా కోనరావుపేట మండలం మలక్‌పేటలో జన్మించిన మాజీ మంత్రి శ్రీ చల్మెడ ఆనంద రావు 28 సెప్టెంబర్ 2019 నాడు 90 సంవత్సరాల్లో అడిగిడారు. ఆయన కుమారులు శ్రీ చల్మెడ వెంకటేశ్వర్ రావు, శ్రీ చల్మెడ రాజేందర్ రావు, ఐవా మాజీ అధ్యక్షులు శ్రీ చల్మెడ లక్ష్మినర్సింహా రావు, శ్రీ చల్మెడ మధుసూదన్ రావులున్నారు. ఏకైక కూతురు అరుణ ఉన్నారు. శ్రీ చల్మెడ ఆనంద రావు హైకోర్టులో 1953 లో న్యాయవాద వృత్తిలో చేరారు. 20 సంవత్సరాల వరకు కరీంనగర్ ప్రముఖ న్యాయవాదిగా వెలిగారు. 12 సంవత్సరాలు బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా కొనసాగారు. అనంతరం హైకోర్టులో ప్రముఖ న్యాయవాదిగా వెలుగొందారు. 1985లో తెలుగుదేశం పార్టీలో చేరారు. కరీంనగర్ శాసనసభకు ఎన్నికై 1989 లో అప్పటి ఉమ్మడి ఏపి రాష్ట్ర న్యాయ శాఖ, శాసనసభ వ్యవహారాల శాఖ, వాణిజ్య పన్నుల శాఖమంత్రిగా పని చేశారు. 1985లో టిటిడి పాలకమండలి సభ్యునిగా పని చేశారు.

నేడు కరీంనగర్, హైదరాబాద్‌లలో పేరు గడించిన జానకీ గ్రూఫ్ ఆఫ్ ఇండస్ట్రీస్, జానకీ సీడ్స్ వ్యవస్థాపకులు శ్రీ ఆనంద రావు తన తల్లి పేరుమీద 1967 లో 12 వేలతో ప్రారంభించిన ఈ పరిశ్రమ నేడు వేలాదిమందికి ఉపాధి కల్పిస్తూ కోట్ల టర్నోవర్‌కు ఎదిగింది.

శ్రీ ఆనంద రావు పెద్ద కుమారుడు శ్రీ వెంకటేశ్వర్ రావు, చిన్న కుమారుడు శ్రీ మధులు ఈ పరిశ్రమల బాధ్యతలను నేడు నిర్వహిస్తున్నారు. తండ్రి తర్వాత రాజకీయాల్లోకి వచ్చిన శ్రీ లక్ష్మినర్సింహా రావు తన తండ్రి పేరుమీద ప్రేమతో చలిమెడ ఆనందరావు మెడికల్ కళాశాలలను బొమ్మకల్ గ్రామంలో స్థాపించారు. శ్రీ లక్ష్మినర్సింహా రావు ఛైర్మెన్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ మెడికల్ కళాశాల తెలంగాణలో పేరు గడించిన కళాశాల. వైద్యశాల, క్యాన్సర్ ఆసుపత్రిని నిర్వహిస్తున్నారు. కుమారులు ఎంత ఎదిగినా తమ ఎదుగుదలకు కారణమైన నాన్నను ఏనాడు మరచిపోలేదు. తల్లిదండ్రులను దైవంతో సమానంగా చూసే కుమారులు, కూతురు చేతుల మీదుగా శ్రీ ఆనంద రావు 90వ జన్మదిన వేడుకలను జరుపుకొన్నారు.

ఎన్నో ప్రజాహితమైన దావాలు హైకోర్టులో వేసి ప్రజల పక్షాన నిలిచిన శ్రీ ఆనందరావుకు ముక్కుసూటి మనిషిగా పేరుంది. ఆయన నా జీవితయాత్ర పేరుతో ఆత్మకథను రాసుకున్నారు. ఈ ఆత్మకథను ఆవిష్కరించారు. కుటుంబ సభ్యుల మధ్య ఈ ఆత్మకథ ఆవిష్కరణ జరిగింది.

తన చిన్ననాటి మిత్రులు, కుటుంబ సభ్యుల సమక్షంలో ఈ పుస్తకావిష్కరణ వి కన్వేన్షన్‌లో జరిగింది. ఇందుకు నలుగురు కుమారులు ఏర్పాట్లు చేశారు. తన తండ్రి పేరుతో వైద్య కళాశాలను స్థాపించి నాన్నపై ఉన్న ప్రేమను చాటుకున్న కొడుకులు 90వ జయంతి సందర్భంగా ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని నిర్ణయించడం అభినందనీయం.

## హైదరాబాద్ ఫిలిమ్‌నగర్ క్లబ్ మెంబర్‌గా...

# శ్రీ ఎరబెల్లి విజయ్ కుమార్ రావు



ప్రతిష్టాత్మక హైదరాబాద్ ఫిలిమ్ నగర్ కల్చరల్ క్లబ్ సభ్యునిగా శ్రీ ఎరబెల్లి విజయ్ కుమార్ రావు ఎన్నిక య్యారు. వీరు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి బిఎస్సీలో పట్టభద్రులు. వీరు వరంగల్ జిల్లా, వర్ధన్నపేట వాస్తవ్యులు. శ్రీ ఎరబెల్లి శేఖర్ రావు, శ్రీమతి ఎరబెల్లి లక్ష్మి దంపతుల రెండవ సంతానంగా జన్మించిన శ్రీ విజయ్ కుమార్ రావు ప్రముఖ రాజకీయ నాయకులు శ్రీ ఎరబెల్లి వరదరాజేశ్వర్‌రావు సోదరులు.

వీరు రియల్ ఎస్టేట్, ఫైనాన్స్ రంగంలో హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. హన్మకొండలోని ఏసియన్ శ్రీదేవి మాల్ ను విజయవంతంగా ముందుకు నడిపిస్తున్నారు. ప్రముఖ పారిశ్రామికవేత్తగా పలు సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొంటున్న శ్రీ ఎరబెల్లి విజయ్ కుమార్ రావు ఫిలిమ్ నగర్ కల్చరల్ క్లబ్ సభ్యునిగా ఎన్నికైన సందర్భంగా 'ఐవా' కార్యవర్గం, వెలమ వైజయంతి వీరిని అభినందించింది. •


## టీఆర్ఆర్ కల్చరల్ సెంటర్ భవన సముదాయం లీజుకు ఆహ్వానం



అఖిల భారత వెలమ సంఘం ఆధ్వర్యంలోని హాకీంపేటలో గల టీఆర్ఆర్ కల్చరల్ సెంటర్ 20,000 స్కేర్ ఫీట్స్‌తో బాంకేట్ హాల్స్, రూమ్స్ మరియు మల్టీపర్పస్ హాల్‌తో కూడిన భవన సముదాయాన్ని ఆసక్తి కలిగిన ఔత్సాహికుల నుండి లీజు/అద్దె కై దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాము. కావున వ్యాపారవేత్తలు ముందుకు రావాలని ఐవా కోరుతుంది.

- పూస్కూరు శ్రీకాంత్ రావు
ప్రధాన కార్యదర్శి, ఐవా

**అఖిల భారత వెలమ సంఘం**
3-6-432, హిమాయత్‌నగర్, హైదరాబాద్ - 500 029; ఫోన్ : 040-27637694

JD Rao
9989781888

(FREE SERVICE ONLY)


**GAAYATHREE**
**Velama Marriage Bureau**

*'Iam not a Creator just Introducer'*

# 10-3, Plot No. 14, East Maredpally, Mahendra Hills, Sec-bad.
*E-mail: gaayathreemarriagebureau@gmail.com*

## స్వర్గీయ కృష్ణమనేని వెంకట రామారావు గారి జ్ఞాపకార్థం...

# పిల్లల ట్రాఫిక్ అవేర్‌నెస్ పార్క్



పసిప్రాయంలో మన తప్పటడుగులను చూసి ఆనందించిన నాన్న జీవితంలో మన తప్పుబాటలను సరిచేసి సన్మార్గం వైపు నడిపిస్తాడు. చిన్ననాడు మన ఆనందానికై గుర్రపు బొమ్మ అయి వీపుమీద కూర్చుండబెట్టి ఆడిస్తాడు. తన సంతానం కన్నీరు పెట్టకూడదని తను కన్నీరు మింగుతూ కుటుంబాన్ని సుఖతీరాలకు నడిపిస్తాడు. సంతానం యొక్క గెలుపును ప్రపంచ గెలుపుగా భావిస్తాడు. అన్నింటికంటే ముఖ్యంగా నీవు ఓడినా నీ మీద నమ్మకంతో నీ గెలుపుకై ప్రోత్సహిస్తాడు. అన్ని విధాలుగా మనకు రక్షణగా నిలిచి, విద్యాబుద్ధులు నేర్పించి మనల్ని ప్రయోజకులుగా తీర్చిదిద్దిన నాన్న మన అందరికీ ఆదర్శం. అలాంటి నాన్న పేరు చిరస్మరణీయంగా ఉండి సమాజానికి హితం కలిగించాలనే ముఖ్య ఉద్దేశంతో పిల్లలకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కలిగించే స్వర్గీయ కృష్ణమనేని వెంకట రామారావు ట్రాఫిక్ అవేర్‌నెస్ పార్కుకు శ్రీకారం చుట్టారు తెలంగాణ మోటర్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్ సంఘం అధ్యక్షులు శ్రీ కృష్ణమనేని పాపారావు. కరీంనగర్ జిల్లా తిమ్మపూర్ ఆర్‌టిఏ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమం ప్రాధాన్యత సంతరించుకుంది.

మంత్రి కేటీఆర్ సూచనతో తెలంగాణ మొటర్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్ అసోసియేషన్ అధ్యక్షులు, ఉప రవాణా కమీషనర్ శ్రీ కృష్ణమనేని పాపారావు రోడ్డు ప్రమాదాలు తగ్గించాలనే ముఖ్య ఉద్దేశ్యంతో తిమ్మాపూర్ రవాణాశాఖ కార్యాలయ ఆవరణలో చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్‌నెస్ పార్కు ఏర్పాటు చేశారు. శ్రీ పాపారావు తన తండ్రి శ్రీ కృష్ణమనేని వెంకట రామారావు జ్ఞాపకార్థం ఆయన పేరుతో ఏర్పాటు చేశారు. దేశంలోనే మొదటిదైన ఈ పార్కులో మూడు ముఖ్య నిర్మాణాలు జరిగాయి. పిల్లలకు రోడ్డు ప్రమాదాల గురించి, రోడ్డు భద్రతపై అవగాహనకు సంబంధించిన షార్ట్ ఫిలిమ్స్‌ను ప్రొజెక్టర్ ద్వారా ఆడిటోరియంలో చూపిస్తారు. 200 మంది పిల్లలు కూర్చోవడానికి వీలుగా ఈ ఆడిటోరియం ఉంటుంది. మరొక ముఖ్యమైనది రియల్ టైం రోడ్ ట్రాక్. పట్టణాలలో ఉన్న రోడ్డు నమూనానే ఈ రోడ్డు ట్రాక్. ఇచ్చిట పిల్లలకు సైకిల్స్ ఇచ్చి హెల్మెట్ ధరించి ఈ ట్రాక్‌పై నడపమనడం జరుగుతుంది. ఈ రోడ్డు ట్రాక్ వెంట హాస్పిటల్ జోన్, స్కూల్ జోన్, పెట్రోల్ బంక్, మార్కెట్, రైల్వే ట్రాక్, ఫుట్ ఓవర్ బ్రిడ్జి అలాగే వివిధ రోడ్డు గుర్తులు ఉంటాయి. అతి ముఖ్యమైంది స్పెషల్ ప్రొటెక్టెడ్ అండ్ ఇన్ క్లోజ్డ్ రోడ్డు ట్రాక్. ఇందులో ఏడు సంవత్సరాల వయస్సుకు తక్కువ ఉన్న పిల్లలకు ట్రై సైకిల్స్‌పై రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడం జరుగుతుంది. ఈ పార్కులో ట్రాఫిక్ సిగ్నల్స్ ప్రత్యేకత, పాదచారులు తీసుకునే జాగ్రత్తలు, రోడ్డు గుర్తులు, ట్రాఫిక్ నిర్వహణ, రోడ్డు ప్రమాదాలు నివారించే విధానాలపై అవగాహన కల్పిస్తారు. విద్యార్థి దశలో రోడ్డు నియమాలు, రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తే వారిపైనే కాకుండా తల్లి






దండ్రులపై కూడా ప్రభావం ఉంటుందనే ముఖ్య ఉద్దేశ్యంతో ఈ పార్కును ఏర్పాటు చేశారు. ఈ పార్కును రాష్ట్ర రవాణా శాఖామంత్రి శ్రీ పువ్వాడ అజయ్, ఐటి, పురపాలక శాఖామంత్రి శ్రీ కల్వకుంట్ల తారక రామారావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందుతున్న వారిలో, రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్న వారిలో ఎక్కువ శాతం యువతే ఉండటం బాధాకరమన్నారు. అతివేగం, ట్రాఫిక్ రూల్స్ పాటించటక పోవడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, హెల్మెట్, సీటు బెల్ట్ ధరించక పోవడం తదితర కారణాలతో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని వివరించారు. మన రాష్ట్రంలో కూడా ట్రాఫిక్ రూల్స్, రోడ్డు ప్రమాదాలపై తల్లి దండ్రులు, పాఠశాలల్లో ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలన్నారు. అందరూ పాటించేలా ఇంట్లో, బడిలోనే తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. పిల్లలకు, తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వొద్దని సూచించారు.

రాష్ట్రంలోని అన్ని జిల్లాల రవాణా శాఖ కార్యాలయాల్లో త్వరలో డ్రైవింగ్ ట్రాక్‌లు నిర్మిస్తామని మంత్రి శ్రీ పువ్వాడ అజయ్ కుమార్ తెలిపారు. అన్ని రవాణా శాఖ కార్యాలయాల్లో 59 రకాల సేవలు అందిస్తామనని పేర్కొన్నారు. దీనికి సంబంధించిన ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తయిందన్నారు. మొబైల్ యాప్ ద్వారా ధ్రువీకరణ పత్రాలు కూడా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని మార్పులు చేస్తామని, అందరికీ ఉపయోగపడేలా చూస్తామని చెప్పారు. 1.22కోట్ల వాహనాలు రాష్ట్రంలో రోడ్డుపై తిరుగుతున్నాయన్నారు. అందులో 90 శాతం ద్విచక్ర వాహనాలే అని పేర్కొన్నారు. అందరూ రోడ్డు భద్రత నియమాలు పాటించేలా ప్రభుత్వం కూడా చర్యలు తీసుకుందన్నారు.

ఈ కార్యక్రమంలో కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్, రాష్ట్ర రవాణా శాఖ కమీషనర్ సునీల్ శర్మ, జెటిసిలు మమత, నాయక్, రమేష్, కరీంనగర్ డిటీసి శ్రీనివాస్, శాసన మండలి విఫ్, ఐవా అధ్యక్షులు శ్రీ తానిపర్తి భానుప్రసాద్ రావు, జెడ్పీ ఛైర్‌పర్సన్ శ్రీమతి కనుమల్ల విజయ, టూరిజం శాఖ రాష్ట్ర ఛైర్మెన్ శ్రీ భూపతి రెడ్డి, ఐడిసి ఛైర్మెన్ శ్రీ ఈద శంకర్ రెడ్డి, ఎమ్మెల్యేలు శ్రీ రసమయి బాలకిషన్, రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు. •




అన్నమనేని
మరియు
ఇనగంటి వారి
కళ్యాణ మహోత్సవం
తేది : 01 -11 - 2019, శనివారం
ఉదయం 11 : 55 ని॥లకు
స్థలం: పద్మనాయక కళ్యాణ మండపం,
ముకరాంపుర, కరీంనగర్.
చి॥ నిహార్
వివాహం
చి॥ల॥సౌ॥ నిహారిక తో ...














## తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి ఛైర్మన్‌గా...

# శ్రీ తన్నీరు శ్రీరంగారావు నియామకం

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన స్వర్గీయ తన్నీరు గోపాల్ రావు, రాజమ్మల చిన్న కుమారుడు శ్రీ తన్నీరు శ్రీరంగారావు. వీరు తమ ఉన్నత విద్యాభ్యాసాన్ని ఉస్మానియా యూనివర్సిటీలో చేశారు. 1988లో న్యాయశాస్త్రంలో పట్టాపొందిన వీరు పోతుగల్ గ్రామానికి చెందిన న్యాయవాది శ్రీ సురభి మల్లారావు గారి వద్ద జూనియర్‌గా చేరి ప్రాక్టీసు కొనసాగించారు.

శ్రీ రంగారావు విద్యార్థి దశ నుండి అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారు. వీరి తండ్రి స్వర్గీయ తన్నీరు గోపాల్ రావు కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (సిపిఐ) లో చురుకైన పాత్ర పోషించారు. రజాకార్ల ఆగడాలకు వ్యతిరేకంగా పోరాడి జైలు జీవితం గడిపిన స్వాతంత్ర్య సమర యోధులు. పోతుగల్ గ్రామ సర్పంచ్‌గా 22 ఏళ్ళు పనిచేశారు. అనేక రైతు ఉద్యమాల్లో పాల్గొన్నారు. పోతుగల్ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నిలిపారు. శ్రీరంగా రావు పెద్ద అన్న శ్రీ తన్నీరు ప్రభాకర్ రావు ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడి వరంగల్ సెంట్రల్ జైలులో జైలు జీవితం గడిపారు. ఆ ఉద్యమ నేపథ్యం నుంచి వచ్చిన శ్రీరంగారావు విద్యార్థి నాయకుడిగా ఉంటూ అనేక విద్యార్థి ఉద్యమాలను నిర్మించి అందులో విద్యార్థి లోకాన్ని పాల్గొనేలా చేసి విజయం సాధించారు.

ఏబివిపిలో ఉంటూ సికిందరాబాద్ ఎస్‌పి కాలేజ్ విద్యార్థి సంఘ నాయకుడిగా పని చేశారు. న్యాయ కళాశాలలో చదువుతున్నప్పుడు అప్పటి ఎన్‌టిఆర్





ప్రభుత్వం పెంచిన రిజర్వేషన్లకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున విద్యార్థి ఉద్యమాన్ని నిర్మించి పోరాటం చేసి పెంచిన రిజర్వేషన్లు వెనక్కి తీసుకునే వరకు ఉద్యమించారు. అది 1986-87లో చేసిన చారిత్రాత్మక విద్యార్థి పోరాటం తర్వాత జరిగిన ఉస్మానియా లా కాలేజీ విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శిగా ఏపిఎన్ఎస్ఎస్ (ఏపి నవ సంఘర్షణ సమితి) నాయకుడిగా పోరాడి విజయం సాధించారు.

అవినీతికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న జనమోర్చా నాయకుడు శ్రీ విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ (మాజీ ప్రధాని)ని ఉస్మానియా యూనివర్సిటీకి ఆహ్వానించారు. అదేవిధంగా శ్రీ రాజ్ మోహన్ గాంధీని ఆహ్వానించి విద్యార్థిలోకాన్ని ఉద్దేశించి ప్రసంగించే విధంగా కార్యక్రమాలు నిర్వహించారు. జనతాదళ్‌లో చేరి విద్యార్థి జనతాదళ్ రాష్ట్ర అధ్యక్షునిగా కొనసాగారు. శ్రీ బాబుల్ రెడ్డి, శ్రీ జైపాల్ రెడ్డిలతో సాన్నిహిత్యాన్ని కొనసాగించారు. రాష్ట్రంలో నక్సలైట్లు కొనసాగించిన దమనకాండకు, అకృత్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేశారు. తర్వాత బిజెపిలో చేరి శ్రీ చెన్నమనేని విద్యాసాగర్ రావుకి సన్నిహితంగా ఉంటూ రాష్ట్ర లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్‌గా పని చేశారు. శ్రీ అరుణ్ జైట్లీ, శ్రీ అరుణ్ శౌరి,శ్రీమతి సుష్మాస్వరాజ్‌లను ఆహ్వానించి న్యాయవాదులను ఉద్దేశించి ప్రసంగించే విధంగా కార్యక్రమాలు రచించారు.

న్యాయవాదిగా కొనసాగుతూ బార్ అసోసియేషన్‌కు జరిగిన ఎన్నికల్లో విజయం సాధించారు. ప్రధాన కార్యదర్శిగా, అధ్యక్షుడిగా కొనసాగారు. ప్రముఖ క్రిమినల్ న్యాయవాదిగా పేరు గడించారు. న్యాయవాదిగా ఉంటూ వీరు అవినీతికి వ్యతిరేకంగా చేసిన పోరాటాలు ఎంతో మంది అపరాధులను కోర్టు ముందు నిలబెట్టారు. శ్రీ కేసిఆర్‌గారు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చేసిన పోరాటంలో చురుకైన పాత్ర నిర్వహించారు. న్యాయవాదుల జేఏసి కన్వీనర్‌గా కొనసాగుతూ రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాన్ని నిర్మించారు. వివిధ టివీ డిబెట్‌లలో పాల్గొని ఆంధ్ర ఆధిపత్యాన్ని ఎండగట్టారు. అరెస్టు అయిన ఉద్యమ నాయకుల తరపున పోరాడారు. ప్రత్యేక ఉద్యమాల్లో పాల్గొని అనేక కేసులను ఎదుర్కొన్నారు. మిలియన్ మార్చ్ సందర్భంగా అరెస్ట్ చేసి అప్పటి ముఖ్యమంత్రి శ్రీ కొణిజెట్టి రోశయ్య ప్రభుత్వం వీరిని జైలుకు పంపించింది.

తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు రాజీనామా చేసి ఉప ఎన్నికలు వచ్చినప్పుడు వారి గెలుపునకు న్యాయవాదులతో కలిసి కృషి చేశారు. నిజామాబాద్ ఉప ఎన్నిక సందర్భంగా వేలాది న్యాయవాదులతో పాల్గొని అప్పటి కాంగ్రెస్ నాయకుడు శ్రీ డి. శ్రీనివాస్‌ను ఓడించడంలో ముఖ్యపాత్ర నిర్వహించారు.

తెలంగాణ రాష్ట్ర సమితి ముఖ్య నాయకులతో సాన్నిహిత్యంగా ఉంటూ తెలంగాణ ఉద్యమాన్ని నీరుగార్చే ప్రయత్నంలో అవాకులు, చెవాకులు వ్రాసిన పత్రికలపై డిఫమేషన్ కేసులు వేశారు. శ్రీ కృష్ణకమిటీకి తప్పుడు నివేదికనిచ్చి తెలంగాణ ఆత్మగౌరవానికి భంగం కలిగించే విధంగా మాట్లాడిన 16 మంది సీమాంధ్ర మంత్రులపై క్రిమినల్ కేసులు వేశారు. హైకోర్టు కేంద్రంగా కొనసాగిన ఉద్యమంలో చురుకైన పాత్ర నిర్వహించారు.

*రాష్ట్రం సిద్ధించిన తర్వాత ప్రత్యేక హైకోర్టు సాధన కోసం పోరాటం చేశారు. అవినీతి న్యాయమూర్తులకు వ్యతిరేకంగా పోరాటం చేసి వారిని చట్టం ముందు దోషులుగా నిలబెట్టారు. తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ కల్వకుంట్ల చంద్ర శేఖర్‌రావు అనేక సందర్భాలలో శ్రీరంగారావు చేసిన పోరాటాన్ని గుర్తించి సముచిత స్థానం ఇవ్వడానికి సంసిద్ధతను వ్యక్తం చేశారు. అక్టోబర్ 24వ తేదీన వీరిని తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి ఛైర్మెన్ (టిఎస్ఇఆర్సి)గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వీరి పదవీ కాలం 5 సంవత్సరాలు. వీరు అక్టోబర్ 30, 2019న పదవీ బాధ్యతలు స్వీకరించారు. తనపై నమ్మకం ఉంచి గౌరవ ప్రదమైన పెద్ద బాధ్యతను అప్పగించిన రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.*

సీమాంధ్ర ప్రభుత్వ హయాంలో కొన సాగిన అవినీతిని వెలికి తీసి ప్రముఖ న్యాయవాది, ఉద్యమకారుడు శ్రీ గంద్ర మోహన్ రావు గారితో కలిసి అనేక కేసులు వేయడం ద్వారా వేలాది కోట్ల ప్రభుత్వ ఆస్తులను కాపాడడం జరిగింది. రాష్ట్రం సిద్ధించిన తర్వాత ప్రత్యేక హైకోర్టు సాధన కోసం పోరాటం చేశారు. అవినీతి న్యాయ మూర్తులకు వ్యతిరేకంగా పోరాటం చేసి వారిని చట్టం ముందు దోషులుగా నిల బెట్టారు. తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్య మంత్రివర్యులు శ్రీ కల్వకుంట్ల చంద్ర శేఖర్‌రావు అనేక సందర్భాలలో శ్రీ రంగా రావు చేసిన పోరాటాన్ని గుర్తించి సముచిత స్థానం ఇవ్వడానికి సంసిద్ధతను వ్యక్తం చేశారు. అక్టోబర్ 24వ తేదీన వీరిని తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి ఛైర్మెన్ (టిఎస్ఇఆర్‌సి)గా నియ మిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వీరి పదవీ కాలం 5 సంవత్సరాలు. వీరు అక్టోబర్ 30, 2019న పదవీ బాధ్యతలు స్వీకరిం చారు. తనపై నమ్మకం ఉంచి గౌరవ ప్రదమైన పెద్ద బాధ్యతను అప్పగించిన రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఆ పదవీ బాధ్య తను సక్రమంగా, సమర్ధవంతంగా నిర్వ హించడానికి కృషి చేస్తానని శ్రీ రంగా రావు తెలిపారు.

వీరి భార్య వాణిశ్రీ వీరికే చేదోడు వాదోడుగా నిలిచారు. వీరికి ఇద్దరు కుమా ర్తెలు. ఈ సంవత్సరం జూన్ 23న పెద్ద మ్మాయి యశస్విని వివాహం కోరపల్లి గ్రామానికి చెందిన శ్రీ పోల్సాని శ్రీవాస్తవ్ తో జరిగింది. వీరు అమెరికాలో స్థిరప డ్డారు. వీరి చిన్న కుమార్తె శ్రీజని ఎంబి బిఎస్ పూర్తి చేసుకొని ప్రస్తుతం ఇంటర్న్ షిప్ చేస్తుంది. శ్రీ రంగారావుకు ఇద్దరు అన్నయ్యలు శ్రీ ప్రభాకర్ రావు, శ్రీ వెంకట్ రావు, ముగ్గురు అక్కలు శ్రీమతి వెన్న మనేని స్వరాజ్యం, శ్రీమతి బోయినపల్లి అరుణ, శ్రీమతి పీచర శోభలున్నారు.

శ్రీ తన్నీరు గోపాల్ రావు, రాజమ్మ గారి కుటుంబ సభ్యులు కీ.శే.లైన వారి పేరున శ్రీ తన్నీరు రాజమ్మ గోపాల్ రావు సేవట్రస్ట్‌ను ఏర్పాటు చేసి పోతు గల్ గ్రామంలో అనేక సేవా కార్యక్ర మాలు నిర్వహిస్తున్నారు.

తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియం త్రణ మండలి ఛైర్మెన్‌గా నియమితులైన శ్రీ తన్నీరు రంగారావుకి అఖిల భారత వెలమ సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ పూస్కూరు శ్రీకాంత్ రావు, కోశాధి కారి శ్రీ తన్నీరు బాపురావు, కార్యవర్గం అభి నందనలు తెలియజేసింది. •

## కరీంనగర్ పద్మనాయక వెలమ సంఘం ఆధ్వర్యంలో ...

# వినాయక చవితి వేడుకలు



పద్మనాయక వెలమ సంఘం కరీం నగర్ వారి ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా వృద్ధాశ్రమము ఇరు కుల్లలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. అత్యంత భక్తి ప్రప త్తులతో 9 రోజులు, ఉదయం సాయంత్రం పూజా కార్యక్రమము నిర్వహించి భజనా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం ప్రసాదాలు పంపిణీ చేశారు.

ఆ గణనాథుడి కృప వలన వెలమ బంధుమిత్రులందరికీ ఆయురారో గ్యాలు, సిరిసంపదలు సిద్ధించాలని వేడు కున్నట్లు ప్రధాన కార్యదర్శి శ్రీ బల్మూరి ప్రసాద్ రావు తెలిపారు.

నిమజ్జనము రోజు ఆ గణనాథునికి అత్యంత వైభవంగా పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో పద్మనాయక వెలమ సంఘం కరీంనగర్ కార్యవర్గం, సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొ న్నారు. తొమ్మిది రోజుల పూజానంతరం నిమజ్జనం కార్యక్రమంలో భాగంగా గణే షున్ని గంగమ్మ ఒడిలోకి సాగనంపి వీడ్కోలు పలుకడం జరిగింది.

– బల్మూరి ప్రసాద్ రావు

## కరీంనగర్ పద్మనాయక వెలమ సంఘం ఆధ్వర్యంలో

# ఘనంగా బతుకమ్మ వేడుక, శమీపూజ



పద్మనాయక వెలమ సంఘం కరీంనగర్ వారి ఆధ్వర్యంలో మన తెలంగాణలో అత్యంత వైభవంగా నిర్వహించే బతుకమ్మ పండుగ, కోలాటము, దాండియా 9 దినములు ఘనంగా నిర్వహించబడినది. ప్రతి దినము రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలు కన్నుల విందు చేశాయి. కార్యక్రమంలో పాల్గొన్న స్త్రీలకు ప్రతి దినము ఒక రకము అల్పాహార విందు సమకూర్చటమైనది. సుమారు రెండు వందల మంది స్త్రీలు చివరి రోజు కార్యక్రమంలో పాల్గొన్నారు. అందంగా తీర్చిదిద్దిన బతుకమ్మలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు మరియు కన్సొలేషన్ బహుమతులు ప్రధానము చేయడం జరిగింది.

**విజయ దశమి సందర్భంగా శమీపూజ:** దుర్గామాత పూజ, ఆయుధ పూజ ఘనంగా నిర్వహించడం జరిగినది. వెలమ బంధువులు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పూజారి వెంకన్న అయ్యగారు అత్యంత వైభవంగా దుర్గామాత పూజ గావించినారు. పాలక వర్గం భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు శ్రీ బోయినపల్లి వినోద్ కుమార్, అఖిల భారత వెలమ సంఘం మాజీ అధ్యక్షులు శ్రీ చల్మెడ లక్ష్మీ నర్సింహారావు, మాజీ మంత్రి వర్యులు శ్రీ చల్మెడ ఆనంద రావు, పద్మనాయక వెలమ సంఘం మాజీ అధ్యక్షులు శ్రీ రేగులపాటి పాపారావు, కరీంనగర్ సంఘ పాలక వర్గం శ్రీ జువ్వాడి రంగా రావు, శ్రీ బల్మూరి ప్రసాద రావు, శ్రీ గంద్ర కమలాకర్ రావు, శ్రీ బుద్దినేని గోపాల్ రావులతో పాటు కార్యవర్గ సభ్యులు మరియు వెలమ బంధుమిత్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

– బల్మూరి ప్రసాద రావు



KONNECT
IMAGING & DIAGNOSTICS
*Know Yourself Better*

www.konnectdiagnostics.com
040-29-555-444, 7993-555-444
konnectdiagnostics@yahoo.com
1st & 2nd Floor, NCL Shankari Complex, Petbasheerabad,
Opp : RTA Office, Komapally, Hyderabad - 500 014





Inaugurated by

**Shri. Joginipally Santosh Kumar Garu**

Hon'ble Member of Parliament



KONNECT
IMAGING & DIAGNOSTICS
*Know Yourself Better*

www.konnectdiagnostics.com
040-29-555-444, 7993-555-444
konnectdiagnostics@yahoo.com
1st & 2nd Floor, NCL Shankari Complex, Petbasheerabad,
Opp : RTA Office, Komapally, Hyderabad - 500 014









# టిటిడి పాలక మండలిలో శ్రీ జూపల్లి రామేశ్వర్ రావు

రాష్ట్రంలోని అతి పెద్ద పారిశ్రామిక వేత్తల్లో ఒకరుగా గుర్తింపబడిన డా॥ జూపల్లి రామేశ్వర్ రావు ఆధ్యాత్మిక సేవలను గుర్తించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంపిక చేసిన తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులుగా ఉండి సేవలందించవలసిందిగా బాధ్యతలు అప్పగించింది.

ప్రతి ఉదయం దాదాపు 2-3 గంటలు పూర్తి భక్తిభావంతో పూజను నిర్వహించడమే కాకుండా ఎంతో కాలం నుంచి శ్రీమన్నారాయణునికి సంబంధించిన వివిధ కార్యక్రమాలు ఏర్పాటు చేయించి ఎందరో భక్తులు అందులో పాల్గొనేందుకు తగిన ఏర్పాట్లు చేస్తూ తరిస్తున్నారు. అంతేకాకుండా శ్రీశ్రీశ్రీ త్రిదండి రామానుజ చినజీయర్ స్వామి వారి ట్రస్ట్ ద్వారా సామాజిక, ఆధ్యాత్మిక సేవలు నిర్వహిస్తున్నారు. శ్రీ రామేశ్వర్ రావు నిర్వహిస్తున్న ధార్మిక కార్యాలను మెచ్చిన తిరుపతి వెంకటేశ్వర స్వామి తన సన్నిధిలో కూడా సేవలు అందించి తరించమని ఆశీర్వదించాడని భావించవచ్చు.

ఒక మారుమూల గ్రామంలోని వ్యవసాయ కుటుంబంలో జన్మించి సిన్సియర్‌గా చదువుకొని బిఎస్‌సిలో చేరినా, సాధారణ డిగ్రీ కాకుండా తనకంటూ ఓ ప్రత్యేకత ఉండాలన్న ఆశయంతో హోమియోపతి కోర్సులో చేరి అది పూర్తి చేసి హోమియో డాక్టర్ అనిపించుకున్నాడు. డాక్టర్‌గా ప్రాక్టీస్ చేస్తుండగానే ఒక మిత్రుడి ద్వారా 'రియల్ ఎస్టేట్' వ్యాపారం పరిచయమై అందులోకి అడుగేయడం జరిగింది. తన వృత్తి డాక్టర్ అయినా ఇంచుమించు 40 ఏళ్ల క్రితం పరిచయమైన ఈ వ్యాపారరంగంలో మంచి అనుభవాన్ని సంపాదించి ఒక బిల్డర్‌గా ఎదిగి "మై హోమ్ కన్‌స్ట్రక్షన్స్" పేరున ఎన్నో నిర్మాణాలు చేపట్టి మంచి బిల్డర్‌గా గుర్తింపు పొందారు. అంతే కాకుండా ఒక వైపు స్థిరాస్తి వ్యాపారం చేస్తూనే మరోవైపు నల్లగొండ జిల్లాలో సిమెంట్ పరిశ్రమను స్థాపించారు.



ఎవరు ఏ రంగాన్ని ఎన్నుకొన్నా తమ పై తమకు పూర్తి నమ్మకముంటే విజయం వీరిదే అవుతుందన్న దాన్ని పూర్తిగా నమ్మే ఈ డాక్టర్ సిమెంట్ కంపెనీలో నష్టాన్ని చవిచూసినా వదలని పట్టుదలతో తిరిగి లాభాల వైపు మళ్లించగలిగాడు.

స్థిరాస్తి వ్యాపారం చేస్తూ సిమెంట్ పరిశ్రమను నెలకొల్పి వేల మందికి ఉద్యోగ కల్పన చేసి జీవన దెరువు చూపెట్టగలి గారు. స్థిరాస్తి వ్యాపారంలో బిజిగా ఉన్నా చదివిన చదువుకు న్యాయం చేయాలన్న ఉద్దేశంతో జీయర్ స్వామి ఆశ్రమ ఆవర ణలో ఒక హోమియో హాస్పిటల్ నిర్మింప జేసి స్వామివారి ఆధ్వర్యంలో ఉచిత సేవలు అందిస్తున్నారు.

ఎవరు ఏ పని చేయదలచుకున్నా, దానిపై నమ్మకం పట్టుదల, నిజాయితీ లతో చేస్తే ఎటువంటి కష్ట సాధ్యమైన దయినా విజయం వారివెంటే ఉంటుం దన్న నానుడిని నమ్మకంతో ఆచరిస్తూ ముందుకు వెళ్లే ఈ బిజినెస్ మ్యాగ్నేట్ తన కష్టమర్లను సంతృప్తి పరచడమే తన బాధ్యతగా భావిస్తాడని అంటారు.

"మై హోమ్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్" అధినేతగా పిలువబడుతున్న ఈ రావు గారు అన్ని రాజకీయ పార్టీల వారితో సత్సంబంధాలు కలిగి ఉండి అందరూ ఇష్టపడే వ్యక్తిగా తన ప్రయాణాన్ని సాగి స్తున్నారు. నీతి నిజాయితీ, ఆధ్యాత్మిక చింతనలు తనకు పెద్ద పెట్టుబడులుగా సహకరిస్తు ప్రోత్సహిస్తున్నందువల్లనే తాను ఈనాడు ఈ స్థితికి చేరుకోగలిగా నని చెప్పుకొనే మనసున్న మారాజు ఈ రామేశ్వరుడు. భవిష్యత్తులో తనకిష్టమైన మరిన్ని మంచి బాధ్యతలు తనను వరి స్తాయని ఆశిద్దాం.

**- రేదిరా**

## మహబూబ్‌నగర్ జిల్లా వెలమ సంఘం

# నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం



సెప్టెంబర్ 15, 2019న మహ బూబ్‌నగర్ జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ జిల్లా వెలమ సంఘ సభ్యులు, వెలమ బంధుమిత్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అధ్యక్షునిగా శ్రీ పొనుగోటి సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా శ్రీ కొత్త శ్రీహరిరావు, కోశాధికారిగా శ్రీ కె. నాగేశ్వర్ రావు, ఉపాధ్యక్షులుగా శ్రీ ఎస్. రామ్మోహన్ రావు, శ్రీమతి ఆర్. శారద, శ్రీ సి. నిరంజన్ రావు, కార్య దర్శులుగా శ్రీ జూపల్లి మురళీధర్ రావు, శ్రీ వై. వెంకటేశ్వర్ రావు, శ్రీమతి ఎం. కవిత కార్యవర్గ సభ్యులుగా శ్రీ టి. వెంక టేశ్వర్ రావు, శ్రీ పి. రవికుమార్ రావు, శ్రీ జి. వెంకటేశ్వర్ రావు, శ్రీ బి. విష్ణు వర్ధన్ రావు, శ్రీ వి. నాగరాజా రావు, శ్రీ ఎస్. ఆంజనేయులు, శ్రీమతి పి. సౌధామిని, శ్రీమతి మాధురిలు ఎన్నికల అధికారి శ్రీ వి. రఘుపతి రావు సమక్షం లో పదవీ ప్రమాణ స్వీకారం చేశారు.

నూతనంగా పదవీ బాధ్యతలు చేప ట్టిన ఈ కార్యవర్గానికి అఖిల భారత వెలమ సంఘం, వెలమ వైజయంతి తమ అభినందనలు తెలిపుతుంది. అలాగే వీరి హయాంలో మహబూబ్ నగర్ జిల్లా వెలమ సంఘం సంక్షేమా భివృద్ధిలో పురోగతి సాధించాలని ఆకా క్షిస్తుంది. •





సి.అన్నారావు

### తిరుపతి వెలమ సంఘం వారి ఆధ్వర్యంలో....

# స్వర్గీయ చెలికాని అన్నారావు 112వ జయంతి వేడుకలు

**డా॥** చెలికాని అన్నారావు నాటి ఆంధ్రప్రదేశ్ వెలమ సంఘానికి వ్యవస్థాపకులే కాకుండా 1974 నుండి 79 వరకు అధ్యక్షులుగా కూడా సేవలందించారు. 1949-64 వరకు మొదటి తిరుమల తిరుపతి దేవస్థానం కార్యనిర్వాహణాధికారిగా సేవలందించిన వీరు తర్వాత 1974-79 మధ్య రెండు పర్యాయాలు టిటిడి పాలక మండలి అధ్యక్షులుగా ఉన్నారు. గతంలో వారి శతజయంతిని పురస్కరించుకొని వారు అందించిన సేవలకు గుర్తుగా తిరుపతి ఖాదీ కాలనీ సర్కిల్‌లో 9 అడుగుల భారీ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. 1999 ఆగష్టు 20న వారు పరమపదముకేగినారు. పరమపదం వరకు వారు జీవితంలో ఏనాడు మంచాన పడలేదు. చివరి 15సంవత్సరాలు విగ్రహ ప్రతిష్ట జరిగిన సర్కిల్‌కు దగ్గరలో స్వంత ఇల్లు కట్టుకొని వారి శ్రీమతితో ఉన్నారు. విగ్రహప్రతిష్ఠానంతరం ఈ సర్కిల్‌కు అన్నారావు సర్కిల్‌గా నామకరణం చేశారు. దేవస్థానాల పరిపాలనకు అద్వితీయమైన ఒరవడి తెచ్చిన స్వర్గీయ అన్నారావు 1908 సెప్టెంబర్ 8వ తేదీన బొబ్బిలిలో జన్మించారు. ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా పనిచేసిన బొబ్బిలి రాజావారి మేనల్లుడీయన. మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజీ నుండి పట్టభద్రులయిన శ్రీ అన్నారావు సహాధ్యయులలో చాలా మంది ప్రజాజీవితంలో పేరు ప్రతిష్టలార్జించుకొన్న హేమాహేమిలున్నారు. పట్టా పుచ్చుకున్నాక రెండుమూడేళ్ళు బొంబాయిలోని లక్ష్మిరంగం కాపర్‌మైన్స్‌లోనూ, మద్రాస్‌లోని కమర్షియల్ కార్పోరేషన్‌లోనూ, న్యూస్‌టైమ్ అనే ఇంగ్లీష్ దినపత్రికకు మేనేజింగ్ ఎడిటర్‌గానూ పని చేశారు. 1933లో దేవాదాయ బోర్డు స్వాధీనంలోకి కొత్తగా వచ్చిన తిరుమల తిరుపతి దేవస్థానపు కమీషనర్‌కు



పర్సనల్ సెక్రటరీగాను, పేష్కారుగాను పదవిని చేపట్టినారు. అప్పటికి వారు అధిష్ఠించిన పదవుల కంటే కొంత చిన్న హోదా అయినా, వారు వెంకటేశ్వర స్వామి పట్లగల భక్తి భావంతో ఈ ఉద్యోగంలో చేరారు. అదే వారి జీవితంలో కీలకమైన మలుపు అయింది. సుప్రసిద్ధులైన కమీషనర్ల సాన్నిధ్యంలో 16 సంవత్సరాలు అకుంఠిత దీక్షతో, అలుపెరుగని శ్రమతో పాలనా మెలకువలను వంటబట్టించుకున్న వారి ప్రతిభను గుర్తించి అన్నారావుగారిని కమీషనర్‌గా, ముఖ్య నిర్వాహకులుగా ప్రభుత్వం నియమించింది. 1949లో వారి నిర్వహణ సామర్థ్యం వలన టిటిడి వార్షికాదాయం 1933లో 10 లక్షలుగా ఉండేది. వీరి హయాంలో అది మూడు కోట్లకు పెరిగింది. వారు నెలకొల్పిన విధానాల వల్ల 1979 నాటికి ఆదాయం 15 కోట్లకు పెరిగింది. 2005 నాటికి 673 కోట్లకు సంవత్సరాదాయం పెరిగింది. ఇదిగాక 10 వేల తులాల బంగారం, గోల్డ్ బాండ్సులో రిజర్వుగా ఉంది.

ప్రస్తుతం గోవిందరాజులు గుడిగా పిలువబడే ఆలయంలో శతాబ్దాలుగా మూతబడి ఉన్న ముఖ్య దేవత రుక్మిణీ సత్యభామ సహిత పార్థసారథి స్వామి విగ్రహాలున్న ఆలయ తలుపులు తెరిపించి,ఆలయపు బయటి గోడలను పడగొట్టి పూజాధికాలను ప్రారంభింపజేశారు. ఆ విగ్రహాలలో ఏదో లోపమున్నదనీ, ఆ ఆలయాన్నీ తెరవడం అరిష్టదాయకమని కొందరు వెనక్కి లాగినా, వెనుకాడక ఆ ఆలయాన్ని శ్రీ అన్నారావు సాహసోపేతంగా తెరిపించారు.

తిరుమలలో కాటేజీ స్కీమును రూపొందించి యాత్రికులకు వసతి సౌకర్యం విస్తృతం చేశారు. ఇటువంటి ముందుచూపు, విజ్ఞతకల స్కీము మిగిలిన దేవాలయాలకు మార్గదర్శకమై దేశపు నలుమూలల వ్యాపించింది. శ్రీ వెంకటేశ్వర సుప్రభాతానికి ప్రాధాన్యతను అనూహ్యంగా పెంచి, క్యాసెట్లను పుస్తకాలను అందజేసి స్వామిని అర్చించేవారికి సులభసాధనాన్ని వీరు చేకూర్చినారు. మరియే ఇతర దైవానికి సుప్రభాతం ఇంత ప్రసిద్ధం కాలేదు. ప్రసాదాల తయారీలోను, లడ్డును తయారు చేయుటలోగాని ఒక్క పైసా వృధా కాకుండా లెక్కలు వేసే కట్టుబాట్లు చేశారు. ఆర్జిత సేవలను విస్తృతం చేసి పూవుల నుండి మధువును సేకరించే భృంగం వలె ధనవంతుల నుండి స్వామి వారికి ధనం సేకరించేవారు.

భక్తులకు సౌకర్యాలను ఏర్పర్చుటలో వారు సదా అనురక్తులుగా ఉండేవారు. తిరుమలకు మొదటి రోడ్డును వేయించారు. క్యూ పద్ధతిలో తొక్కిసలాట లేకుండా ఎల్లరకూ దర్శనం అయ్యే ఏర్పాటు చేయించారు. అర్జిత సేవలన్నీ ఉన్నా సామాన్యుని ధర్మదర్శనానికి అంతరాయం కలుగకుండా సమయం కేటాయించారు. 1964లో వారు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పదవినుండి విరమించినప్పుడు శ్రీ రాజగోపాలాచారి, శ్రీ సి.పి. రామస్వామి అయ్యర్‌లు శ్రీ అన్నారావు సేవలను ప్రశంసిస్తూ ఉత్తరాలు రాశారు. వారి దేవాలయ పరిపాలనానుభవాన్ని తిరిగి తిరుమల తిరుపతి దేవస్థానం వారు మేనేజ్‌మెంట్ బోర్డు అధ్యక్షులుగా 1974న నియమించి 1979 వరకు వినియోగించుకున్నారు. తిరుమల బస్సు సర్వీసులను రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు అప్పగించారు. దేశంలోని అనేక ప్రసిద్ధ దేవాలయాలకు సలహాలనివ్వడానికి వారిని ఆహ్వానించేవారు. ఉత్తరప్రదేశ్ దేవాలయాల నిర్వహణకు పథకాలు తయారు చేసి ఇచ్చారు. వెంకటేశ్వర స్వామి వారి ఆలయాలను దేశంలోనూ, విదేశాలలోనూ నిర్మించడానికి తోడ్పడ్డారు.

దేవస్థానాలకు గల విశాల స్థలాలను, అశేష సంపదను యాత్రికుల సౌకర్యాలను పెంచుటకే గాక అనేక సంస్థలను స్థాపించడానికి వారు కారకులు. ముఖ్యంగా విద్యావ్యాప్తి కొరకు 1939లో ఒరియంటల్ రిసెర్చ్ ఇనిస్టిట్యూట్‌ను, 1945లో పురుషులకు, స్త్రీలకు విడివిడిగా రెండు కళాశాలలను, 1959లో సంగీత నృత్య కళాశాలను, 1962లో పశువైద్య



కళాశాలనూ, 1964లో వ్యవసాయ కళాశాలను, ఒక పాలిటెక్నిక్, మూగ చెవిటి పిల్లలకు పాఠశాలలను స్థాపించడంలో వారు కీలకపాత్ర పోషించారు. శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం తిరుపతిలో వెలయుటకు వారు దోహదం చేశారు. ప్రస్తుతం సూపర్ స్పెషాలిటీస్ హాస్పిటల్ గా ఎదిగిన రూయా ఆసుపత్రిని, మెడికల్ కాలేజ్ స్థాపించడానికి వీరు ముఖ్య కారకులు. డీమ్డ్ యూనివర్సిటీగా రూపొందిన కేంద్రీయ సంస్కృత విద్యాపీఠాన్ని తిరుపతికి రప్పించింది వీరే. వారి విద్యారంగ కృషిని గుర్తించి ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర, మద్రాసు యూనివర్సిటీలలోనూ, కేంద్రీయ సంస్కృత విద్యాపీఠంలోనూ సెనెట్, లేక గవర్నింగ్ బాడీలలో సభ్యునిగా నియమించారు. తిరుపతిలోనే గాక వెలుపల కూడా విద్యావ్యాప్తికి వారి తోడ్పాటు లభించింది. ఢిల్లీలో శ్రీ వెంకటేశ్వర కాలేజీ స్థాపించడానికి ముఖ్య కారకులు వీరే.

ఇవేగాక అనేక ఇతర సంస్థలను కూడా వీరు ప్రోత్సహించారు. కుష్ఠురోగులకు ఆసుపత్రి, పునరావాస గృహాలు, దేవస్థానం కో ఆపరేటీవ్ స్టోర్స్, ఎంప్లాయిస్ కో ఆపరేటీవ్ బ్యాంకు స్థాపించారు. చిత్తూరు జిల్లా పాల సహకార సంఘంలో డైరెక్టర్‌గా, రైల్వే సలహా సంఘాలలో రాష్ట్ర, దేశ స్థాయిలలో సభ్యులుగా, టూరిజం డెవలప్‌మెంట్ కౌన్సిల్ మెంబర్‌గా, పుదుచ్చేరీ, పూరీ, భద్రినాథ్, వారణాసి, వైష్ణవీదేవి, మైసూరుల దేవాలయాల ట్రస్టులలో సలహాదారుడుగా పనిచేశారు.

మద్రాస్‌లోని గుగార్స్ సంస్థకు ఛైర్మెన్‌గా ఉంటూ వారి వ్యాపార విస్తరణకు ఎంతో దోహదం చేశారు. ప్రవాస భారతీయులు స్వదేశానికి వచ్చినప్పుడు వారికి పర్యటనా సదుపాయాలు చేయటానికి ట్రావెలర్స్ క్లబ్‌ను స్థాపించి నాయకత్వం వహించారు. హిందుస్థాన్ ఎస్సెక్టిసైడ్స్‌కు డైరెక్టర్‌గా పని చేశారు.

తిరుమలలో నిరందించే గోగర్భం, ఆకాశ గంగ డ్యాముల నిర్మాణం, తిరుమల శ్రీవారి ఆనందనిలయానికి బంగారు పూత వేయించడం, తిరుమలలో యాత్రికుల తలనీలాలు సమర్పించుకోడానికి కళ్యాణకట్ట, పురోహిత సంఘాలు స్థాపించడం లాంటి మహోన్నతమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ఘనత అన్నారావుదే అనడంలో అతిశయోక్తి లేదు.

ప్రత్యేకాంధ్ర ఏర్పాటైన తర్వాత కొందరు రాజకీయ పెద్దలు తిరుపతిని రాష్ట్ర రాజధానిగా ప్రతిపాదిస్తే శ్రీ అన్నారావు నిర్ద్వంద్వంగా ఆ ప్రతిపాదనను తోసిపుచ్చి పుణ్యక్షేత్రంలో ఒక వెంకటేశ్వర స్వామిని తప్ప ఇతర రాజకీయ దేవుళ్ళను పూజించడానికి వీలులేదని ఖరాఖండిగా అప్పటి రాష్ట్ర అధిపతులకు చెప్పిన ఆయన ముక్కుసూటితనం బాధ కలిగించి ఉండవచ్చును గాని అది తిరుపతికి ఎంతో మేలు చేసింది.

తిరుపతి పట్టణ అభివృద్ధికి బీజం వేసి, నీరుపోసి, ఎరువువేసి మహావృక్షంగా మలిచి ఆనందాన్ని అనుభవించిన సేవా తత్పరుడు, నిరంతర కార్యపరాయణుడు శ్రీ అన్నారావు తిరుపతి కోసం ఎంతో శ్రమించారు. తాను నమ్మిన దేవుని కోసం ఇంత సేవ చేసిన వ్యక్తి మరొకరు ఉండరంటే అతిశయోక్తి కాదు.

కలియుగ దైవమైన శ్రీ వెంకటేశ్వరుని వైభవం వెనుక శ్రీ అన్నారావు కృషి ఎంతో ఉంది. ప్రతి ఇంటా నిత్య పారాయణంలా మారిన గోవిందుని సుప్రభాతం ప్రచారంలో ఆయన సంకల్పముంది. తిరుపతిలో విశ్వవిద్యాలయాల ఏర్పాటులో ఆయన భూమిక చెప్పుకోదగ్గది. శ్రీ వెంకటేశ్వర స్వామి తన భక్తుడైన శ్రీ అన్నారావుచే ఇన్ని సేవలందించుకొని 20-8-1999వ తేదీన తన 99వ ఏటా డా॥ అన్నారావుగారిని తన సాన్నిధ్యానికి పిలిపించుకున్నారు. ఇట్టి సేవాదురంధరుడైన డా॥ అన్నారావు గారి నిలువెత్తు కంచు విగ్రహం తిరుపతి పటణంలో స్థాపించడం వారందించిన సేవలకు నిదర్శనం.

శ్రీ చెలికాని అన్నారావుగారు 1929 లో రాజవంశానికి చెందిన పార్థసారథి రాయనిం గారి కుమార్తె అనసూయా దేవిని వివాహమాడారు.

## దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మిక సంఘ ఎన్నికల్లో విజయం సాధించిన...

# శ్రీ పూస్కూరు రామ్మోహన్ రావు



అక్టోబర్ 15, 2019 మంగళవారం రోజున జరిగిన దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మిక సంఘం అధ్యక్ష ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ బలపర్చిన శ్రీ పూస్కూరు రామ్మోహన్ రావు తన సమీప ప్రత్యర్థిపై 61 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.

ఈ సందర్భంగా శ్రీ రామ్మోహన్ రావు ప్రసంగిస్తూ దేవాపూర్ ఒరియంట్ సిమెంట్ ఫ్యాక్టరీ ఎన్నికల్లో అధ్యక్షునిగా గెలిపించినందుకు కార్మిక సోదరులకు అలాగే టిఆర్ఎస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్మికులకు ఎల్లప్పుడు తాను అందుబాటులో ఉండి వారి యొక్క సమస్యలు తెలుసుకొని సత్వరం దేవాపూర్ సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యంతో మాట్లాడి పరిష్కరిస్తానని తెలిపారు.

దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మిక సంఘం అధ్యక్షులుగా విజయం సాధించిన శ్రీ పూస్కూరు రామ్మోహన్ రావుకు ఐవా కార్యవర్గం, వెలమ వైజయంతి శుభాభినందనలు తెలిపింది. •

AIVA వారు నిర్మించిన
పాలెపు ఆండాళమ్మ - రాజేశ్వర్ రావు
వెలమ చౌల్ట్రీ, వేములవాడలో



A/C మరియు
NON A/C రూముల
వసతి సౌకర్యం
అందుబాటులో ఉంది.



సంప్రదించాల్సిన నెం: 9949464262, 9948638373, 9989121234
అఖిల భారత వెలమ సంఘం
హిమాయత్‌నగర్, హైదరాబాద్, ఫోన్ నెం : 040-27637694

# ఇంగ్లీషులో రాబోతున్న పద్మనాయక వెలమ చరిత్ర



గత 30 సంవత్సరాల పైగా పద్మనాయక వెలమ చరిత్ర గురించి పరిశోధనలు చేస్తున్న డా॥ పేరాల సుధాకర్ రావు గారి కలం నుంచి త్వరలో ఇంగ్లీషులో ఒక వెలమ చరిత్ర వెలుగులోకి రాబోవుచున్నది. ఇదే సంవత్సరం మార్చిలో బుచ్చినాయనగారి 'పద్మనాయక వైజయంతి' (వెలమ చరిత్ర) అన్న గ్రంథాన్ని కొన్ని సవరణలతో పునర్ముద్రణ గావింపజేసి విడుదల చేసిన విషయం పాఠకులకు విధితమే. అయితే అది విదేశాల్లో ఉంటున్న వారు కూడా ఇష్టంగా చదివి తెలుసుకోవాలన్న ఉద్దేశంతో ఇంగ్లీషులో అందరికీ అర్థమయ్యే రీతిలో వ్రాసి "హిస్టరీ ఆఫ్ తెలుగు కింగ్డమ్స్ ఆఫ్ రాచకొండ అండ్ దేవరకొండ" అన్న పేరున అందుబాటులోకి తేవాలన్న ప్రయత్నం జరుగుతున్నది.

అమెరికాలో ఎంతో బిజీగా ఉన్న డా॥ సుధాకర్ రావు పేరాల ఇండియాకు వచ్చి చరిత్రకు సంబంధించిన దుర్గాలు, కోటలు దర్శించాలన్న ఉద్దేశంతో రాచకొండ, దేవరకొండ, వరంగల్ పోర్ట్లను ప్రత్యక్షంగా కలియతిరిగి చరిత్రకు సంబంధించిన ఆధారాలున్న చిత్రాలను తీసుకోవడం జరిగింది.

తేది 6 అక్టోబర్ 2019న వెలమ చరిత్రపై ఆసక్తి ఉన్నటువంటి కొందరు ప్రముఖులను, అభిమానులను ఆహ్వానించి ఉస్మానియా యూనివర్సిటీ గెస్ట్ హౌజ్ హాల్‌లో ఒక సెమినార్ ఏర్పాటు చేసి డా॥పేరాల పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. అందులో చరిత్రకు చెందిన ప్రతి పేజీని తిప్పేసి స్క్రీన్‌పైన విషదీకరించారు. అది విన్న వారికి ఒక మహాభారత కథను విన్నట్టుగా, యుద్ధాలకు దారి తీసిన సంఘటనలను కళ్లకు కట్టినట్టు చూపెట్టగలిగారు.

ఈ గ్రంథం ముద్రణ పూర్తి చేసుకున్న తర్వాత వివిధ ప్రాంతాల్లోని వెలమ సంఘాల సమావేశాల ద్వారా విడుదల చేయించి అందరికి అందుబాటులోకి తేవడానికి ప్రయత్నం జరగాలని డా॥ పేరాల సుధాకర్ రావు గారు కోరారు.

ఈ సమావేశంలో పూర్వ న్యాయమూర్తి శ్రీ ఉజ్జిని భాస్కర్ రావు, ఎస్.వి. వెటర్నరీ యూనివర్సిటీ పూర్వ వైస్ ఛాన్సలర్ ఆచార్య వేనేపల్లి ప్రభాకర్ రావు, ఉస్మానియా యూనివర్సిటీ పూర్వ ఉపకులపతి ఆచార్య తక్కళ్ళపల్లి తిరుపతి రావు, చాలాకాలం వెలమ వైజయంతి సంపాదక మండలి ఛైర్మెన్ (ఎడిటర్)గా వ్యవహరించిన శ్రీ తాండ్ర సుధాకర్ రావు, కొల్లాపురం సంస్థానాధీశులు శ్రీ ఆదిత్య లక్ష్మణరావు, వెలమ వైజయంతి దివాకర్ రావు, హైదరాబాద్ ఈస్ట్ వెలమ సంఘం అధ్యక్షులు శ్రీ జకిలేటి గోపాల్ రావు, ఉస్మానియా యూనివర్సిటీ నుండి ప్రొ. పి. పురుషోత్తమ రావు, ప్రొ. డి. మనోహర్ రావు, ప్రొ. జె. లక్ష్మినర్సింహా రావు, డా॥ పి వీరజారావు ఇంకా శ్రీ పొనుగోటి రత్నాకర్ రావు, డా॥ గౌతమ్ రావు, శ్రీ తూముల సోమేశ్వర్ రావు, శ్రీ తూముల రవీందర్ రావు, శ్రీ ఎన్ భాస్కర్ రావు, డా॥ వెంక టేశ్వర్ రావు, శ్రీ అన్నారావు తదితరులు డా॥ పేరాల సుధాకర్ రావు గారి సంకల్పాన్ని, ప్రయత్నాన్ని ప్రశంసించారు. ఈ సందర్భంగా డా॥ పేరాల గారిని సత్కరించి అభినందనలు తెలియజేశారు.

# మహిళామణులకు ఆదర్శము... అనిత




జలగం అనిత గిమ్మ గ్రామానికి చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయులైన శ్రీ జలగం భగవంత్ రావు, కమల దంపతులకు జులై 30,1976న ఆదిలాబాద్‌లో జన్మించారు. తండ్రి వృత్తిరీత్యా జైనథ్‌లో ఉండటం వలన ప్రాథమిక విద్య ప్రభుత్వ పాఠశాల జైనథ్‌లో జరిగింది. తర్వాత బదిలీ వలన సెకండరి విద్య ఆదిలాబాద్ ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో జరిగింది. చిన్నప్పటి నుండి అనితకు ఆటలంటే చాలా ఇష్టం. 9వ తరగతి నుండి జిల్లాస్థాయి అథిలెటిక్స్‌లో ప్రతిఏటా హైజంప్‌లో ప్రథమ స్థానం సంపాదించి జిల్లా తరఫున, రాష్ట్ర స్థాయి అథిలెటిక్స్ మీట్‌లలో హైదరాబాద్, విశాఖపట్నం, గుంటూరులలో పాల్గొంది. విజయవాడలో జరిగిన 16వ రాష్ట్ర స్థాయి అథిలెటిక్స్‌మీట్‌లో హైజంప్ విభాగంలో ద్వితీయ స్థానం సాధించినది. జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికైనది. వెనుకబడిన జిల్లా కావడం, మహిళలకు క్రీడలలో సరైన ప్రోత్సాహం లేక సరైన వసతులు, కోచింగ్ లేకపోవడం వలన తను క్రీడల వైపు నుండి దృష్టిని చదువు వైపుకు మల్చుకొని ఆదిలాబాద్ ప్రభుత్వ మహిళా కళాశాల బి.కాం డిస్టింక్షన్‌లో పాస్ అయి కళాశాల టాపర్‌గా నిలిచింది. అదేవిధంగా 3ఏళ్ళు వరుసగా కళాశాల వార్షికోత్సవ క్రీడలలో చాంపియన్‌షిప్ పొంది హాట్రిక్ సాధించి అప్పటి ఎస్పి శ్రీసంతోష్ మెహర, కలెక్టర్ శ్రీ సుకుమార్‌ల ప్రశంసలు అందుకున్నది.

తర్వాత ఎం.కాం ఎంట్రన్స్ ఓయూ పరిధిలో 48వ ర్యాంక్ సాధించి కోఠి ఉమెన్స్ కాలేజ్‌లో సీటు పొంది ఎం.కాం పూర్తిచేసి పోటీ పరీక్షలకు సిద్ధమవుటకు ఓయూ క్యాంపస్‌కు వెళ్ళుటకు ఎం.ఏ ఫిలాసఫీ ఎంట్రన్స్ వ్రాసి అందులో 17వ ర్యాంక్ యూనివర్సిటీలో సీటు సాధించి బ్యాంకు పరీక్షలకు శిక్షణ తీసుకున్నది. ఎంఏ ద్వితీయ సంవత్సరంలో ఆదిలాబాద్‌కు చెందిన గణిత ఉపాధ్యాయుడు శ్రీ సుకుమార్‌తో 2000లో వివాహం జరిగినది. అంతలోనే తాంసీ జూనియర్ కళాశాలలో కాంట్రాక్ట్ అధ్యాపకురాలిగా చేరి 2004 వరకు పనిచేసి 2005లో వదిలిపెట్టి బి.ఎడ్, ఎం.ఏ, ఇంగ్లీష్, ఎం.ఫిల్ పూర్తి చేసినది. తర్వాత డిఎస్‌సి ద్వారా స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగం పొంది ఇచ్చోడ మండలం బోరిగామలో 2009లో ప్రభుత్వ ఉద్యోగంలో చేరి అంతటితోనే ఆగకుండా యుజిసి సెట్‌లో అర్హత సాధించి జూనియర్ లెక్చరర్‌గా నియమితులై 4 నెలల వ్యవధిలోనే డిగ్రీ కాలేజ్ లెక్చరర్ టెస్ట్‌లో ఏపిపిఎస్‌సిలో రాష్ట్రస్థాయి ప్రథమ ర్యాంకు సాధించి ఆదిలాబాద్ ప్రభుత్వ బాలుర డిగ్రీ కళాశాలలో 2013 జనవరి 1న కామర్స్ సబ్జెక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా నియమితులైనారు. అంతటితో ఆగకుండా 2013 డిసెంబర్‌లో మహా రాష్ట్రలోని స్వామి రామానంద తీర్థ మరాట్వాడ యూనివర్సిటి పిహెచ్‌డి కై ప్రవేశం పొంది ఆదిలాబాద్ జిల్లాలో పంటభీమా పథకాల అమలుకై పరిశోధన చేసి పరిశోధన ఫలితాలను పుస్తక రూపంలో సమర్పించి 31 ఆగష్టు, 2019లో ఫైనల్ వైవాలో పిపిటి ప్రజెంట్ చేసి డాక్టరేట్ బిరుదుకు అర్హత సాధించి 23-9-2019న జరిగిన 22వ స్నాతకోత్సవంలో విసి ఉద్ధవ్ బోంస్లే, ముంబాయి ఐఐటి డైరెక్టర్ సుభాషిన్ చేతుల మీదుగా అత్యున్నత పిహెచ్‌డి పొందారు. శ్రీమతి అనిత ఆదిలాబాద్ జిల్లా పద్మనాయక వెలమ సంఘంలో ఇసి మెంబర్‌గా ఎన్నికైనారు.

శ్రీమతి అనిత డిగ్రీ చదువుతున్నప్పుడు కళాశాల విద్యార్థి సంఘం ఎన్నికలలో ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనారు. తన ప్రతి అడుగులో వీరి సోదరుడు శ్రీ జలగం రాజేశ్వర్ రావు స్ఫూర్తిగా నిలిచారు. శ్రీమతి అనిత వివాహానంతరం కూడా చదువును కొనసాగించుటకు భర్త శ్రీ సిరిపురం సుకుమార్ ప్రోత్సాహం ఎనలేనిది. ఈ దంపతులకు ఇద్దరు కుమారుల్లో పెద్దబ్బాయి విష్ణువర్ధన్ బిటెక్ చదువుతుండగా రెండవ కుమారుడు విశ్వవిక్రాంత్ 6వ తగరతి చదువుతున్నాడు.


**- జలగం భగవంత్ రావు**

# అంధుల అఖిల భారత సంఘాల సమాఖ్య కార్యదర్శిగా పొనుగోటి చొక్కారావు



అంధుల అఖిల భారత సంఘాల సమాఖ్య కార్యదర్శిగా డ్వాబ్ సంస్థ ప్రధాన కార్యదర్శి శ్రీ పొనుగోటి చొక్కారావు ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. ఢిల్లీలోని రోహిని జగన్ ఇనిస్టిట్యూట్‌లో నిర్వహించిన ఏఐ సిబీ సమావేశంలో సంస్థ వ్యవస్థాపక సభ్యులు శ్రీ చొక్కారావును కార్యదర్శిగా నామినేట్ చేయగా అధ్యక్ష, ప్రధాన కార్య దర్శులు ఏకే మిట్టల్, జేఎల్ కౌల్ ఏక గ్రీవంగా ఆమోదించారు. ఈ సంద ర్భంగా శ్రీ చొక్కారావు మాట్లాడుతూ డ్వాబ్ దాతల చేయూత కారణంగానే తాను ఈ స్థాయికి చేరానన్నారు. తన నియామకానికి సహకరించిన వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా ఏఐసిబీ జాతీయ కార్యవర్గ సభ్యులుగా స్వామినాయక్, మౌనిక ఎన్నికయ్యారు. ఆయన వెంట డ్వాబ్ సంస్థ కోశాధికారి శ్రీ పరమేశ్ దంప తులు, ప్రతినిధి బృందం ఉన్నది.

డ్వాబ్ ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాల్ 103వ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి అధికార ప్రతి నిధి శ్రీ రఘునందన్ రావు పండిట్ దీన్‌దయాల్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దీన్‌దయళ్ జీవిత విశేషాలను విద్యార్థు లకు వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పుల్లారావు ఆధ్వర్యంలో డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ రాఘవేంద్ర రెడ్డి మిత్రబృందం ఆర్థికసాయాన్ని అందిం చారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి ప్లాస్టిక్‌కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీ నూకల నర్సింహా రెడ్డి, శ్రీ గార్లపాటి జితేంద్రకుమార్, శ్రీ కర్నాటి విజయ్ కుమార్, శ్రీ శివ కుమార్, శ్రీ అలుగుబెల్లి పాపిరెడ్డి, శ్రీ పొనుగోటి చొక్కారావు తదితరులు పాల్గొన్నారు. •






## సహకార సంఘాల ఆశాజ్యోతి ...

# శ్రీ కొండూరు రవీందర్ రావు

శ్రీ కొండూరు రవీందర్ రావు కరీంనగర్ జిల్లా, సిరిసిల్లా తాలుకాలోని గజసింగవరమనే గ్రామంలో సంపన్న కుటుంబమైన కొండూరు వారి వారసులైన స్వర్గీయ కొండూరు రాజేశ్వర్‌రావు, శ్రీమతి కొండూరు మంగమ్మ దంపతుల ఏడుగురు సంతానంలో మూడవ పుత్రునిగా 11 జులై 1952న జన్మించారు. విద్యాభ్యాసము ప్రాథమిక స్థాయి నుండి పై చదువుల వరకు హైదరాబాద్ నందే జరిగింది. ప్రతిష్టాత్మకమైన ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి విజ్ఞానశాస్త్ర పట్టభద్రులై తదనంతరం కమ్యూనికేషన్ జర్నలిజం నందు పట్టా పుచ్చుకున్నారు.

ఆంగ్లేయుల పరిపాలనా కాలము నందు అనగా 1904లో పురుడు పోసుకున్న "సహకార సంఘాల" వ్యవస్థ గ్రామీణ ప్రజానీకము, చిన్న, సన్నకారు వ్యవసాయదారుల ఆర్థికావసరములు తీర్చుటకు ఏర్పడి పెరిగి కాలక్రమేన దేశవ్యాపితమైనది. పూర్వ కరీంనగర్ జిల్లాలోని 134 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో సింహభాగం అనగా 127 సంఘాలు కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకునకు అనుసంధానమై ఉన్నవి. ఈ సహకార సంఘాలు జిల్లా సహకార కేంద్రబ్యాంకు రైతులకు ఆర్థిక సేవలందించుటలో వీటి స్థితిగతులు వెలుగు నీడలు సమ్మిళితమైయుండేవి.

2005 నాటికి ఉన్న 200 వ్యవసాయ సహకార సంఘాలలో ఆయా పాలకవర్గముల, సిబ్బంది యొక్క పని తీరు అప్పుడప్పుడు, అక్కడక్కడ లోపభూయిష్టమగుట వలన168 సంఘాలు 45.53 కోట్ల నష్టాలతో కొట్టుమిట్టాడుతుండేవి. 41.78 కోట్ల మేర సభ్యులకిచ్చిన ఋణాలు వసూలు చేసుకొని అట్టి డబ్బును బ్యాంకునకు చెల్లించకుండా సంఘాలే వాడుకొనేవి. సంఘంలో పనిచేయు సిబ్బందికి జీతభత్యాలు చెల్లించుటకు అప్పు చేయాల్సిన పరిస్థితి.

సంఘాల మాతృ సంస్థ అయిన కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు కూడా 2005నాటికి నష్టాల్లో కూరుకొనిపోయి దాని మనుగడ డోలాయమానమై ఉండేది. బ్యాంకు పాలక వర్గ సభ్యుల సహాయ సహకారాలతో శ్రీ కొండూరు రవీందర్ రావు దార్శనిక





తతో చేపట్టిన వివిధ కార్యక్రమాల వలన 1921లో స్థాపించబడిన కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు వీరి ఎన్నికకు పూర్వం 43.62 కోట్ల నష్టముల ఊభిలో ఉండెను. బ్యాంకు యొక్క వ్యాపారం కేవలం 376.07 కోట్లు మాత్రమే. సహకార వ్యవస్థపై ముఖ్యంగా కరీంనగర్ జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకులపై నీలినీడలు కమ్ముకొంటున్న సమయంలో శ్రీ కొండూరు రవీందర్ రావు గంభీరావుపేట మండల కేంద్రమందు గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి అధ్యక్షులుగా అక్టోబర్ 23, 2005 నాడు ఎన్నికైనారు. అలాగే జిల్లా సహకార కేంద్ర బ్యాంకు అధ్యక్షునిగా నవంబర్ 18, 2005నాడు ఎన్నికైనారు.

ఏ మాత్రం ఆశాజనకంగా లేని సంఘానికి లాభార్జనార్థం వివిధ కార్యక్రమాలు చేపట్టారు. మట్టితో నిర్మితమై శిథిలావస్థలో ఉన్న కిరాయి పెంకుటిల్లులో ఉన్న సంఘానికి స్వంత శాశ్వత కార్యాలయ భవనం, గిడ్డంగిని నిర్మింపజేశారు. రైతులకే కాక గ్రామీణులకు అన్ని రకాల ఆర్థిక అవసరాలను తీర్చు విధంగా సంఘం ద్వారా ఋణ సౌకర్యము కల్పించారు. సంఘం ద్వారా బంగారు ఆభరణాల తాకట్టుపై ఋణాలు, చిరు వ్యాపారులకు, వ్యక్తిగత అవసరాలకు ఋణాలిచ్చి సంచిత నష్టాలను పూడ్చుకొనుటకు పూనుకొన్నారు. సంఘ భవన ప్రాంగణం నందు పెట్రోల్, డిజిల్ పంపు ఏర్పాటు చేసి గ్రామీణ ప్రజానీకానికి ఉభయ తారకంగా లబ్ధి చేకూరునట్లు చేశారు.

వీరి అవిశ్రాంత శ్రమ ఫలితంగా జిల్లాలోని అన్ని సహకార సంఘాలకు వరప్రదాయినిగా సంక్రమించిన అరుదైన అవకాశం "రైతుల నుండి వరి ధాన్యం సేకరణ" అప్పటి ముఖ్యమంత్రికి, జిల్లా మంత్రికి సహకార సంఘాల పరిస్థితిని వివరించి వాటి మనుగడకు దోహదపడే "వరిధాన్య సేకరణ" బాధ్యతను అప్పగించవలెనని, తద్వారా ప్రభుత్వం చెల్లించు రుసుం (కమీషన్) సంఘాలకు ఎంతో ఊరటనిచ్చునని పదేపదే తెలియపరిచి, ఈ ఆదాయ సదుపాయమును 2010 నుండి కలిగింపజేశారు.

కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు 2005కు పూర్వం వ్యవసాయదారులకిచ్చు పంట ఋణాలు, భూమి తనఖా ఋణాలు, బావులు, బోర్లు, కరెంటు మోటార్లు, పైప్‌లైన్‌లు మొదలగు వాటికి మాత్రమే పరిమితమై ఉండేవి. శ్రీ కొండూరు రవీందర్ రావు అధ్యక్షతన వ్యవసాయ ఋణాలతో పాటు వ్యక్తిగత, గృహనిర్మాణ, బంగారు అభరణాల తనఖా, వ్యాపార, వాహన, మహిళా స్వయం సహాయక బృందాల, విద్యా, ముద్ర, పాడి పరిశ్రమ, చేపల పెంపకం, పట్టు పరిశ్రమ, చేనేత రంగం, గొర్రెల






పెంపకం మొదలగు అనేకానేక రంగాలకు ఋణాలను అందించడం జరిగింది.

తెలంగాణలో పేరెన్నికకన్న "కరీంనగర్ డెయిరీ" వారు వ్యాపార విస్తృతి కొరకై ఋణ సౌకర్యాన్ని అభ్యర్థించగా నాబార్డు వారి అనుమతితో 60.50 కోట్ల ఋణమును కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ద్వారా మంజూరు చేయడం జరిగింది. ఇది బ్యాంకునకు సంక్రమించిన అపూర్వమైన అవకాశం. వాణిజ్య బ్యాంకులందించు ఋణ సేవలను సహకార బ్యాంకు నందు లభ్యమగునట్లు చేశారు. బ్యాంకు శాఖలను 27 నుండి 67 శాఖల వరకు విస్తరించారు. ఇందులో 11 శాఖలకు స్వంత భవనలు ఏర్పరిచారు. లావాదేవీలను కంప్యూటరీకరణ ద్వారా పారదర్శకంగా, నైపుణ్యంగా మరియు వేగవంతంగా నిర్వహించుటకు అంకురార్పణ చేశారు. ఈ పరిణామం ఫలితంగా 2012-13 నాటికి 25.54 కోట్ల సంచిత నష్టం పూరించుకొని నికర లాభాలను ఆర్జించుచూ 2018-19 నాటికి 28.54 కోట్ల లాభాలను సమకూర్చినది. బ్యాంకు యొక్క వ్యాపారం 3100.00 కోట్లు వాటాదారులకు గత 3 ఏళ్ళుగా డెవిడెండ్ చెల్లించుచున్నారు.

దార్శనికతతో, నిబద్ధతతో వీరు చేపట్టిన అన్ని కార్యక్రమాలకు బ్యాంకు, సంఘాల పాలకవర్గ సభ్యుల సహకారంతో పాటు ముఖ్య కార్యనిర్వహణాధికారి, సిబ్బంది యొక్క సేవలు, సహకారం శ్లాఘనీయం. 2011లో జరుపవలసిన సహకార సంఘాల ఎన్నికలు సకాలంలో జరుగనందున పాలక మండల్ల కాలపరిమితి పొడిగింపబడి, 2013లో ఎన్నికలు జరిగినవి. శ్రీ కొండూరు రవీందర్ రావు దీక్షాదక్షతలే వీరిని తిరిగి సంఘం యొక్క, బ్యాంకు యొక్క అధ్యక్షునిగా ఎన్నుకొనేలా చేశాయి. బ్యాంకుకు ఇదొక వరంలాంటిది. అంతేగాక వీరి ప్రజ్ఞా పాటవాలకు, నిబద్ధతకూ గుర్తింపుగా నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు అధ్యక్షునిగా మే 22, 2015న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

వీరు ప్రత్యేకంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అభివృద్ధి కేంద్రం (పిడిసి) ను నెలకొల్పి రమారమిగా అన్ని సంఘాల ద్వారా అన్ని ఉద్దేశ్యాలకు ఋణాలు మంజూరి చేయుటకు సహకారమందించారు. అనగా సంఘాలు వ్యవసాయ ఋణాలతో పాటు, వ్యవసాయేతర ఋణాలు అనగా బంగారు తనఖా, వ్యక్తి గత, వ్యాపార, విద్య, గృహ నిర్మాణ, వాహన, పాడి పశువుల కొనుగోలు, గొర్రెల పెంపకం మొదలగు ఋణ సేవలందించేలా చేశారు. ఇలా వాణిజ్య బ్యాంకులలో లభ్యమగు ఋణ సేవలే కాకుండా పెట్రోలు, డిజిల్ పంపుల నిర్వహణ, ఎరువులు, పురుగుమందుల విక్రయం, బియ్యపు మిల్లుల స్థాపన, విత్తన శుద్ధి కర్మాగారాలు,గిడ్డంగుల నిర్వహణ, సూపర్ మార్కెట్లు, భీమా ఏజెన్సీలు, విదేశీ మారక ద్రవ్య సేవలు, మంచినీటి సరఫరా,బియ్యపు దుకాణాలు, వాణిజ్య సముదాయాల నిర్మాణం, నిర్వహణ, తూకపు వంతెనలు, లాకర్లు, ఫంక్షన్‌హాళ్ల నిర్మాణం, నిర్వహణ, మొదలగు ఋణేతర సేవలందించునట్లు సంఘాలను తీర్చిదిద్దినారు. వీరి కృషి ఫలితంగా మొత్తం 127 సంఘాలలో 126 సంఘాలు నష్టాలను పూడ్చుకొని లాభాల బాటలో పయణిస్తున్నవి. సహకార సంఘాల యొక్క సర్వతోముఖాభివృద్ధి పనితీరుకు నిదర్శనంగా దేశంలోని 99వేల సహకార సంఘాలలో అత్యుత్తమ సహకార సంఘంగా చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎన్నికైనది.

శ్రీ కొండూరు రవీందర్ రావు హయాంలో దేశంలోనే ఆదర్శవంతమైన కార్యక్రమాలెన్నో చోటుచేసుకున్నవి. అందులో ఒకటి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కంప్యూటరీకరణ. అతి క్లిష్టమైన ఈ ప్రక్రియను దేశమందలి ఇతర రాష్ట్రాలు చేపట్టుటకు వెనుకంజ వేసిన సమయాన శ్రీ కొండూరు రవీందర్ రావు ధైర్యముగా ముందడుగు వేసి దేశంలోనే ప్రప్రథమంగా సంఘాల కంప్యూటరీకరణ చేపట్టి విజయవంతంగా సుసంపన్నం చేశారు. శ్రీ కొండూరు రవీందర్ రావు అధ్యక్షులుగా ఎన్నికైన 2005 నుండి కరీంనగర్‌లోని సహకార వ్యవస్థ



తెలంగాణ రాష్ట్ర కోఆపరేటీవ్ బ్యాంక్‌ను సందర్శించిన బెనిన్ దేశం బృంధం సభ్యులు టెస్కాబ్ అధ్యక్షులు శ్రీ కొండూరు రవీందర్ రావు కో ఆపరేటీవ్ అభివృద్ధికై చేసిన సేవలను కొనియాడారు.

తీరుతెన్నులు మారిపోయినవి. సంఘాలు శాశ్వత భవనాలు ఏర్పాటు చేసుకొని కంప్యూటర్ల ద్వారా వాణిజ్య బ్యాంకుల్లాగా పనిచేయుచున్నవి.

అభివృద్ధి చెందుతున్న వ్యాపారాలకు, విస్తరించిన శాఖలకు అనుగుణంగా 2012లో సిబ్బంది నియామకం అతిపారదర్శకంగా ఐబిపిఎస్ ద్వారా చేపట్టారు. తరువాత 2015,2019లలో కూడా సిబ్బందిని నియమించి వారి సంఖ్యను 500లకు పెంచినారు.నగర నడిబొడ్డున ఉన్న కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ప్రధాన కార్యాలయ భవనం అన్ని హంగులతో పునర్నిర్మించి నగరపు అందాలకూ తోడ్పడ్డారు. 25ఏటిఎంలే కాక ఒక సంచార ఏటిఎం సేవల ద్వారా మారుమూల ప్రజలకు సేవలందేలా చేశారు.

వర్షపాతం అతి తక్కువగా ఉండే గంభీరావుపేట మండల ప్రాంత ప్రజల సాగునీటి ఇక్కట్లను కడతేర్చుటకై నాబార్డు వారి సహకారంతో సుమారు 3.50 కోట్ల వాటర్‌షెడ్ పనులు చేపట్టారు. వీటి ఫలితం గోచరించుచున్నది. చిన్న సన్నకారు రైతుల ఆదాయం 3,4 ఏండ్లలో రెట్టింపు చేయవలెనన్న సంకల్పంతో నాబార్డు వారి భాగస్వామ్యంతో చొప్పదండి మండలంలోని 5 గ్రామాలలో సమీకృత వ్యవసాయ విధానాన్ని అమలు పరిచారు. ఒక బ్యాంకు ఈ పనులు చేపట్టుట దేశంలోనే ప్రప్రథమం. జిల్లా సహకార కేంద్ర బ్యాంకు 2005నకు పూర్వం డి క్యాటగిరి ఆడిట్‌లో ఉండగా, 2012-13 నుండి వరుసగా ఏ క్యాటగిరి బ్యాంకుగా గుర్తించబడినది. దేశంలోని (373) జిల్లా సహకార కేంద్ర బ్యాంకుల్లో అత్యుత్తమ బ్యాంకుగా ది కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు వరుసగా 3వ సారి ఎంపిక చేయబడడం గర్వించదగినది. వీరి నేతృత్వపు విజయ పరంపర "రాష్ట్ర సహకార అఫెక్స్ బ్యాంకు"నకు కూడా అత్యుత్తమ రాష్ట్ర సహకార బ్యాంకు అవార్డును 3 సార్లు అందుకొనునట్లు చేసింది. అలాగే "సహకార శిక్షణా సంస్థ (సిటిఐ) హైదరాబాద్" కూడా అవార్డులందుకొన్నది.

సహకార రంగంలో లబ్ధప్రతిష్టులైన శ్రీ కొండూరు రవీందర్ రావు "నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ స్టేట్ కో ఆపరేటీవ్ బ్యాంక్స్" నందు సంచాలకునిగా నియమితులయ్యారు. అంతర్జాతీయ సంస్థయైన యూఎన్ఓ యొక్క ఎఫ్ఏఓకు అనుబంధ సంస్థయైన "నెట్‌వర్క్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అగ్రికల్చర్ కో ఆపరేటివ్స్-బ్యాంకాక్" యందు సభ్యునిగా, "జాతీయ సహకార వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి బ్యాంకుల సమాఖ్య-ముంబాయి"కు ఉపాధ్యక్షునిగా, "జాతీయ చలన చిత్ర,లలితకళల సహకార సంస్థ- న్యూఢిల్లీ)"కు సభ్యునిగా, "తెలంగాణ రాష్ట్రంలో సహకార పరపతి వ్యవస్థను బలోపేతం చేయనుద్దేశించిన కమిటి"కి అధ్యక్షునిగా వ్యవహరిస్తున్నారు.

నాబార్డు డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ అమలోర్పవనాథన్ ఆధ్వర్యంలో జిల్లా సహకార కేంద్ర బ్యాంకుల సిబ్బందికి సంబంధించిన "మానవ వనరుల పాలసీ కమిటీ"లో ఏకైక అనధికార (నాన్-అఫిషియల్) సభ్యునిగా శ్రీ రవీందర్ రావు కీలకపాత్ర పోషించి, అట్టి నివేదిక సమర్పణకు సహకరించారు. ఇదేకాక, భారత దేశ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల సిబ్బందికి సంబంధించిన 'మానవ వనరుల పాలసీ కమిటి (హెచ్‌ఆర్ పాలసీ ఫర్ ప్యాక్స్)"నకు అధ్యక్షులుగా ఉండి నాబార్డు వీరికి "అధ్యయన నివేదిక" సమర్పించారు.

జాతీయ స్థాయిలోనే కాకుండా కెనడా, నెదర్లాండ్, స్విట్జర్లాండ్ (జెనివా), రువాండా (కిగాలి) మొదలగు దేశములలో సహకార రంగ వ్యవస్థకు సంబంధించిన ఎన్నో సమావేశాలలో పాల్గొని అధ్యక్షోపన్యాసాలు, కీలకోపన్యాసాలు ఇచ్చారు. వీరి ప్రతిభకు గీటురాయిగా ఇటీవలే "అంతర్జాతీయ సహకార బ్యాంకుల సమాఖ్య (ఐసిబిఏ)"కు సంచాలకునిగా నియమితులయ్యారు. దేశవిదేశాల నుండి సహకార రంగ నిపుణులు మన రాష్ట్రానికి,జిల్లాకు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు క్షేత్రస్థాయి సందర్శనకు, అధ్యయన నిమిత్తం విచ్చేయుట శ్రీ కొండూరు రవీందర్ రావు స్ఫూర్తిదాయక నాయకత్వపు, కార్యదక్షతకు, కృషికి నిదర్శనం. •




## అత్తాపూర్‌లో నూతన ఔట్‌లెట్‌ను ప్రారంభించిన...

# శ్రీ తెలంగాణ పిండి వంటలు

సాంప్రదాయక పిండివంటల రంగంలో విశేష అనుభవం గడించి, జంటనగర వాసులకు నోరూరించే తెలంగాణ పిండి వంటకాలను గత దశాబ్ద కాలంగా అందిస్తు ప్రజాదీవెన లందుకొన్న శ్రీదేవి తెలంగాణ పిండి వంటకాల దోమల్‌గూడ ఔట్‌లెట్‌కు అనుబంధంగా అత్తాపూర్‌లో శ్రీ తెలంగాణ పిండి వంటకాల ఔట్‌లెట్‌ను సెప్టెంబర్ 30న ప్రారంభించినట్లు నిర్వాహకులు శ్రీమతి బల్మూరి సుప్రజ తెలిపారు.

2008 ఆగష్టులో దోమల్‌గూడలో ప్రారంభించిన తమ రిటేల్ ఔట్‌లెట్‌కు విశేష స్పందన లభించిందన్నారు. ప్రజారోగ్యమే పరిరక్షణ ధ్యేయంగా రుచి, శుచి, శుభ్రతతో కూడిన తమ ఔట్‌లెట్‌లో వివిధ రకాలైన పిండి వంటలను తెలంగాణ ప్రజల అభిరుచులకు అనుగుణంగా తయారు చేస్తున్నామన్నారు. గారెలు, బూరెలు, చకినాలు, చేగోడిలు, ముఖ్యంగా సర్వపిండి, మురుకులు, రింగులు, మిక్చర్, బూంది, కారపూస, ఓమపూస, నమ్‌కిన్, చుడ్వలతో పాటు మిఠాయిలు లడ్డు, బాదుషా, మైసూర్ పాక్, నువ్వుల లడ్డు, పల్లిలడ్డు, సున్నుండలు, బేసన్‌లడ్డు, బెల్లంపూస, పల్లిపట్టి, కరియలు, చెక్కెరపూస, జిలేబి, జాంగ్రి, గవ్వలు, మురమురాల లడ్డు లాంటివి స్వచ్ఛమైన నేతితో తయారు చేస్తున్నామని శ్రీ బల్మూరి జగన్‌మోహన్ రావు తెలిపారు.

ఆయిల్ రీసైక్లింగ్ లేకుండా తెలంగాణ పిండివంటకాలను తయారు చేయడం మా ప్రత్యేకత అని ఆయన చెప్పారు. చాలా మంది ప్రవాస భారతీయులు తమ పిండి వంటకాలను విదేశాలకు తీసుకెళ్తున్నారన్నారు. ఒకసారి తింటే మళ్ళీ మళ్ళీ తానాలనిపించే మా తెలంగాణ పిండి వంటకాలకు దినదినం జనాధరణ పెరుగుతుందని శ్రీమతి సుప్రజ తెలిపారు.

అత్తాపూర్ శ్రీ తెలంగాణ పిండి వంటల రిటేల్ ఔట్‌లెట్ కూడా జనాదరణతో దిగ్విజయంగా జంటనగర వాసుల నోరూరిస్తుందని ఆశిస్తున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణలో సంప్రదాయ వంటకాలకు సద్దుల బతుకమ్మ, విజయదశమి పర్వదినాలలో విపరీత గిరాకి ఉంటుందన్నారు.

యాంత్రిక జీవనయానంలో చాలా మంది ఆరోగ్యవంతం, నాణ్యత మరియు విశ్వసనీయతకు మారుపేరైన తెలంగాణ పిండి వంటకాలపై మోజు చూపిస్తున్నారన్నారు. •

## పద్మనాయక సంక్షేమ మండలి, మంచిర్యాల వారి ఆధ్వర్యంలో...

# సద్దుల బతుకమ్మ, విజయ దశమి వేడుకలు



అక్టోబర్ 4, 2019 సాయంత్రం 5 గంటలకు పద్మనాయక కళ్యాణ మంటప ఆవరణలో పద్మనాయక సంక్షేమ మండలి, మంచిర్యాల వారి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున వివిధ రకాల బతుకమ్మలతో ఆడపడుచులు వచ్చి పద్మనాయక కళ్యాణ మండపం ఆవరణమంతా ఆట పాటలతో బతుకమ్మ, దాండియా నృత్యాలతో మహిళలు ఎంతో ఉత్సాహంగా సందడి చేశారు. సాయంత్రం 6 నుండి నాలుగు గంటల పాటు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ బతుకమ్మ సంబురాల కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు ప్రథమ బహుమతి రూ. 8వేలు ద్వితీయ బహుమతి రూ. 5వేలు, తృతీయ బహుమతి రూ. 3వేలు మరియు 10 కన్సోలేషన్ బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు, పద్మనాయక సంక్షేమ మండలి గౌరవాధ్యక్షులు శ్రీ నడిపెల్లి దివాకర్ రావు, మంచిర్యాల డిసిసి అధ్యక్షురాలు శ్రీమతి కొక్కిరాల సురేఖ ప్రేమ్‌సాగర్‌రావు, మమత తరంగిణి గౌరవ అధ్యక్షులు శ్రీమతి గోనె ఇందిరా దేవి, శ్రీమతి గోనె భాగ్యలక్ష్మి, ఐవా మాజీ కార్యవర్గ సభ్యులు శ్రీమతి ఎత్తపు రాధిక, మండలి ప్రధాన కార్యదర్శి శ్రీ జనగామ యాదగిరి రావు, ఉపాధ్యక్షులు శ్రీ యాచమనేని కాశీరావు, శ్రీ చిట్నేని హన్మంత రావు, కార్యనిర్వాహక కార్యదర్శులు శ్రీ వంగపల్లి వెంకట కృష్ణారావు, శ్రీ పోల్సాని సత్యనారాయణ రావు, కోశాధికారి శ్రీ నడిపెల్లి వెంకటేశ్వర్ రావు, మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

**విజయ దశమి వేడుకలు:**



అక్టోబర్ 8, 2019 మంగళవారం రోజున ఉదయం 10 గంటలకు పద్మనాయక కళ్యాణ మంటపము ఆవరణలో పద్మనాయక సంక్షేమ మండలి, మంచిర్యాల వారి ఆధ్వర్యంలో విజయ దశమి సందర్భంగా శమీపూజ నిర్వహించడం జరిగింది. పూజా కార్యక్రమంలో పెద్ద ఎత్తున వెలమ బంధువులందరూ పాల్గొని పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఇట్టి పూజా కార్యక్రమానికి పద్మనాయక సంక్షేమ మండలి గౌరవాధ్యక్షులు, స్థానిక శాసన సభ్యులు శ్రీ నడిపెల్లి దివాకర్ రావు, బిజెపి నాయకులు శ్రీ వెరబెల్లి రఘునాథ రావు, మండలి ప్రధాన కార్యదర్శి శ్రీ జనగామ యాదగిరిరావు, ఉపాధ్యక్షులు శ్రీ యాచమనేని కాశీరావు, శ్రీ చిట్నేని హన్మంత రావు, కార్యనిర్వాహక కార్యదర్శులు శ్రీ వంగపల్లి వెంకట కృష్ణారావు, శ్రీ పోల్సాని సత్యనారాయణ రావు, కోశాధికారి శ్రీ నడిపెల్లి వెంకటేశ్వర్ రావు, కార్యవర్గ సభ్యులు, పూర్వ అధ్యక్షులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

**- మెట్టుపల్లి శ్రీరామారావు**

## జగిత్యాల వెలమ సంక్షేమ మండలి మాజీ అధ్యక్షులు

# బండారి కిషన్ రావు అస్తమయం



వెలమ సంక్షేమ మండలి జగిత్యాల మాజీ అధ్యక్షులు శ్రీ బండారి కిషన్ రావు తేది 18 సెప్టెంబర్ 2019న పరమపదించినారు. శ్రీ కిషన్‌రావు జగిత్యాల జిల్లా మాల్యాల మండలం, రామన్నపేట గ్రామంలో జన్మించారు. శ్రీ కిషన్ రావు ప్రభుత్వ ఉపాధ్యాయునిగా జగిత్యాల్ పట్టణంలోని ప్రాథమికోన్నత పాఠశాల పురాణిపేట మరియు కొత్తవాడ పాఠశాలలో పని చేసి 31-7-1995లో పదవీ విరమణ చేశారు. శ్రీ కిషన్ రావు పదవీ విరమణ అనంతరం వెలమ సంక్షేమ మండలి జగిత్యాల్ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారు. వీరు వెలమ సంక్షేమ మండలి జగిత్యాల్ వ్యవస్థాపక సభ్యులలో ఒకరు. 2001-2004మరియు 2004-2007 వరకు రెండు పర్యాయాలు జగిత్యాల్ వెలమ సంక్షేమ మండలి అధ్యక్షునిగా సేవలందించారు. వీరి కాలంలోని పద్మనాయక కళ్యాణ మండపం మెయిన్ హాల్ మరియు డైనింగ్ హాలు నిర్మాణం వీరి హయాంలోనే చేపట్టడం జరిగింది. వీరి అస్తమయం సందర్భంగా వెలమ సంక్షేమ మండలి ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించడం జరిగింది.

ఈ సభలో పలువురు వక్తలు స్వర్గీయ కిషన్ రావు అందించిన సేవలను కొనియాడారు.

ఈ కార్యక్రమంలో మాజీ శాసన మండలి సభ్యులు శ్రీ బండారి కమలాకర్ రావు, రిటైర్డ్ చీఫ్ కన్జర్వేటర్ శ్రీ చెన్నమనేని మురళీధర్ రావు, ఏపిపిఎస్‌ఇ మాజీ సభ్యులు శ్రీ పైడిపల్లి రవీందర్ రావు, ఎన్‌పిడిసిఎల్ డైరెక్టర్ శ్రీ బండారి నర్సింగ రావు, వెలమ సంక్షేమ మండలి మాజీ అధ్యక్షులు శ్రీ ఎన్నమనేని రాజేశ్వర్‌రావు, అధ్యక్షులు శ్రీ వొద్దినేని పురుషోత్తమ రావు, ప్రధాన కార్యదర్శి శ్రీ బోయినిపల్లి ఆనంద రావు, ఉపాధ్యక్షులు శ్రీ చిట్నేని రవికుమార్, శ్రీ సాగి రామారావు, కోశాధికారి శ్రీ అయిల్నేని రవీందర్ రావు, సంఘటన కార్యదర్శులు శ్రీ సాగి శ్రీధర్ రావు, శ్రీ బండారి దివాకర్ రావు, కార్యవర్గ సభ్యులు శ్రీ మెన్నేని శ్రీనివాస్ రావు, శ్రీ వక్రాల శ్రీనివాస్ రావు, శ్రీ అల్లాల హరికృష్ణ రావు, శ్రీ అయిల్నేని కరుణాకర్ రావు, శ్రీ మిట్టపల్లి రాజేందర్ రావు, శ్రీ చిట్నేని రవికుమార్, శ్రీమతి కొండపల్కుల వినిత, శ్రీమతి మెన్నేని మంజులలతో పాటు స్వర్గీయ కిషన్ రావు గారి కుమారుడు శ్రీ ఉదయ్ శేఖర్ రావు, మరియు వారి బంధుమిత్రులు పెద్దఎత్తున ఈ సభలో పాల్గొని స్వర్గీయ కిషన్ రావు మృతికి తమ అశ్రునివాళి అర్పించి, వారి ఆత్మకు శాంతి కలుగాలని భగవంతున్ని ప్రార్థించారు. •

## మందార మహిమ



*నెల రోజులపాటు రోజూ మూడు పూటలా మందార పూలను తలపై రుద్దుతూ ఉంటే పేను కొరుకుడు సమస్య తొలగిపోతుంది. కొబ్బరినూనెలో కొన్ని రెమ్మలను వేసి మరిగించి చల్లార్చిన నూనె క్రమం తప్పకుండా తలకు రాస్తూ ఉంటే చుండ్రు, జుట్టురాలు సమస్య తగ్గుతుంది. మందార పూల రసానికి సమానంగా చక్కెర కలిపి పానకంలా వండి, మూడు స్పూన్ల చొప్పున రోజుకు మూడుసార్లు తాగితే మూత్రవిసర్జనలో మంట, ఇబ్బంది వంటి సమస్యలు తొలగిపోతాయి. పరగడుపున రోజూ నాలుగు పూల చొప్పున 2 సంవత్సరాలపాటు నమిలి మింగితూ ఉంటే తెల్ల మచ్చలు తగ్గుతాయి. ఒక స్పూను ఎండించిన పువ్వు యొక్క చూర్ణాన్ని పాలల్లో కలిపి రెండు పూటలా తీసుకుంటే బలహీనత తొలగి రక్తపుష్టి కలుగుతుంది. ఆకుల కషాయంతో సిఫిలిస్ పుండ్లను కడుగుతూ ఉంటే క్రమంగా అవి మానిపోతాయి.* **- అంతర్జాలం నుండి...**


శ్రీమతి & శ్రీ మాధవి - వెంకటేశ్వర్ రావు
దంపతుల సంతానం
మాధవరం లిఖిత, స్నేహిత్ రావు లకు
నూతన వస్త్రాలంకరణ మహోత్సవం
చిరునామా :
ప్లాట్ నెం.199, టీచర్స్ కాలనీ, బి.ఎన్. రెడ్డి నగర్, హైదరాబాద్
మాధవరం కుటుంబ సభ్యులు & బంధుమిత్రులు



# జగిత్యాల వెలమ సంక్షేమ మండలి నిర్వహించిన కార్యక్రమాలు



**వినాయక చవితి ఉత్సవాలు**

వెలమ సంక్షేమ మండలి జగిత్యాల ఆధ్వర్యంలో పద్మనాయక కళ్యాణ మండపము జగిత్యాల్ వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 108 భోగములు, కుంకుమ పూజ, గోపూజలలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. చివరి రోజున జరిగిన లడ్డు వేలం కార్యక్రమంలో లడ్డును 1,18,000/- లకు శ్రీ దగ్గు సౌమ్యశీల శ్రీనివాస్ దక్కించుకున్నారు. వినాయక ఉత్సవ సమితి ఆధ్వర్యంలో 36,00,000/- రూపాయలను వినాయక నిధికి జమ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెలమ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని ఆ గణనాథునికి కృపకు పాత్రులైనారు.



**బతుకమ్మ సంబరాలు**

వెలమ సంక్షేమ మండలి జగిత్యాల వారి ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలను జరుపుకొన్నారు. ఇందులో భాగంగా మహిళామణులు బతుకమ్మలను అందంగా అలంకరించుకొని తీసుకువచ్చారు. అత్యంత అందంగా బతుకమ్మను పేర్చిన ముగ్గురు మహిళామణులకు బహుమతులు ప్రధానం చేశారు. మొదటి బహుమతి పోతారం గ్రామానికి చెందిన శ్రీమతి అయిల్నేని కవిత, రెండవ బహుమతి మానాల గ్రామానికి చెందిన శ్రీమతి బల్మూరి సరళ, తృతీయ బహుమతి పోతారం గ్రామానికి చెందిన శ్రీమతి అయిల్నేని స్వప్న గార్లకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జగిత్యాల్ జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ శ్రీమతి వసంత, జగిత్యాల్ శాసన సభ్యులు డా॥ మకునూరు సంజయ్ కుమార్ సతీమణి శ్రీమతి రాధిక, కోరుట్ల శాసన సభ్యులు శ్రీ కల్వకుంట్ల విద్యాసాగర్ రావు సతీమణి శ్రీమతి సరోజన, జగిత్యాల వెలమ సంఘ కార్యవర్గం, అధిక సంఖ్యలో వెలమ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

**శమీపూజ :** వెలమ సంక్షేమ మండలి జగిత్యాల వారి ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శమీపూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో జరిపి జమ్మి పత్రాలను ఒకరికొకరు పంపిణీ చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వెలమ బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. •



### ఖమ్మం జిల్లా పద్మనాయక వెలమ అసోసియేషన్ ఆధ్వర్యంలో...

# ఘనంగా బతుకమ్మ సంబురాలు



ఖమ్మం జిల్లా పద్మనాయక వెలమ అసోసియేషన్ ఆధ్వర్యంలో అక్టోబర్ 6, 2019న స్థానిక సంఘ కార్యాలయం జలగం వెంగళరావు భవన్‌లో సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించుట జరిగినది. ఈ సంబరాలకు వెలమ సోదరీమణులు, బంధువులు పెద్ద ఎత్తున హాజరైనారు. బతుకమ్మ పండుగ తెలంగాణలో నిర్వహించే పండుగలలో ఒక పెద్ద పండుగ. ఇది పూల పండుగ, ఆడపిల్లల పండుగ, అక్క చెల్లెళ్ల పండుగ, అమ్మ అమ్మమ్మల పండుగ, నీళ్ళ పండుగ, చెరువులు - ఏర్ల పండుగ అనుటలో అతిశయోక్తి లేదు. ప్రకృతిలో మమేకమై చేసుకొనే ఈ పండుగ అతివల అస్థిత్వానికి నిలువెత్తు నిదర్శనంగా చెప్పవచ్చును.

*"తంగేడు పూల అందం, గునుగు పూల సోయగం, కట్లపూల వైభోగం, ఒక్కో వరుస కలిపి శిఖరమైంది. తామరాకు రక్షణ కల్పిస్తే, రాచగుమ్మడి కొత్త రీవిని తీసుకొచ్చింది. నింగిలో నెలవంక వోలె ఉన్న గౌరమ్మకు పూల హారతి పట్టింది. పసుపు కుంకుమలతో అభిషేకం చేసింది. ఆడబిడ్డల పాటలు లయబద్ధంగా ఆడిన ఆటలు, చిత్తుల బొమ్మ అయిన శివుడి ముద్దుల గుమ్మకు ఉయ్యాలలూపింది."*

ఖమ్మం పద్మనాయక వెలమ అసోసియేషన్ మహిళా కమిటి ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ చివరి రోజున "సద్దుల బతుకమ్మ"ను సందడిగా నిర్వహించారు. మహిళలు, యువతులు తీరొక్క పాటలతో, కోలాటాలు, చెమ్మ చెక్కలు, భజనలు, దస్తీ బిస్తీల కేరింతలు ఆహూతులందరిని అలరించాయనుటలో ఆశ్చర్యం లేదు. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ఖమ్మం జిల్లా పద్మనాయక వెలమ అసోసియేషన్ కొరకు చక్కటి బతుకమ్మను తయారు చేసినారు. ఈ బతుకమ్మను తయారు చేసిన శ్రీమతి గుడిపూడి ఉమ, శ్రీమతి సాగి అరుణ గార్లకు అసోసియేషన్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

సోదరీమణులతోపాటు వయసు పైబడిన శ్రీమతి నడిపల్లి భారతిగారు మరియు శ్రీమతి సంకినేని యాదమ్మ గారు, శ్రీమతి వద్దినేని మంజుల, శ్రీమతి సుజాతగారలు పాడిన "ఒక్కేసి పూవ్వేసి చందమామ", "చిత్తు చిత్తుల బొమ్మ", "తెలంగాణలో పుట్టి పూల పల్లకి నెక్కి.." మొదలైన పాటలు పాడి ఆహూతులందరినీ తన్మయులచేయుట జరిగినది.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మహిళా కమిటి సభ్యురాలు శ్రీమతి చింతల ఉదయశ్రీ గారు మాట్లాడుతూ వర్షం కురుస్తున్నా లెక్క చేయకుండా సోదరీమణులంతా శోభాయమానంగా సద్దుల





బతుకమ్మలను పేర్చుకొని వచ్చి లయ బద్ధంగా తరగని ఉత్సాహంతో ఆడిపాడి నందులకు అందరికి ధన్యవాదాలు తెలియజేశారు. శ్రీమతి పంచినేని శిరీష గారు మాట్లాడుతూ ఒకప్పుడు తెలంగాణ ప్రాంతానికే పరిమితమైన బతుకమ్మ పండుగ నేడు అంతర్జాతీయంగా గుర్తింపు పొంది అన్ని చోట్లా సోదరీమణులంతా ఆడిపాడుతూ మహిళల సంఘటిత శక్తికి ప్రతీకగా నిలిచిందని తెలియజేశారు.

శ్రీమతి పైడిమర్రి జయశ్రీగారు మాట్లాడుతూ సోదరీమణులంతా తమ తమ పుట్టిళ్ళకు వచ్చి ఆనందాలతో జరుపుకునే పండుగని, ఇక్కడ ఆడిపాడే పాటలతో ఆనందంతో పాటు, ఆరోగ్య వృద్ధి చెందుతాయనుటలో ఎలాంటి సందేహం లేదని తెలిపారు.

ఖమ్మం జిల్లా పద్మనాయక వెలమ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ సాగి వెంకటేశ్వర్ రావు గారు మాట్లాడుతూ వర్షాన్ని సైతం లెక్క చేయకుండా సోదరీమణులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని దిగ్విజయం చేసినందులకు ధన్యవాదాలని, ఈ కార్యక్రమాన్ని వీడియోలైవ్ ద్వారా వీక్షించిన అఖిల భారత వెలమ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ పూస్కూరి శ్రీకాంత్ రావు గారు మన ప్రోగ్రామును అభినందించినారని తెలియజేస్తూ, వారికి మన జిల్లా అసోసియేషన్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారని తెలిపారు. ఇంకా తెలంగాణ జీవనయానానికి బతుకమ్మ పండుగ ప్రతీక అని, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు మహిళల ఆత్మగౌరవం, ప్రకృతి రమణీయతను ఆవిష్కరించే అద్భుతమైన పండుగ బతుకమ్మ అనీ సభ్యుల హర్షధ్వానాల మధ్య తెలియజేయుట జరిగినది.

అసోసియేషన్ ఆధ్వర్యంలో హాజరైన ఆహూతులందరికీ అల్పాహార విందు ఏర్పాటు చేయుట జరిగినది. అలాగే సోదరీమణులందరికీ జ్ఞాపికలను బహుకరించుట జరిగినది. బతుకమ్మ సంబరాలలో భాగంగా బతుకమ్మలను చక్కగా పేర్చిన శ్రీమతి వడిపల్లి భారతి గారికి ప్రథమ బహుమతిని అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ సాగి వెంకటేశ్వర్ రావు గారి చేతుల మీదుగా, ద్వితీయ బహుమతిని శ్రీమతి నిమ్మల లక్ష్మిగారికి శ్రీమతి చింతల ఉదయశ్రీ గారిచే మరియు తృతీయ బహుమతిని శ్రీమతి సంకినేని యాదమ్మ గారికి శ్రీమతి పైడిమర్రి జయశ్రీ చేతుల మీదుగా పంపిణీ చేయుట జరిగినది.

బతుకమ్మ సంబరాల అనంతరం సోదరీమణులంతా "చల్లంగా చూడమ్మ తల్లి బంగారు గౌరమ్మ... పోయిరావమ్మ తల్లి బంగారు తల్లి" అంటూ భక్తిప్రపత్తులతో వీడ్కోలు పలికి వాయినాలు ఇచ్చి పుచ్చుకొనుట జరిగినది.

వందన సమర్పణలో భాగంగా నేలవెల్లి అరుణాకర్ రావు గారు మాట్లాడుతూ ఎంతో వ్యయప్రయాసల కోర్చి బతుకమ్మలను చక్కగా పేర్చుకొని వచ్చిన సోదరీమణులకు మరియు ఇటువంటి పండుగలలో ప్రతి ఒక్కరూ విజేతలే అని, ఎవరూ పరాజితులు కారని పాల్గొన్న అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

**- చెలికాని హనుమంత రావు**




# భారతదేశం శక్తివంతం కావాలంటే!



ప్రాచీనకాలంలో హిందూమత విధానాల ఆధారంగా విద్యాబోధన ప్రధానంగా గురుకుల వ్యవస్థ ద్వారా జరిగేది. నాడు గురువులు, విద్యార్థులు ఒకే ఆవాసంలో ఉండేవారు. గురుకులాలు ప్రధానంగా సమాజానికి దూరంగా అడవులలో ఉండేవి. వేదాలు, ఉపనిషత్తులు నేర్పించేవారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేందుకు దేహదారుఢ్యంపై కూడా దృష్టి పెట్టేవారు. వేదయుగం తర్వాత ఖగోళ శాస్త్రం, వైద్యం, గణితం, తర్కం, వివిధ భాషలు, వ్యాకరణం, సంగీతం, లలిత కళలు, వాస్తుశిల్పం మొదలైన అంశాలన్నీ నేర్పడం ప్రారంభించారు. ఈ కాలంలోనే బౌద్ధ, జైనమతం ఉద్భవించి విద్యాబోధనలో మరింత మార్పులు తెచ్చాయి.

ప్రపంచవ్యాప్తంగా శాస్త్రవిజ్ఞానం కొత్త పుంతలు తొక్కుతోంది. ఏటా వేల సంఖ్యలో నూతన ఆవిష్కరణలు వెలుగులోకి వస్తున్నాయి. కృత్రిమ మేధ, బిగ్ డేటా, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటి), క్వాంటమ్ ఆఫ్ టెక్నిక్స్, బ్లాక్ చెయిన్ రోబోటిక్స్, త్రిడీ ప్రింటింగ్, స్వయం చాలిత మోటారు వాహనాల వల్ల మానవ జీవితం గుణాత్మకంగా రూపాంతరం చెదుతున్నాయి. ఆయా రంగాల్లో పలు పరిశోధనలు కీలక మార్పులకు దోహదం చేస్తున్నాయి. మొదటి నుంచి మన దేశ విద్యావిధానంలో బట్టీ చదువులకే ప్రాధాన్యం ఇస్తూ వచ్చారు. చదివినది గుర్తుపెట్టుకొని పరీక్షలు రాసి మంచి మార్కులు తెచ్చుకుంటే చాలు అనే భావనకు వచ్చారు. కానీ కంప్యూటర్స్, ఇతర తెలివైన యంత్రాలకున్న జ్ఞాపక శక్తి ముందు మన శక్తి ఎందుకూ పనికిరాదు. కాబట్టి కంప్యూటర్‌లలో నిక్షిప్తమైన అపార సమాచార రాశిని నేర్పుగా ఉపయోగించుకోగల ప్రతిభావంతులదే మున్ముందు పై చేయి అవుతుంది. సంబంధిత నైపుణ్యాలను నేర్పించే పాఠ్య ప్రణాళికలను రూపొందించుకోవాలి. విద్యార్థుల్లో ప్రశ్నించేతత్వాన్ని, సృజనాత్మకతను పెంచి పోషించే విద్యావిధానాన్ని చేపట్టాలి. ప్రపంచంలో ఇంగ్లీష్‌తో పాటు ఇతర భాషలైన జర్మన్, ఫ్రెంచ్, స్పానిష్, చైనీస్, జపనీస్, కొరియన్ లాంగ్వేజ్‌లలో పరిశోధన వ్యాసాలు విస్తృతంగా లభ్యమవుతున్నాయి. భారతదేశంలో వివిధ భాషలలో విద్యనభ్యసించే వారికి ఇవి అందుబాటులో లేక పరిశోధనలు వెనుకబడుతున్నాయి. భారతదేశం శక్తివంతంగా ఆవిర్భవించాలంటే పరిశోధనాపరంగా, వైజ్ఞానికంగా, శాస్త్ర సాంకేతిక రంగాలలో ఎంతో పురోగతిని సాధించాలి. 'ఇండియా ఏనాడే ఏ ఒక్క సైనికున్ని తన సరిహద్దులు దాటించకుండానే 20 శతాబ్దాల పాటు చైనాను సాంస్కృతికంగా ఆక్రమించి ఆధిపత్యం వహించింది' అని అమెరికాలోని చైనీస్ రాయబారి హుషీ ఒకనాడు చేసిన వ్యాఖ్య అది. అదే ఇండియా నేడు విద్యారంగాన ఏ దిశగా అడుగులు కదపాలో తెలియని అయోమయ అవస్థలో కొట్టుమిట్టాడుతోంది. ఫిన్లాండ్, ఇజ్రాయిల్ లాంటి చిన్న దేశాలు సమర్థ మానవ వనరుల నిర్మాణానికి మేలిమి చదువులే ముడివనరులున్న తెలివిడితో దూసుకుపోతుంటే చదువుల్లో నాణ్యతను ఎలా సాధించాలన్న దానిపై దశాబ్దాలుగా ఇండియా మల్లగుల్లాలు పడుతుంది. ఈ మధ్యలో వెలువడిన ప్రపంచ యూనివర్సిటీ ర్యాంకులలో ఇండియన్ యూనివర్సిటీ ర్యాంకు మరీ






# మన విద్యావ్యవస్థ

**"పుట్టిన ప్రతివ్యక్తీ తెలివైనవాడే. కానీ ఒక చేప సామర్థ్యం చెట్టు ఎక్కడంలో ఉందని పరీక్ష పెడితే అది జీవితాంతం తనను తాను పనికి మాలినదాన్నే అనుకుంటుంది."**

దయనీయమైన పరిస్థితికి చేరిందని చెప్పవచ్చు. క్యూ.ఎస్. వరల్డ్ ర్యాంకింగ్–2020 నివేదిక ప్రకారం దేశంలోనే పేరొందిన ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ బెంగళూరు ర్యాంక్ 201 నుంచి 250 ర్యాంకులలోకి పడిపోవడం బాధ కరమైన విషయం. ఐఐటి ముంబాయి 351 నుంచి 400కు గ్రూప్‌లో ఐఐటి ఢిల్లీ, ఐఐటి కాన్పూర్ 401 నుంచి 500 కు, 501 నుంచి 600లకు తగ్గటం దేశంలో విద్యలో నాణ్యత లోపించటా నికి నిదర్శనం. అదే నివేదిక ప్రకారం ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ, కేంబ్రిడ్జి యూని వర్సిటీ ఫస్ట్, సెకండ్ ర్యాంకులలో ఉండటం, క్యాలిఫోర్నియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, స్టాన్‌ఫర్డ్ యూనివర్సిటీ, ఎంఐ టి(యూఎస్ఏ) మూడు, నాలుగు, ఐదవ ర్యాంకులలో కొనసాగడం చూస్తుంటే ఇంకా యూకే, యూఎస్ఏతో పాటు ఇతర దేశాలు విద్యకు ఎంతో ప్రాధాన్య తను ఇస్తున్నాయని చెప్పవచ్చు.

## నైపుణ్యాలలో ఇండియా వెనుకబడటం కలవరపరిచేదే!

సంవత్సరాల తరబడి మారని పాఠ్య ప్రణాళికలు, బండెడు పుస్తకాల్ని భారం గా మేస్తూ విద్యార్థులు, శిక్షణ కొరవడిన ఉపాధ్యాయులు, పరిశ్రమలకు అవసర మయ్యే రీతిలో తయారు కాని పట్టభ ద్రులు, డిగ్రీ హోదా పట్టాకే పరిమితమ వుతుంది. చేతుల్లో మాత్రం చిన్నపాటి ఉద్యోగానికి అవసరమైన నైపుణ్యం ఉండటం లేదు. నైపుణ్యాలు, డిగ్రీ పట్టా దారుల మధ్య భారీ అంతరం ఉన్నట్లు విద్యానాణ్యత ఉన్నతీకరణ, సమ్మిళిత కార్యక్రమం (ఎక్విప్)లో భాగంగా రూపొం దించిన నివేదిక స్పష్టం చేసింది. జాతీయ సర్వే ఉపాధి గణాంకాల మేరకు 2017 –18 ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయం 44 శాతం, ఇండస్ట్రీస్‌లో 25 శాతం, సేవల రంగంలో 31 శాతం ఉపాధి హామీ సాధ్యమైంది. ఇందులో మ్యానిఫాక్చరింగ్ రంగంలో 12 శాతానికి పడిపోవడం ఆలోచించదగ్గ విషయం. మౌళిక రంగం లో పెట్టుబడులు పెంచడంతో పాటు భూసేకరణ రంగంలో సంస్కరణలు, ఎగుమతులకు ఊపునిచ్చే విధానాల రూపకల్పన ఇప్పుడు చాలా అవసరం. విద్య, ఆరోగ్య రంగాల్లో యుద్ధ ప్రాతి పాధికన సంస్కరణలు తీసుకువస్తే తప్ప విస్తారంగా పోగుబడిన మానవ వన రుల సద్వినియోగం సాధ్యంకాదు. డిగ్రీ, పిజి కోర్సుల పట్టాలు చైతన్యవంతమైన పౌరులను తయారు చేస్తున్నా, ఆర్థిక వ్యవస్థ అవసరాలకు వారందించే భాగ స్వామ్యం చాలా తక్కువగా ఉంటుంది. ఫలితంగా గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యు యేట్ సంఖ్య భారీగా పెరిగిపోతుంది. ఏ రంగానికి సంబంధించి అయినా దేశంలో కేవలం 2 నుంచి 3 శాతం ప్రజలే సరియైన శిక్షణ పొంది పనులకు సిద్ధంగా ఉన్నారని, మిగిలిన దేశాల్లో ముఖ్యంగా చైనా, జర్మనీ, జపాన్, దక్షిణ కొరియాలలో ఈ సంఖ్య 50 నుంచి 90 శాతం దాకా ఉందని నీతి ఆయోగ్ రిపోర్ట్ పేర్కొంది. సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధా రంగా ఆర్థిక వ్యవస్థలో కొత్త పునాదు లను నిర్మించుకోవాల్సిన తరుణంలో తాము చదువుకున్న విద్య నుంచి ఆర్థిక పరమైన ప్రతిఫలాలు అందకపోవడం తో నిరుద్యోగుల్లో సామాజిక అసంతృప్తి పెరిగిపోతుంది. ఉన్నత విద్యా వ్యవస్థను ప్రస్తుత కాలపు యువ ఆర్థిక ఆకాంక్షలకు తగినట్లుగా పూర్తిస్థాయిలో తీర్చిదిద్దక

పోతే ఫలితం ఉండదు. ప్రతి కోర్స్ లోనూ పెద్ద ఎత్తున వృత్తి నైపుణ్య విద్యను చేర్చాల్సిన అవసరం ఉంది. సామాజికంగా వెనుకబడిన తరగతులు ప్రయోజనం పొందేలా దేశంలో వొకేషనల్ విద్యా పాఠ్యాంశాల్ని డీ-సెంట్రలైజేషన్ చేయాలి. సాంకేతిక, వృత్తి విద్యాయేతర సంప్రదాయ డిగ్రీ, పిజి కోర్సెస్ 30 నుంచి 40 శాతం వరకు వొకేషనల్ అంశాలు చైనా, జపాన్, కొరియాలలో అమలు అవుతున్నట్లుగా ఇండియాలో కూడా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానికే ఉన్నది. ఇంజనీరింగ్, టెక్నికల్ కోర్సెస్‌లలో ప్రపంచంలో జరుగుతున్న మార్పులను ప్రవేశపెట్టాలి. భారీస్థాయిలో ఓపెన్ ఆన్‌లైన్ కోర్సులు ప్రవేశపెట్టడం స్థానికంగా ఉన్న చేతి వృత్తుల నిపుణుల సేవల్ని ఒప్పంద పద్ధతిలో స్వీకరించాలి. ఏ శిక్షణ విజయవంతం కావాలన్నా పునాది గట్టిగా ఉండాలి. ఒకటి మాత్రం నిజం. నైపుణ్యం, ఉత్పాదకత రాత్రికి రాత్రే వృద్ధి చెందవు. ప్రాథమిక విద్యనుంచే పునాది పడాలి. వీటి పెరుగుదలకు నిరంతర కృషి అవసరం. ప్రభుత్వం దీనికి కావాల్సిన ఆర్థిక వనరులను సమకూర్చాలి. శిక్షణ ఫలితాలపై సరిగ్గా జరిగేటట్టు చూస్తూ, లోటుపాట్లను సరిచేస్తూ ఆశించిన లక్ష్యాల సాధనకు పట్టుదల ప్రదర్శించాలి. ఏ శిక్షణ విజయవంతం కావాలన్నా పునాది బాగా ఉండాలి. అదేకాక పెరుగుతున్న జనాభా, లేబర్ ఫోర్స్‌ని పెంచుతూ దేశానికి గుదిబండగా తయారయ్యే పరిస్థితి ఉంది. ఇది విద్యా, నైపుణ్యాల విషయాలలోనే కాక వైద్య పౌష్టికాహార విషయాలలో కూడా అగుపడుతుంది. దేశంలో అక్షరాస్యత రేటు కూడా మందకొడిగా సాగుతున్నది. ఐక్యరాజ్య సమితి లెక్కల ప్రకారం దేశంలో విద్యాధిక శాతం 2015 లో 71 శాతం మాత్రమే. ఇండియా ఆఫ్రికా దేశాలైన ఉగాండా, మొరాకో, కాంగో దేశాలకంటే విద్యలో వెనుకబడి ఉన్నది. యాన్యువల్ స్టేటస్ ఆఫ్ ఎడ్యుకేషన్ రిపోర్ట్ (ఎఎస్ఇఆర్) 2018 ప్రకారం కూడా సూమారుగా 70 నుంచి 74 శాతం పిల్లలు (ఇన్ ది ఏజ్ ఆఫ్ గ్రూప్ 6-14 ఈయర్స్) రెగ్యులర్‌గా పాఠశాలలకు వెల్లుతున్నారు. అంతేకాక నైపుణ్యంతో కూడిన విద్య కూడా చాలా సుదూర స్వప్నం అవుతున్నది. వీటన్నింటిని సరిదిద్దాలంటే ప్రభుత్వపరంగా చాలా పెద్ద ఎత్తున వీటి మీద ఖర్చు పెట్టావలసిన అవసరం ఉంది. ఈ రోజు విద్యాభివృద్ధి కోసం జిడిపిలో 6 శాతం, వైద్యారోగ్యాల కోసం జిడిపిలో 4 శాతం ఖర్చు పెట్టాల్సిన అవసరం ఉంటే 4శాతం విద్యలో, వైద్యంలో 1.5 శాతం మాత్రమే ఖర్చు పెడుతున్నారు. వాటితో పాటు ఇండియా క్లయిమేట్ మార్పునకు ఇతోధికంగా శ్రద్ధపెట్టి సామాన్య ప్రజానీకాన్ని వారి అభివృద్ధికి సహకరించాల్సిన అవసరం ఉన్నదని ప్రపంచ సంస్థ చెప్పకనే చెబుతున్నది. భారత ప్రభుత్వం ఏదైతే ఐదు ట్రిలియన్ డాలర్స్ విలువైన అభివృద్ధిని 2024 వరకు సాధించాలని నిర్ధారించుకుందో దానిని సాధించాలంటే విద్య,వైద్య వాతావరణ సమస్యలపై శ్రద్ధ చూపుతూ మానవ వనరులను సమర్ధవంతంగా తయారు చేసినప్పుడే దేశం శక్తివంతం కావటానికి బీజాలు పడుతాయి. •


# ఏసిపి శ్రీ గోనె సందీప్‌కు ఘన సన్మానం



మల్కాజిగిరి ఏసిపి శ్రీ గోనె సందీప్‌ను హైదరాబాద్ ఈస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గం సెప్టెంబర్ 4,2019న ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ జకిలేటి గోపాల్ రావు, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం.నవీన్‌కుమార్,సభ్యులు శ్రీ పి. సత్యనారాయణరావు, శ్రీ ఎం. కిషన్ రావు, శ్రీ బి. సురేందర్‌రావు, శ్రీ వై. సత్యనారాయణ రావులు శ్రీ గోనె సందీప్‌ను వారి కార్యాలయంలో కలిసి సన్మానించారు. •

# పిల్లలు చదువుల్లో విజయం సాధించటం ఏలా?

– డా॥ దేశినేని వెంకటేశ్వర్ రావు




పిల్లలు చదువుల్లో విజయం సాధించటం ఏలా?

**రచయిత:**
డా॥ దేశినేని వెంకటేశ్వర్ రావు

**వెల :** 50/–

**ప్రతులకు :** ఎమెస్కో పబ్లికేషన్స్

నేటి సైంటిఫిక్ యుగంలో చదువే ప్రధానమైన ఆస్తిగా మారింది. అందుకే తల్లిదండ్రులు తమ పిల్లలు బాగా చదవాలని కోరుకుంటున్నారు. పిల్లలను మంచి విద్యాసంస్థలలో చేర్పించటంతో పాటు అవసరమైన అదనపు శిక్షణను కూడా ఇప్పిస్తున్నారు.

పిల్లలు చదువుల్లో మంచి విజయాలు సాధించాలంటే స్టడీ స్కిల్స్ అనేవి ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. ఆయా సబ్జెక్టులు చదివేటప్పుడు అనుసరించాల్సిన పద్ధతులగురించి బాగా తెలిసిన పిల్లలు రకరకాల విషయాలను సులభంగా నేర్చుకోవటమే గాక చాలా కాలంపాటు గుర్తుపెట్టుకోగలరు. అంటే పిల్లలకు స్టడీ స్కిల్స్‌లో శిక్షణ ఇప్పించటం వల్ల ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెంచుకునే పద్ధతులు తెలుస్తాయి. ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెంచే పద్ధతులపై సైకాలజీలో ఎన్నో పరిశోధనలు జరిగాయి. అటువంటి పరిశోధనల గురించిన సమాచారాన్ని డాక్టర్ రావూస్ ఫౌండేషన్ ఛైర్మెన్, ప్రముఖ ఎడ్యుకేషనల్ సైకాలజిస్ట్ డాక్టర్ దేశినేని వెంకటేశ్వర్ రావు గారు “పిల్లలు చదువుల్లో విజయం సాధించటం ఏలా?” అనే పుస్తకంలో పొందుపరిచారు.

పిల్లలు చదువుల్లో మంచి మార్కులు మరియు రాంక్స్ సాధించాలంటే అవసరమైన అలవాట్లు ఎలా పెంచుకోవాలి? ప్రణాళిక బద్ధంగా ఎలా చదవాలి? అనే విషయాన్నీ సవివరంగా తెలియజేశారు. చదివేటప్పుడు ఏకాగ్రత బాగా ఉండాలంటే ఏమి చేయాలి? చదివిన విషయాలు అత్యంత సులభంగా, సమర్ధవంతంగా ఎలా గుర్తుంచుకోవాలి? అనే విషయాలను ఉదాహరణలతో వివరించారు. కొందరు పిల్లలు వాయిదా మనస్తత్వాన్ని కలిగి ఉంటారు. అటువంటి పిల్లలు వాయిదా మనస్తత్వాన్ని వదిలించుకొని చదువులో రాణించటానికి పలు చిట్కాలు సూచించారు. పరీక్షల సమయంలో ఎలాంటి ఒత్తిడి లేకుండా సమాధానాలు రాయటం గురించి ప్రత్యేకంగా చర్చించారు. పరీక్షలలో మంచి మార్కులు సాధించాలంటే సమాధానాలను ఎలా రాయాలి? అనే అంశాన్ని కూడా చర్చించారు. చదువుల్లో టాప్ ర్యాంక్ సాధించే పిల్లల్లో కనిపించే లక్షణాలేమిటి? వాటిని మిగతా పిల్లలు ఎలా డెవలప్ చేసుకోవచ్చు? అనేది తెలియజేశారు.

టైం మేనేజ్‌మెంట్ గురించి చదివేటప్పుడు సమయాన్ని సమర్ధవంతంగా ఉపయోగించుకోవటం గురించి పలు విషయాలు చర్చించారు. అదేవిధంగా పిల్లలు ఒత్తిడిని సమర్ధవంతంగా ఎదుర్కోవటం ఎలా? అనే విషయాన్నీ కూడా చర్చించారు. మనో విజ్ఞాన శాస్త్రవేత్తలు విద్యార్థుల కోసం రూపొందించిన మైండ్ ఫుల్‌నెస్ మెడిటేషన్ గురించి వివరించారు. సమర్ధవంతంగా లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవటం, దానిని చేరటానికి మార్గాలను సూచించారు. పిల్లలు తమలో ఉండే రకరకాల శక్తిసామర్థ్యాలను ఎలా ఉపయోగించుకోవాలి? సరైన వైఖరులను ఎలా పెంపొందించుకోవాలి? వంటి అనేక విషయాలను ఈ పుస్తకంలో పొందుపరిచారు. పిల్లలు తమ తమ టాలెంట్‌ను గుర్తించటం దానికి మెరుగు లద్దుకోవటానికి ఈ పుస్తకం ఎంతగానో ఉపయోగపడుతుంది. పిల్లలు అటు చదువులతోపాటు ఇటు జీవితంలోను విజయం సాధించటానికి అవసరమైన అనేక విషయాలను చర్చించిన ఈ పుస్తకం విద్యార్థులతో పాటు అటు ఉపాధ్యాయులు ఇటు తల్లిదండ్రులేగాక పిల్లల చదువుతో సంబంధం కలిగిన ప్రతి ఒక్కరు తప్పక చదవదగినది. ఈ పుస్తకాన్ని ప్రముఖ ప్రచురణ సంస్థ ఎమెస్కో బుక్స్ పబ్లిష్ చేసింది. ప్రతులకు www.emescobooks.comను సంప్రదించవచ్చు. అమెజాన్, ఫిప్కార్ట్ వంటి ఆన్‌లైన్ స్టోర్స్‌లలో కూడా లభిస్తుంది.

పిల్లలపై చదువుల పేరుతో పెడుతున్న ఒత్తిడిని తగ్గించి ఆనందదాయక

మైన చదువును అందించే పద్ధతులపై శిక్షణను ఇవ్వటానికి ఎడ్యుకేషనల్ సైకాలజిస్ట్ డాక్టర్ దేశినేని వెంకటేశ్వర్ రావు గారు డాక్టర్ రావూస్ ఫౌండేషన్‌ను స్థాపించారు. డాక్టర్ రావూస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ హ్యాపీ లెర్నింగ్‌లో భాగంగా సైకాలజిస్ట్ ఆన్ వీల్స్ పేరుతో పాఠశాలలు, కళాశాలలకు వెళ్లి "పిల్లలు చదువుల్లో విజయం సాధించటం ఏలా?" అనే అంశాలపై శిక్షణ కూడా ఇస్తామని డాక్టర్ రావూస్ ఫౌండేషన్ ఛైర్మెన్ డాక్టర్ దేశినేని వెంకటేశ్వర్ రావు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని 2019-20 విద్యా సంవత్సరంలో 100 పాఠశాలల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు.

పిల్లలే తల్లిదండ్రుల విజయసంకేతాలు. పిల్లలకు సరైన ప్రోత్సాహం, మార్గదర్శకత్వం అందినప్పుడు అద్భుతాలు చేయగలరు. ఈ దిశగా పిల్లలు చదువుల్లో విజయం సాధించటం ఎలా? అనే పుస్తకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఈ పుస్తకాన్ని ప్రముఖ ప్రచురణ సంస్థ ఎమెస్కో బుక్స్ పబ్లిష్ చేసింది. ప్రతులకు www. emescobooks.comను సంప్రదించవచ్చు. అమెజాన్, ఫ్లిఫ్కార్ట్ వంటి ఆన్‌లైన్ స్టోర్స్‌లలో కూడా లభిస్తుంది.

డా॥ దేశినేని వెంకటేశ్వర్ రావు 'స్మార్ట్ మైండ్స్' పేరుతో హైదరాబాద్‌లో కౌన్సిలింగ్ మరియు ట్రైనింగ్ సెంటర్‌ను నిర్వహిస్తున్నారు. పర్సనాలిటీ డెవలప్‌మెంట్, స్టడీ స్కిల్స్, ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, ఆత్మ విశ్వాసం పెంచుకోవటం, టైం మేనేజ్‌మెంట్, స్ట్రెస్ మేనేజ్‌మెంట్ ఇంటర్వ్యూ స్కిల్స్‌తోపాటు అన్ని రకాల సైకలాజికల్ సమస్యల పరిష్కారం కోసం 9912380754 ఫోన్‌నెంబర్‌పై సంప్రదించవచ్చు.

ఎంసెట్, ఐఐటి, నీట్, సివిల్స్, గ్రూప్స్, బ్యాంకింగ్, రైల్వే తదితర పోటీ పరీక్షలకు ప్రిపేరయ్యే వెలమ కమ్యూనిటీ విద్యార్థులకు 'ఉచిత కన్సల్టేషన్' అందిస్తున్నారు. •

# శ్రీ తానిపర్తి భానుప్రసాద్ రావుకు ఘన సన్మానం



హైదరాబాద్ ఈస్ట్ వెలమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శాసన మండలి సభ్యులు, ఐవా అధ్యక్షులు శ్రీ తానపర్తి భానుప్రసాద్ రావు శాసనమండలిలో ప్రభుత్వ విఫ్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సెప్టెంబర్ 14,2019న వారి నివాసగృహంలో శ్రీ తానిపర్తి భానుప్రసాద్ రావును శాలువా, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ఈస్ట్ వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీ జకిలేటి గోపాల్ రావు, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. నవీన్ కుమార్, కార్యవర్గ సభ్యులు శ్రీ వై. సత్యనారాయణ రావు, శ్రీ కె. విద్యాపతి రావు, శ్రీ జి. సంపత్ రావు, శ్రీ ఎం.ప్రభాకర్ రావు, శ్రీ సిహెచ్. దిగంబర్ రావు, శ్రీ ఎం. సంపత్ రావు, శ్రీ టి. అంజన్ రావులు పాల్గొన్నారు. •

# వెలమ ఆణిముత్యాలు... సుంకిసాని వెంకటేశ్వర్ రావు, చెన్నాడి ఉదయ్ కుమార్

వెలమ సామాజిక వర్గానికి చెందిన యువత భావితరాలకు ఆదర్శంగా నిలుస్తున్నారు. కష్టించే తత్వం, పట్టుదల, దృఢదీక్షతో వారి జీవన గమ్యానికి, లక్ష్యానికి చేరువవుతున్నారు. ఈ కోవకు చెందినవారే వెలమ ఆణిముత్యాలు శ్రీ సుంకిసాని వెంకటేశ్వర్ రావు, శ్రీ చెన్నాడి ఉదయ్ కుమార్‌లు.



**శ్రీ సుంకిసాని వెంకటేశ్వర్ రావు:** శ్రీ సుంకిసాని శేఖర్ రావు, శ్రీమతి రమాదేవిల తనయుడైన శ్రీ సుంకిసాని వెంకటేశ్వర్ రావు ప్రాథమిక విద్యాభ్యాసం జగిత్యాల జిల్లా గొల్లపెల్లి గ్రామంలోని శ్రీరామ విద్యామందిర్‌లో పూర్తయింది. జగిత్యాలలోని ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియెట్ పూర్తి చేశారు. అనంతరం హైదరాబాద్‌లోని ప్రతిష్ఠాత్మక ఇంజనీరింగ్ కళాశాల జెబిఐటిలో బిటెక్ సివిల్ ఇంజనీరింగ్ చేశారు. వీరి స్వగ్రామం జగిత్యాల జిల్లా, గొల్లపల్లి మండల పరిధిలోని రాపల్లి గ్రామం. వీరి పెద్దనాన్న స్వర్గీయ సుగుణాకర్ రావు క్లాస్‌వన్ కాంట్రాక్టర్‌గా ఉండేవారు. వీరి సోదరి మౌనిక ఫిజియోథెరపీ డాక్టర్‌గా సేవలందిస్తున్నారు. ఆబ్కారి శాఖలో ఎస్ఐగా నియమితులైన వీరికి ఐవా కార్యవర్గం, వెలమ వైజయంతి శుభాభినందనలు తెలియజేస్తుంది.

**శ్రీ చెన్నాడి ఉదయ్ కుమార్:** శ్రీ చెన్నాడి ప్రకాశ్ రావు, శ్రీమతి జాగృతి దంపతుల సంతానమైన శ్రీ చెన్నాడి ఉదయ్ కుమార్ పట్టువదలని విక్రమార్కుడిలా శ్రమించి



గ్రూప్2లో తనదైన ర్యాంకు సాధించి డిప్యూటీ తహసీల్దార్‌గా రెవెన్యూ శాఖలో నియమితులయ్యారు.

వీరి స్వస్థలం వేములవాడ మండలం శాత్రాజుపల్లి గ్రామం. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి జియో ఇన్ ఫార్మటిక్స్‌లో ఎంఎస్‌సి పూర్తి చేశారు. వీరి ప్రాథమిక విద్యాభ్యాసం రుద్రంగిలో జరిగింది. ఇంటర్, డిగ్రీలను కరీంనగర్‌లో పూర్తి చేశారు.

వీరి నియామకం పట్ల ఐవా కార్యవర్గం, వెలమ వైజయంతి అభినందనలు తెలియజేస్తుంది. •

# వేములవాడ చౌల్ట్రీ సబ్ కమిటీ సమావేశం



ప్రసిద్ధ శైవక్షేత్రం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి సన్నిధానంలో నిర్మించిన పాలెపు ఆండాళమ్మ, రాజేశ్వర్ రావు వెలమ చౌల్ట్రీలో 'ఐవా' సబ్ కమిటి సమావేశం అక్టోబర్ 5న జరిగింది. ఈ సమావేశంలో సబ్ కమిటీ సభ్యులు, ఐవా కార్యనిర్వాహక కార్యదర్శి, కో-ఆర్డినేటర్ శ్రీ వెంకటేశ్వర్ రావు, కన్వీనర్ శ్రీ బల్మూరి ఆనంద రావు, ఛైర్మన్ శ్రీ చీటి ప్రకాశ్ రావు, వైస్ ఛైర్మన్ శ్రీ చెన్నమనేని జగన్‌మోహన్ రావు, ఐవా కార్యవర్గ సభ్యులు శ్రీ గన్న




మనేని కృష్ణప్రవీణ్ రావులు పాల్గొన్నారు.

సబ్ కమిటీ సభ్యులు శ్రీ పీచర నరేందర్ రావు,శ్రీ బొంత వేణుగోపాల్ రావు, శ్రీ పీసర శ్రీధర్ రావు, శ్రీ చింతపల్లి పురుషోత్తమ రావు, శ్రీ మేచినేని దేవేందర్ రావులు పాల్గొని హరితహారం కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించారు.

భవన నిర్మాణ విషయంలో పెండింగ్ పనులను పూర్తి చేసామని, రెండుసూట్ రూంలతో పాటు 9 ఏసి గదులు, 3 నాన్ ఏసి గదులు భక్తులకు అందుబాటులో ఉన్నాయని సమావేశం అభిప్రాయపడింది. మరో అదనపు 13 గదులను నిర్మించడంతో పాటు బాంకేట్ హాల్ నిర్మించి అనుభవజ్ఞులైన వారికి లీజుకు ఇవ్వాలన్న ప్రతిపాదన చేశారు.

దాతల దాతృత్వం,ఔధార్యంతో మేము ప్రతిపాదించిన నూతన ప్రతిపాదనకు శ్రీకారం చుట్టాలనే ఆలోచన ఉందని సబ్ కమిటి కో ఆర్డినేటర్, కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీ నీలగిరి వెంకటేశ్వర్ రావు తెలిపారు. మా ప్రతిపాదనలకు దాతల నుండి ఆశించిన స్పందన లభిస్తుందన్న విశ్వాసముందన్నారు. ఐవా చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలలో దాతల సహకారం మరువలేనిదన్నారు.

# శ్రీ రావు రాంచందర్ రావు పదవీ విరమణ



మండల విద్యాధికారిగా శ్రీ రావు రాంచందర్ రావు పదవీ విరమణ చేయడం జరిగింది.వీరు నల్గొండ జిల్లాలోని రామన్నపేట మండలం, దుబ్బాక గ్రామస్థులైన స్వర్గీయ రావు లక్ష్మమ్మ, నర్సింహా రావు దంపతులకు మార్చి3, 1961న జన్మించారు. శ్రీ రావు రాంచందర్ రావు ప్రాథమిక విద్యాభ్యాసం దుబ్బాక గ్రామంలో జరుగగా సెకండరీ విద్య సమీప గ్రామం మునిపంపులలో జరిగింది. ఇంటర్మీడియెట్ రామన్నపేటలో, బిఎస్సీ, బిఏ హైదరాబాద్‌లో చదివారు. టీచర్ ట్రైనింగ్ మెదక్ టిటిఐలో చేయడం జరిగింది. ఉద్యోగంలో ఎస్జిటీగా 1 డిసెంబర్ 1982లో రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం, అమీర్ పేట గ్రామంలో మొదటిసారి పదవీ బాధ్యతలు చేపట్టారు. అనంతరం స్కూల్ అసిస్టెంట్ జిహెచ్ ఎంగా రాజేంద్రనగర్, బాలనగర్, కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి మండలాలలో వీరు పని చేశారు. పిఆర్ టిఎస్ టిఎస్ సంఘంలో చేరి బాలనగర్, శేరిలింగంపల్లిలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిగా పనిచేయడం జరిగింది. తర్వాత జిల్లా, రాష్ట్ర సంఘాలలో వివిధ హోదాలలో పని చేసి తన సేవలందించారు. చివరగా శేరిలింగంపల్లి మండలంలో విద్యాధికారి (ఎంఇఓ)గా పని చేస్తూ గత మార్చి 2019లో పదవీ విరమణ చేశారు. కూకట్‌పల్లిలోని వివేకానందనగర్‌లో స్థిరపడ్డారు. వీరికి సహధర్మచారిణి రత్నమాలతోపాటు ఇద్దరు కుమారులు రావు రాహుల్ రావు, రావు కార్తిక్ రావు, ఒక కుమార్తె కౌముదిలున్నారు.






# అన్నం, నెయ్యా, ఉప్పు... మితంగానైతే ఒప్పు!

**మన బామ్మలూ, అమ్మమ్మలూ ఘుమఘుమలాడే నెయ్యి వేసి ఏ పప్పన్నమో కలిపి పెడితే ఎంచక్కా తినేసేవాళ్ళం. మరి ఇప్పుడో... 'నెయ్యా అమ్మో కొవ్వెక్కువ!' అనేస్తున్నాం. దాహం వేయకున్నా మంచినీళ్ళు తెగ తాగేస్తున్నాం. అన్నం తప్పించి అన్నీ తింటున్నాం. ఎక్కడ రక్తపోటు వస్తుందోనని మజ్జిగలో ఉప్పు వేసుకోవడానికి ఆలోచిస్తున్నాం. ఈ నమ్మకాలన్ని సరైనవేనా..? పూర్తిగా కాదంటున్నారు నిపుణులు. బొత్తిగా మానేయడం వల్ల నష్టాలూ ఉంటాయంటున్నారు. మితంగా తినడం మేలంటున్నారు.**



Dr. Janaki Srinath Puskuri
Asst. Professor
Prof. Jayasankar Agricultural University
Ph: 040 - 66637910 / 66637920

ఈ మధ్యకాలంలో అమెరికన్ ప్రముఖులు కొందరు ఘుమఘుమలాడే స్వచ్ఛమైన నేతిని మన దేశం నుండి దిగుమతి చేసుకుంటున్నారట. మనం బరువు పెరిగిపోతున్నామన్న భయంతో నెయ్యిని దూరం చేసుకుంటుంటే వాళ్ళేందుకు దిగుమతి చేసుకుంటున్నట్టు అనే సందేహం వచ్చిందా? బరువు ఎక్కువా, తక్కువ కాకుండా స్థిరంగా ఉంచడానికి. అదేంటి ఒకే ఆహారం విషయంలో రెండు నమ్మకాలు ఎలా సాధ్యమవుతాయి అంటారా? ఇలాంటి భిన్నాభిప్రాయాలు ఒక నెయ్యి విషయంలోనే కాదు. అన్నం, నెయ్యా, ఉప్పు, గుడ్లు, చివరకు నీళ్ళ విషయంలో కూడా ఉన్నాయి. ఒకప్పుడు ఏదోలా చెవిలో పడే ఈ నమ్మకాలు సామాజిక మాధ్యమాల పుణ్యమని అందరికీ చేరుతున్నాయి. దాంతో మనకి మనం వాటిని పాటిస్తున్నాం. మరోవైపు విదేశాలకు చెందిన ఆరోగ్య సమాచారాన్ని గుడ్డిగా అనుసరిస్తున్నాం. అవన్నీ తప్పు ఒక విషయం గుర్తుంచుకోండి. మనం తీసుకునే ఆహారం మన శరీర అవసరాలూ, చుట్టూ ఉన్న వాతావరణ పరిస్థితులకు తగ్గట్టే ఉండాలి. ఏదైనా ఓ పదార్థం మంచిది కాదు అనగానే మానమూ దాన్ని పూర్తిగా మానేయాల్సిన అవసరం బొత్తిగా లేదు. అలాంటి అపోహలు కొన్ని చూద్దాం.

**నెయ్యి... చెంచాడు :**

అమ్మో నెయ్యా... కొవ్వు పెరుగుతుంది కదా అంటారా! మరీ అంతగా భయపడాల్సిన అవసరం లేదు. నెయ్యిని తగిన పాళ్ళలో వాడుకుంటే ప్రయోజనాలున్నాయి. అందులో విటమిన్ ఇ.ఏలు పుష్కలంగా ఉంటాయి. నెయ్యిలోనే బ్యుట్టెరిక్ యాసిడ్ వల్ల జీర్ణ వ్యవస్థ మెరుగు పడుతుంది. ఆవు నెయ్యిలో యాంటీ వైరల్ గుణాలూ అధికం. శరీరంలోని



వ్యర్థాలని బయటకు నెట్టివేయడంలో కూడా ఆవునెయ్యి చక్కగా పని చేస్తుంది. చాలా మంది సినీతారల సౌందర్య రహస్యంలో నెయ్యి కూడా భాగమే. కాకపోతే మాతంగా సగటున యాభై కేజీల బరువుండే స్త్రీ ఒక చెంచా నెయ్యి తింటే ఏం కాదు. దీన్లో మేలు కలిగించే ఫ్యాటీ ఆమ్లాలుంటాయి. క్రీడాకారులు శక్తి కోసం చురుగ్గా ఉండడానికి నెయ్యిని ఉపయోగిస్తారు. అందులోని మీడియం చెయిన్ ఫ్యాటీ ఆమ్లాలకు ఇతర కొవ్వులని కరిగించే శక్తి ఉంది. ఇప్పుడు అర్థమైందా! అమెరికన్లు ఎందుకు నెయ్యి దిగుమతి చేసుకుంటున్నారో!

**ఉప్పు... నిప్పేం కాదు!**

పోషకాహార పరిభాషలో ప్రస్తుతం ఉప్పుని శ్వేత శత్రువు (వైట్ ఎనిమీ) అని అభివర్ణిస్తున్నారు. కారణం రక్తపోటు పెంచుతుందనే. నిజానికి ఉప్పుని ఎక్కువగా తీసుకోవడం ఎంత ప్రమాదకరమో అస్సలు తీసుకోకపోవడం కూడా అంతే ప్రమాదకరం. ఉప్పు కీలకమైన ఎలక్ట్రోలైట్‌గా పనిచేసి శరీరాన్ని చురుగ్గా ఉంచుతుంది. ఉప్పు తక్కువ కావడం కూడా గుండెకు మంచిది కాదు. ఎంత తీసుకోవాలి అనేది మనం ఉండే వాతావరణ, శారీరక పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది. మనం నిత్యం ఏసిలో పని చేస్తుంటే చెమట పట్టదు. అలాంటప్పుడు ఉప్పు ఎక్కువ తీసుకుంటే దాన్ని బయటకు నెట్టే భారం మూత్రపిండాలపై పడుతుంది. అలాగే శారీరక శ్రమ ఎక్కువగా ఉండే వారికీ, క్రీడాకారులకూ ఉప్పు అవసరం ఎక్కువ. వాళ్ళు అధికంగా తీసుకున్నా సమస్య ఉండదు. నిజానికి మనం కూరల్లో వేసుకొని తినే ఉప్పుకన్నా చిరుతిళ్లు, ఇన్‌స్టాంట్ సూపులు, బజారుల్లో దొరికే సోయాసాస్, ఊరగాయల్లో వేసే ఉప్పే ఎక్కువగా ఉంటుంది. వాటి జోలికి వెళ్ళకుండా ఉండటం మంచిది. కూరల్లో వాడే ఉప్పు విషయంలో మన జీవనశైలిని బట్టి మితం మంత్రం పఠించాలి, పాటించాలి.

**అన్నం మంచిది కాదా?**

ఇప్పుడు అన్నమంటే భయపడుతున్నాం మనం. సెనగలూ, బఠాణీలు, అలసందలు కొన్నట్టుగా బియ్యాన్ని కొద్దిగా కొంటున్నాం. దీనికి ప్రధాన కారణం మధుమేహం వస్తుందనే భయమే. నిజానికి వచ్చాక ఈ పరిమితి కొంతవరకు తప్పనిసరి. కానీ అది లేనివారికీ, రాని వారికీ అంత జాగ్రత్త అవసరం లేదు. అన్నంలో తొందరగా కరిగే కార్బోహైడ్రేట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి తక్షణ శక్తినిస్తాయి. శరీరంలో తొందరగా జీర్ణమై గ్లూకోజ్ స్థాయిలు పెంచుతుంది. ఒక్క మధుమేహ రోగులకు తప్ప మిగతా వారికి దీనివల్ల ఇబ్బందేమీ లేదు. అన్నం, మాంసాహారం కలిపి తినడం వలన కండర పుష్టికి కావాల్సిన సంపూర్ణ పోషకాలు అందుతాయి. మన శరీరాన్ని తీరైన స్థితిలో ఉంచుతుంది. దీనిలోని మాంగనీస్ వ్యాధినిరోధక శక్తిని పెంచుతుంది.

**నీళ్లు అంతగా వద్దు..!**

చాలా మంది నీళ్లు తాగితే వచ్చే ప్రయోజనాలని అతిగా ఊహించుకొని అదేపనిగా తాగుతూ ఉంటారు. కానీ క్లినికల్ జర్నల్ ఆఫ్ స్పోర్ట్స్ మెడిసిన్‌లో ప్రచురించిన కథనాల ప్రకారం... అవసరానికి మించి నీటిని తాగడం వల్ల కిడ్నీలపై భారం పడుతుంది.

ఏసీలో పనిచేస్తూ ఉన్నప్పుడూ, శారీరక శ్రమ లేనప్పుడు ఎక్కువ నీళ్ళు తాగాల్సిన అవసరం లేదు. రోజులో ఎనిమిది గ్లాసుల నీళ్లు తాగడం తప్పనిసరి ఆపై శరీర అవసరాలూ, వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకునే మనం నీళ్ళు తాగాలి. ●







*గుడ్డు పోషకాల నిలయం. ఇందులో మాంసకృత్తులు, అత్యవసరమైన 9 అమైనో ఆమ్లాలు, బి కాంప్లెక్స్ విటమిన్లు, డి విటమిన్, ఖనిజాలు దండిగా ఉంటాయి. గుడ్డు తింటే బరువు పెరుగుతుందని చాలా మంది భావిస్తుంటారు. దానికి కారణం పచ్చసొనలోని కొలెస్ట్రాల్. కొవ్వుల స్థాయి అధికంనిగా ఉన్నప్పటికీ దీంతో రక్తంలో కొలెస్ట్రాల్ మోతాదులు అంత ఎక్కువగా ఏమీ పెరగటం లేదని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇందులో కాలరీలు తక్కువ. పైగా చాలా సేపటి వరకు కడుపు నిండిన భావన కలిగిస్తుంది. ఫలితంగా త్వరగా ఆకలి వేయదు. కణాల పనితీరు, వాటి ఎదుగుదల, శక్తిని అందించటంతో పాటు శరీరంలో జరిగే పలు జీవక్రియలకు అవసరమైన పోషకాలు గుడ్డుతో లభిస్తాయి. – అంతర్జాలం నుండి...*

శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు

# అఖిల భారత వెలమ సంఘం

3-6-432, హిమాయత్‌నగర్, హైదరాబాద్ -500 029, ఫోన్.నెం. 040-27637694, 27611950

## పద్మనాయక వెలమ

## వివాహ పరిచయ వేదిక

**తేది : 19 - జనవరి - 2020**

**సమయం : ఉ॥10.30 ని॥ల నుండి సా॥ 4.00 గం॥ వరకు**

**వేదిక : చెలికాని అచ్యుత రావు హాల్, హిమాయత్ నగర్**

ఈ అవకాశాన్ని మన వెలమ బంధువులందరూ వినియోగించుకొని మా సంకల్పాన్ని విజయవంతం చేస్తారని ఆశిస్తూ...!

ఈ వేదికలో పాల్గొనడానికి ఆసక్తిగల యువతీ యువకులు, తల్లిదండ్రులు రిజిస్ట్రేషన్ తదితర వివరాల కొరకు ఈ క్రింది ప్రతినిధులను సంప్రదించవచ్చు.

### మ్యారేజ్ అసిస్టెన్స్ సెల్

శ్రీ టి. పోతన్‌రావు (ఛైర్మన్)
ఫోన్ నం: 8790071441

శ్రీమతి కె. వీణ (కన్వీనర్)
ఫోన్ నం: 9440666433

శ్రీమతి పి. పద్మ (కో-ఆర్డినేటర్)
ఫోన్ నం: 9347532678

శ్రీ జె. సత్యనారాయణ రావు (వైస్ -ఛైర్మన్)
ఫోన్ నం: 9391035655

శ్రీమతి పి. శాంతవు రావు (సభ్యులు)
ఫోన్ నం: 9440390220

శ్రీ బి. జగపతి రావు (సభ్యులు)
ఫోన్ నం: 9963728725

శ్రీమతి కె. రమాదేవి (సభ్యులు)
ఫోన్ నం: 9652053477

శ్రీమతి ఆర్. హరిప్రియ (సభ్యులు)
ఫోన్ నం: 9849151144

శ్రీమతి ఎం. ప్రేమలత (సభ్యులు)
ఫోన్ నం: 9491657945

శ్రీమతి డి. అరుణ (సభ్యులు)
ఫోన్ నం: 9966352543

శ్రీ వై. ప్రతాప్ రావు (సభ్యులు)
ఫోన్ నం: 9246378166

సదా సంఘ సేవలో ...

టి. భానుప్రసాద్ రావు, ఎమ్మెల్సీ
అధ్యక్షులు, ఐవా

పి. శ్రీకాంత్ రావు
ప్రధాన కార్యదర్శి, ఐవా

టి. బాపురావు
కోశాధికారి, ఐవా

# శ్రద్ధాంజలి...



## స్వర్గీయ కొండపల్లి అచ్యుత రావు గారు

జననం : 1930 పరమపదం : 5-7-2019

స్వాతంత్ర్య సమరయోధులు.. సమాజ సేవలో తరించిన సామాజిక సేవాతత్పరులు...
నాటి ఆంధ్రప్రదేశ్ వెలమ సంఘ వ్యవస్థాపక సభ్యులైన మీరు చేరిన ప్రతి గమ్యం మాకు స్ఫూర్తి శిఖరం...
మీరే మాకు మార్గదర్శి... అలసి సొలసిపోయి విశ్రమించిన మీ పాద పద్మాలకు
మా హృదయ పూర్వక అశ్రునివాళులు అర్పిస్తూ...

కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు






**RNI NO. APTEL/2002/8960 BOOK-POST PRINTED MATTER**

**If Undelivered Please Return to:**

**VELAMA VAIJAYANTHI**

**ALL INDIA VELAMA ASSOCIATION**

3-6-432, Himayath Nagar,
Hyderabad - 500 029.
Ph: 2763 7694